




తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక








హైదరాబాద్ సంపుటి:05 సంచిక :227 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 12, వెల. 6రూ/ శనివారం- 21 - ఫిబ్రవరి - 2026


## రాజధానిలో పోలీస్ టీ-20 క్రికెట్ పోటీలు - పాల్గొన్న హోంమంత్రి, డీజీపీ



**ఆల్ ఇండియా పోలీసు సౌత్ జోన్ టీ20 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవం**

**స్పోర్ట్స్ మీట్‌ను ప్రారంభించిన హోంమంత్రి అనిత, డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా**

**మంగళగిరి ఏపీఎస్పీ ఆరో బెటాలియన్ గ్రౌండ్స్‌లో స్పోర్ట్స్ మీట్**

అమరావతి : పోలీసుల్లో ఉన్న క్రీడాస్ఫూర్తిని, ఐక్యతను చాటేలా స్పోర్ట్స్ మీట్ ను నిర్వహించడం గొప్ప విషయమని హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. మంగళగిరి ఏపీఎస్పీ ఆరో బెటాలియన్ గ్రౌండ్స్ లో ఆల్ ఇండియా పోలీసు సౌత్ జోన్ టీ-20 క్రికెట్ టోర్నమెంట్ ను డీజీపీ హరీష్ కుమార్ గుప్తాతో కలిసి ఆమె ప్రారంభించారు. అమరావతిలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడంతో రాజధాని ఖ్యాతి పెరుగుతుందన్నారు. ప్రజా భద్రతకు అహర్నిషలు శ్రమిస్తున్న పోలీసులు స్పోర్ట్స్ మీట్ లో పాల్గొనడం అభినందనీయమని డీజీపీ తెలిపారు. పోటీలను 160 దేశాల్లో తిలకించేలా : ఆల్ ఇండియా స్థాయిలో రెండోసారి క్రికెట్ టోర్నమెంట్ జరుగుతున్నాయి. మిగతా..2లో

## 40 రోజుల్లో అన్ని కార్పొరేషన్లలో ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తాం



**రానున్న 40 రోజుల్లో రాష్ట్రంలోని అన్ని కార్పొరేషన్లలో ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తామని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.**

నిజామాబాద్: రానున్న 40 రోజుల్లో రాష్ట్రంలోని అన్ని కార్పొరేషన్లలో ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తామని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గా కూరగాయల ఉమారాణి ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తో పాటు ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొన్నం మాట్లాడుతూ.. రాష్ట్ర మంత్రివర్గ సభ్యులందరం కలిసి 40 రోజుల్లో రాష్ట్రంలోని కార్పొరేషన్ల అభివృద్ధి కోసం, ఉపాధి అవకాశాలు మెరుగు పరిచేందుకు నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు. స్థానిక సంస్థలు, గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించిన ప్రజలు, మున్సిపల్ ఎన్నికల్లో కూడా ఆదరించారన్నారు. రాష్ట్రంలోని 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లలో మిగతా..2లో

## ఎన్ని ఆఫర్లు వచ్చినా జీవన్ రెడ్డి పార్టీలోనే ఉన్నారు..



- పరిస్థితులు అనుకూలించకపోవడంతో జీవన్ రెడ్డి ఓడిపోయారన్న జగ్గారెడ్డి
- కాంగ్రెస్ కష్టకాలంలో ఆయన పార్టీలోనే ఉంటూ పని చేశారన్న జగ్గారెడ్డి
- ఈ విషయంలో అధిష్ఠానం చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి

హైదరాబాద్: జగిత్యాలలో సీనియర్ నాయకుడు జీవన్ రెడ్డికి రాజకీయంగా ఎన్ని ఆఫర్లు వచ్చినా పార్టీలోనే కొనసాగారని, అలాంటి నాయకుడికి పార్టీలో అవమానం జరగకుండా చూడాలని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. ఎంపీగా, ఎమ్మెల్యేగా టిక్కెట్లు ఇచ్చి పార్టీ ఆయనను ప్రోత్సహించిందని, కానీ పరిస్థితులు అనుకూలించకపోవడం వల్ల ఆయన ఓడిపోయారని అన్నారు. కానీ ఆయన ఎప్పుడూ పార్టీ గీతను దాటలేదని స్పష్టం చేశారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి వార్ రూమ్‌ను

# ఏర్పాటు చేయాలన్న ముఖ్యమంత్రి



- ఏఐలో భారత్ గ్లోబల్ లీడర్‌గా ఎదగాలని ఆకాంక్ష
- జీఎస్టీ కౌన్సిల్‌లా ఏఐ కౌన్సిల్ ఏర్పాటు చేయాలన్న రేవంత్ రెడ్డి
- హైదరాబాద్‌లో ఏఐ వర్సిటీని ఇప్పటికే అన్ని వసతులతో ఏర్పాటు చేశామని వెల్లడించారు.
- జీఎస్టీ కౌన్సిల్ తరహా 'ఏఐ' కౌన్సిల్‌ను ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు.

హైదరాబాద్: మన దేశంలో కృత్రిమ మేధ (ఏఐ) అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ప్రత్యేక వార్ రూమ్‌ను ఏర్పాటు చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఏఐ పరిణామాలను పర్యవేక్షించడానికి, ఇతర అవసరాల కోసం వార్ రూమ్ అవసరమని, ఇలాంటి వార్ రూమ్ కోసం హైదరాబాద్ ఎంతో అనువైన ప్రదేశమని ఆయన అన్నారు. ఢిల్లీలో జరుగుతున్న ఏఐ సదస్సు-2026 సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మనిషి కంటే కృత్రిమ మేధ (ఏఐ) ఎక్కువ తెలివితేటలు కలిగి ఉందని అన్నారు. ఏఐలో భారత్ గ్లోబల్ లీడర్‌గా ఎదగాలని ఆకాంక్షించారు. హైదరాబాద్‌లో ఏఐ వర్సిటీని ఇప్పటికే అన్ని వసతులతో ఏర్పాటు చేశామని వెల్లడించారు. హైదరాబాద్ వంటి నగరంలో ప్రతి ఆరు నెలలకోసారి ఏఐకి సంబంధించిన సదస్సులు జరగాలని అన్నారు. జీఎస్టీ కౌన్సిల్ తరహా 'ఏఐ' కౌన్సిల్‌ను ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు. ఏఐ దుర్వినియోగం కాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. హైదరాబాద్‌కు మిగతా..2లో

## దేవన్నపేట మోటార్లు ఎందుకు ఆగాయి.. రేవంత్ సర్కార్‌పై హరీశ్‌రావు ప్రశ్నల వర్షం

- అన్నదాతల సమస్యలు పరిష్కరించడంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు.
- దేవాదుల ప్రాజెక్టు ఆయకట్టు రైతులకు నీరు ఇవ్వడంలో ప్రభుత్వం విఫలమైందని ధ్వజమెత్తారు..



వరంగల్, ఫిబ్రవరి 20 : అన్నదాతల సమస్యలు పరిష్కరించడంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని మిగతా..2లో

## ఏఐ సమ్మిట్ లో 'చొక్కాలు విప్పి' యూత్ కాంగ్రెస్ నిరసన




- ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ లో యూత్ కాంగ్రెస్ 'అర్ధనగ్న' ప్రదర్శన
- ప్రధాని మోదీపై ధ్వజమెత్తిన రాహుల్, ఖర్గే- తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన బీజేపీ

ఢిల్లీ : దిల్లీలో జరుగుతున్న ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ వద్ద కాంగ్రెస్ కార్యకర్తలు ఆందోళనకు దిగారు. భారత్-అమెరికా మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందాన్ని వ్యతిరేకిస్తూ యువజన కాంగ్రెస్ కార్యకర్తలు చొక్కాలు విప్పి నిరసన చేపట్టారు.

## ఏఐ సమ్మిట్‌లో కాంగ్రెస్ తీరుపై బీజేపీ ఎంపీ

# పురందేశ్వరి తీవ్ర ఆగ్రహం

- రాహుల్ గాంధీ నాయకత్వంలో దేశ ప్రతిష్ఠకు భంగం కలిగించారని ఆరోపణ
- అంతర్జాతీయంగా భారత్‌ను అవమానించడానికే ఈ చర్యలని విమర్శ
- రాజకీయాలు చేయొచ్చు కానీ దేశ గౌరవాన్ని తగ్గించొద్దని హితవు



ఢిల్లీ : కాంగ్రెస్ పార్టీ తీరు దేశానికి తీవ్ర అవమానకరంగా ఉందని బీజేపీ ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి తీవ్రస్థాయిలో విమర్శించారు. భారత్ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా గ్లోబల్ ఏఐ సమ్మిట్‌ను నిర్వహిస్తుంటే, కాంగ్రెస్ పార్టీ మాత్రం గందరగోళం సృష్టించిందని ఆమె మండిపడ్డారు. దేశ గౌరవాన్ని పక్కనపెట్టి, అంతర్జాతీయ వేదికపై భారత్‌ను మిగతా..2లో

## ట్రంప్ సంచలన నిర్ణయం.. ప్రపంచం ముందుకు

# ఏలియన్స్ సీక్రెట్ ఫైల్స్

- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయం తీసుకున్నారు.
- గ్రహాంతర వాసులకు సంబంధించిన సమాచారాన్ని విడుదల చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారాయన.
- దీంతో శాబ్దాలుగా ఎదురుచూస్తున్న అమెరికన్ ప్రజల ఉత్కంఠకు ఎట్టకేలకు తెరపడనుంది.



ఢిల్లీ: అమెరికాలో ఏలియన్స్, యూఎఫ్ఓ (అన్‌ఐడెంటిఫైయింగ్ ఫ్లైయింగ్ ఆబ్జెక్ట్)లకు సంబంధించిన ప్రభుత్వ ఫైళ్లను విడుదల చేసే ప్రక్రియను ప్రారంభించాలని ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదేశించారు. గ్రహాంతరవాసులు, గుర్తుతెలియని ఎగిరే వస్తువులకు సంబంధించిన రహస్య ఫైళ్లను గుర్తించి.. వాటిని బహిర్గతం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ట్రంప్ తీసుకున్న ఈ సంచలన నిర్ణయంతో గ్రహాంతర వాసుల ఉనికిపై దశాబ్ద కాలంగా సాగుతున్నమిగతా..2లో

## మండలిలో శ్రీవారి చిత్రాలతో వైసీపీ ఎమ్మెల్సీల నిరసన



- టీటీడీ నెయ్యి అంశంపై చర్చకు అనుమతించకపోవడమే కారణం
- చెప్పులు వేసుకుని చిత్రాలు పట్టుకున్నారని అధికార పక్షం ఆరోపణ
- ఆరోపణలను ఖండించిన వైసీపీ.. ఆధారాలు చూపించాలని సవాల్
- గతంలో జగన్, ఇప్పుడు ఎమ్మెల్సీలు అంటూ అచ్చెన్నాయుడు తీవ్ర విమర్శలు

## సునీత యాత్ర.. 'కల్పనా చావ్లా'

# తరహా ప్రాణాంతక వైఫల్యమే

ఢిల్లీ భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్ వారం రోజుల అంతరిక్ష యాత్ర కాస్తా.. అనివార్య కారణాల వల్ల నెలల పాటు గడిచింది. యావత్ ప్రపంచం ఉత్కంఠగా చూసిన ఆ రోదసి యాత్రపై అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ నాసా తాజాగా ఓ నివేదిక విడుదల చేసింది. ఆ మిషన్ 'ప్రాణాంతక వైఫల్యమేనని' అంగీకరించింది. దానిని 'టైప్-ఏ' ప్రమాదంగా అభివర్ణించింది. వ్యోమగాములు సునీతా విలియమ్స్ బుచ్ విల్‌మోర్ ప్రయాణించిన బోయింగ్ స్టార్‌లైనర్ మిషన్‌పై నాసా 311 పేజీల నివేదిక విడుదల చేసింది. ఈ సందర్భంగా నాసా చీఫ్ జేర్డ్ ఐజాక్‌మ్యాన్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. భద్రతాపరమైన హెచ్చరికలను విస్మరించి నాటి నాసా మేనేజ్‌మెంట్, బోయింగ్ మిషన్‌పై ముందుకెళ్లారని వెల్లడించారు. “2024 జూన్‌లో ఈ మిషన్‌ను ప్రయోగించిన వెంటనే సమస్య మొదలైంది. రాకెట్‌కు థ్రస్ట్‌ను ఉత్పత్తి చేసే స్పేస్‌క్రాఫ్ట్ ప్రొపల్షన్ వ్యవస్థ విఫలమవడం ప్రారంభించింది. స్పేస్ స్టేషన్‌కు సమీపిస్తుండగానే ఐదు థ్రస్టర్లు పనిచేయడం ఆగిపోయాయి. దీనికితోడు




హీలియం లీకేజీ మరింత భయపెట్టింది. అయితే, అదృష్టవశాత్తూ డాకింగ్ సురక్షితంగా పూర్తవడంతో వ్యోమగాములు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోకి వెళ్లగలిగారు” అని ఈ నివేదికలో వెల్లడించారు. భద్రతాపరమైన ప్రొటోకాల్స్‌ను పక్కనబెట్టి ప్రయోగాన్ని అనుకున్న షెడ్యూల్‌కు చేపట్టేలా నాసా మేనేజర్లపై

## చాలా పెద్ద తప్పు చేశావు జగన్!

### మంత్రి నారా లోకేశ్

- ★ లడ్డూ కల్తీ ఆరోపణలకు నిరసనగా మండలిలో వైసీపీ నిరసన
- ★ శ్రీవారి చిత్రపటాలను వైసీపీ ఎమ్మెల్సీలు అవమానించారని లోకేశ్ ఆరోపణ
- ★ చెప్పులతో వెంకన్న ఫోటోలు పట్టుకోవడం క్షమించరాని పాపమన్న లోకేశ్
- ★ జగన్‌కు దేవుడంటే భక్తి, భయం లేవని తీవ్ర విమర్శలు




అమరావతి : వైసీపీ ఎమ్మెల్సీలు శాసనమండలిలో కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి చిత్రపటాలను అవమానించారని, ఇది క్షమించరాని

## మొదటి పేజి తరువాయి

### సునీత యాత్ర.. 'కల్పనా చావ్లా' తరహా ప్రాణాంతక వైఫల్యమే

ఒత్తిడి తెచ్చినట్లు దర్యాప్తులో గుర్తించారు. ఈ మిషన్‌ను టైప్-ఏ వైఫల్యంగా ధ్రువీకరించడంతో వ్యోమగాముల ప్రాణాలను పణంగా పెట్టి ప్రయోగం చేపట్టామని నాసా అంగీకరించినట్లయ్యింది.

గ్రహాంతర వాసుల సమాచారం బహిర్గతం చేస్తా: ట్రంప్

ఏంటీ టైప్-ఏ ప్రమాదం..?

ఈ మిషన్‌ను నాసా 'టైప్-ఏ' ప్రమాదంగా ప్రకటించడం ఏరోస్పేస్ ఇండస్ట్రీని షాక్‌కు గురిచేసింది. సాధారణంగా అత్యంత విపత్కర యాక్సిడెంట్లకు దీన్ని పేర్కొంటారు. 2003లో జరిగిన కొలంబియా షటిల్ డిజాస్టర్‌ను 'టైప్-ఏ' ప్రమాదంగా పిలుస్తారు. ఆ ప్రమాదంలోనే భారత అమెరికన్ వ్యోమగామి కల్పనా చావ్లా సహా మరో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. అప్పుడు కూడా ఇంజినీర్ల ఆందోళనలను పట్టించుకోకుండా మిషన్‌ను ప్రయోగించడంతో ఆ విషాదం చోటుచేసుకుంది. గతేడాది జూన్ 5న ప్రయోగించిన బోయింగ్ వ్యోమనౌక 'స్టార్‌లైనర్'లో సునీత, విల్మోర్‌లు ఐఎస్ఎస్‌కు వెళ్లారు. ప్రణాళిక ప్రకారం వీరు 8 రోజులకే భూమిని చేరుకోవాల్సి ఉంది. అయితే, స్టార్‌లైనర్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తడంతో వ్యోమగాములు లేకుండానే అది భూమికి తిరిగొచ్చింది. అనంతరం వీరిని తీసుకొచ్చేందుకు బోయింగ్ అనేక ప్రయత్నాలు చేసింది. చివరకు తొమ్మిది నెలల తర్వాత 2025 మార్చిలో వీరిద్దరూ సురక్షితంగా భూమిని చేరుకున్నారు.

### చాలా పెద్ద తప్పు చేశావు జగన్!: మంత్రి నారా లోకేశ్

పాపమని ఏపీ మంత్రి నారా లోకేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నేత జగన్‌కు దేవుడంటే భక్తి, భయం లేవని, హిందువుల మనోభావాలంటే అస్సలు లెక్కలేదని ఆయన మండిపడ్డారు. తిరుమల లడ్డూ ప్రసాదం కల్తీ అయ్యిందంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన ఆరోపణలకు నిరసనగా వైసీపీ సభ్యులు శుక్రవారం శాసనమండలికి శ్రీవారి చిత్రపటాలతో హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు బూట్లు, చెప్పులతోనే స్వామివారి చిత్రపటాలను పట్టుకుని ప్రదర్శించారని, సభ ముగిశాక వాటిని అక్కడే వదిలేసి వెళ్లారని లోకేశ్ ఆరోపించారు. ఈ ఘటనపై లోకేశ్ తీవ్రంగా స్పందించారు. "శ్రీవారికి చేసిన మహా పాపం కప్పిపుచ్చుకోవడానికి మహాపరాధం చేశావు జగన్. మీ వైసీపీ ఎమ్మెల్సీలు బూట్లు, చెప్పులతో వెంకటేశ్వర స్వామి చిత్రపటాలు పట్టుకుని మహాపరాధం చేశారు. అంతే కాకుండా, కౌన్సిల్‌లో ప్రదర్శించిన శ్రీవారి ఫొటోలు అక్కడే విసిరేసి వెళ్ళిపోవడం క్షమించరాని పాపం. వెంకన్నతో పెట్టుకోవద్దు జగన్!" అంటూ లోకేశ్ తీవ్రస్థాయిలో హెచ్చరించారు. ఈ మేరకు తన విమర్శలకు ఆధారంగా నారా లోకేశ్ వీడియోను కూడా పంచుకున్నారు.

### మండలిలో శ్రీవారి చిత్రాలతో వైసీపీ ఎమ్మెల్సీల నిరసన

అమరావతి : ఆంధ్రప్రదేశ్ శాసనమండలిలో శుక్రవారం తీవ్ర గందరగోళం, వాగ్వాదం చోటుచేసుకుంది. శ్రీవారి చిత్రపటాలను చేతబట్టుకుని వైసీపీ ఎమ్మెల్సీలు నిరసనకు దిగడం పెద్ద వివాదానికి దారితీసింది. చెప్పులు, బూట్లు ధరించే వారు స్వామివారి చిత్రాలను పట్టుకుని సభలో అపవిత్రంగా ప్రవర్తించారని, ఇది 'మహాపచారం' అని అధికార పక్ష సభ్యులు తీవ్రస్థాయిలో ఆరోపణలు చేశారు. ఈ గందరగోళం మధ్య శాసనమండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్ రాజు సభను వాయిదా వేశారు. తిరుమల లడ్డూ ప్రసాదం కోసం నెయ్యి సరఫరా అంశంపై చర్చకు తామిచ్చిన వాయిదా తీర్మానాన్ని ఛైర్మన్ తిరస్కరించడంతో వైసీపీ సభ్యులు పోడియం వద్దకు దూసుకెళ్లి నిరసన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే వారు శ్రీవారి చిత్రాలను ప్రదర్శించారు. ఈ ఘటనపై రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు తీవ్రంగా స్పందించారు. "గతంలో తిరుమల వెళ్ళినప్పుడు జగన్ చెప్పులతోనే ఆలయ ప్రాంగణం అంతా తిరిగాడు. ఈరోజు వైసీపీ నేతలు మండలిలో చెప్పులు, బూట్లు వేసుకునే వెంకటేశ్వర స్వామి చిత్రపటాలను పట్టుకున్నారు. చేసిన తప్పులకు లెంపలు వేసుకుని హిందువులకు క్షమాపణలు కోరాల్సింది పోయి, అడ్డంగా అబద్దాలు చెబుతూ ఛాలెంజ్‌లు చేస్తున్నారంటే వీళ్ళని ఏమనాలి?" అని ఆయన ప్రశ్నించారు. మంత్రులు నారా లోకేశ్, పయ్యావుల కేశవ్ కూడా ఈ ఘటనను తీవ్రంగా ఖండించారు. వైసీపీ హిందువుల మనోభావాలను దెబ్బతీసిందని, బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అయితే, ఈ ఆరోపణలను వైసీపీ శాసనమండలి పక్ష నేత బొత్స సత్యనారాయణ ఖండించారు. తమ సభ్యులు చెప్పులతో చిత్రపటాలను పట్టుకున్నారని నిరూపించాలని, ఒక్క ఆధారం చూపాలని సవాల్ విసిరారు. దీనికి స్పందనగా, ఎమ్మెల్సీలు చెప్పులతో ఉన్నారనడానికి కొన్ని ఫొటోలు, వీడియోలను సోషల్ మీడియాలో విడుదల చేశారు.

### ఏఐ సమ్మిట్‌లో కాంగ్రెస్ తీరుపై బీజేపీ ఎంపీ పురందేశ్వరి తీవ్ర ఆగ్రహం

అగౌరవపరిచేలా వ్యవహరించిందని ఆరోపించారు. ఈ విషయంపై ఆమె మాట్లాడుతూ.. "భారత్ తన సాంకేతిక నాయకత్వాన్ని ప్రపంచానికి చాటిచెప్పే సమయంలో, రాహుల్ గాంధీ నేతృత్వంలోని కాంగ్రెస్ కార్యకర్తలు సమ్మిట్ వేదిక వద్ద చొక్కాలు విప్పి గందరగోళం సృష్టించారు. అంతర్జాతీయంగా మన దేశాన్ని అవమానించడానికే ఉద్దేశపూర్వకంగా ఈ చర్యకు పాల్పడ్డారు," అని పురందేశ్వరి పేర్కొన్నారు. భారత్ ఒక టెక్నాలజీ దిగ్గజంగా ఎదిగేందుకు కృషి చేస్తున్న తరుణంలో ఇలాంటి ప్రవర్తన దేశ పతనానికి దారితీస్తుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. "రాజకీయ వ్యతిరేకత ఉండొచ్చు, కానీ దానికోసం దేశ ప్రతిష్ఠను ప్రపంచవ్యాప్తంగా దిగజార్చడం సరికాదు. ఇలాంటి చర్యలను భారత్ సహించదు" అని పురందేశ్వరి స్పష్టం చేశారు.

### రాజధానిలో పోలీస్ టీ-20 క్రికెట్ పోటీలు పాల్గొన్న హోంమంత్రి, డీజీపీ

ఈనెల 24 వరకు జరగనున్న క్రికెట్ పోటీలకు ఆంధ్రప్రదేశ్ ఆతిథ్యమిస్తోంది. ఈ పోటీలను సౌత్ జోన్ టోర్నీలో 6 రాష్ట్రాలతో పాటు, పాండిచ్చేరి, అండమాన్ నికోబార్, ఐటీబీపీ, బోర్డర్ టీంలు కూడా తలపడుతున్నాయని హోంమంత్రి అనిత వివరించారు. నేడు అమరావతి అంటేనే ప్రజల రాజధాని. దీన్ని అభివృద్ధి చేసేందుకు సీఎం చంద్రబాబు ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. ఈ టోర్నమెంట్ ఇక్కడ ఏర్పాటు చేయడంతో పాటు, పోటీలను 160 దేశాల్లో తిలకించేలా లైవ్ ఏర్పాటు చేశారన్నారు. అమరావతి ఖ్యాతి ఏ విధంగా విస్తరించనుందో అర్థం అవుతుందని తెలిపారు. "పోలీసుల్లో క్రీడాస్ఫూర్తి ఐక్యత చాటేలా స్పోర్ట్స్ మీట్ పెట్టడం గొప్ప విషయం. అమరావతిలో ఇలాంటి కార్యక్రమాలతో రాజధాని ఖ్యాతి పెరుగుతుంది. మహిళా పోలీసులకూ ఇలాంటి స్పోర్ట్స్ మీట్ ఏర్పాటు చేయాలి. ప్రజా భద్రతకు పోలీసులు అహర్నిశలు కష్టపడతారు. క్రీడా స్ఫూర్తితో ప్రతిఒక్కరూ అడుగులు వేయాలి. మహిళా పోలీసులకూ స్పోర్ట్స్ మీట్ ఏర్పాటు చేయాలని డీజీపీని కోరుతున్నా." – అనిత, హోంమంత్రి సీఎం దూరదృష్టి, ప్రణాళిక బద్ధమైన పనుల వల్ల అద్భుత రాజధాని నిర్మాణం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేసేందుకు సమిష్టిగా కలిసి ఏర్పాట్లు చేశారని హోంమంత్రి అనిత ప్రశంసించారు. క్రీడల్లో జయాపజయాలు ఎలా ఉన్నా పోటీలో తలపడటం చాలా ముఖ్యమన్నారు. పోలీసులకు ఫిజికల్, మెంటల్ ఫిట్‌నెస్ ఎక్కువగానే ఉంటుందన్నారు. కానీ ఈ తరహా క్రీడల వల్ల పోలీసులు మరింత ఫిట్ గా తయారవుతారని, ఈ క్రికెట్ టోర్నీ పోలీసుల ఖ్యాతిని మరింత పెంచుతుందని ఆశిస్తున్నట్లు హోంమంత్రి అనిత వెల్లడించారు. పోలీస్ బలగాల క్రమశిక్షణ, ఐక్యతకు, స్ఫూర్తికి నిదర్శనం : ఈ టోర్నీ క్రీడా పోటీ మాత్రమే కాదు, ఇది మన పోలీస్ బలగాల క్రమశిక్షణ, ఐక్యతకు, స్ఫూర్తికి నిదర్శనమని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా తెలిపారు. అమరావతి ఇప్పటికే 'ఆల్ ఇండియా పోలీస్ వెయిట్ లిఫ్టింగ్ క్లస్టర్ 2025-26'ను విజయవంతంగా నిర్వహించిందని, ఇప్పుడు ఈ టోర్నమెంట్ ద్వారా క్రీడా నైపుణ్యానికి అమరావతి ఒక ప్రధాన కేంద్రంగా మారుతోందని వెల్లడించారు. "నిత్యం విధుల్లో బిజీగా ఉండే పోలీసులు స్పోర్ట్స్ మీట్‌లో పాల్గొనడం అభినందనీయం. స్నేహపూర్వక వాతావరణంలో స్పోర్ట్స్ మీట్ జరుగుతుంది." – హరీష్‌కుమార్ గుప్తా, డీజీపీ క్రీడలు మనలో సహృద్భావం, పట్టుదల, జట్టు స్ఫూర్తిని పెంపొందిస్తాయని అభిప్రాయపడ్డారు. దక్షిణ భారతదేశం కేంద్ర బలగాల నుంచి వచ్చిన క్రీడాకారులందరికీ సెల్యూట్ చేశారు.. వారి ప్రదర్శన మా అందరికీ స్ఫూర్తినిస్తుందని, క్రీడల్లోని క్రమశిక్షణ, ఐక్యతను ఎప్పుడూ ఇలాగే కొనసాగిద్దామని పిలుపునిచ్చారు. పోలీస్ బలగాల ప్రతిష్ఠను పెంచడానికి ఏపీ పోలీస్ వ్యవస్థ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు.

### కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి వార్ రూమ్‌ను ఏర్పాటు చేయాలన్న ముఖ్యమంత్రి

వచ్చి పెట్టుబడులు పెట్టాలని ముఖ్యమంత్రి టెక్ సంస్థలను కోరారు. ఏఐ రంగంలో ఎన్నో అవకాశాలు ఉన్నాయని, వాటిని అందిపుచ్చుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ఏఐలో స్టార్టప్‌లను ప్రోత్సహించాలని అన్నారు. కృత్రిమ మేధను ఉపయోగించుకుంటే వ్యవసాయం సహా అన్ని రంగాలకు దోహదపడుతుందని పేర్కొన్నారు. ఏఐ మానవ జీవితాల్లో పెను మార్పులు తీసుకువస్తోందని ముఖ్యమంత్రి తెలిపారు. మనిషికి ఎన్నో పరిమితులు ఉండవచ్చని, అదే మనిషి సృష్టించిన ఏఐ ఫలితాలను మనం చూస్తూనే ఉన్నామని అన్నారు. గతంలో పారిశ్రామిక విప్లవం వచ్చిందని, ఇప్పుడు సాఫ్ట్‌వేర్ విప్లవం, ఏఐ శకం వచ్చిందని పేర్కొన్నారు. ప్రముఖ అంతర్జాతీయ కంపెనీలకు భారతీయులే సీఈవోలుగా ఉన్నారని గుర్తు చేశారు.

### ఎన్ని ఆఫర్లు వచ్చినా జీవన్ రెడ్డి పార్టీలోనే ఉన్నారు..

కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్న సమయంలో కూడా జీవన్ రెడ్డి పార్టీలోనే కొనసాగారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులకు తన అభిప్రాయాన్ని స్పష్టంగా చెబుతానని అన్నారు. మొదటి నుంచి పార్టీలో ఉన్న వారికి అన్యాయం జరగకూడదని అభిప్రాయపడ్డారు. ఈ విషయంలో అధిష్ఠానం చొరవ తీసుకోవాలని అన్నారు. కాగా, తెలంగాణలో రెండు రాజ్యసభ స్థానాలకు త్వరలో ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. బీఆర్ఎస్ ఎంపీ సురేశ్ రెడ్డి, కాంగ్రెస్ ఎంపీ అభిషేక్ సింఘ్వీ పదవీకాలం వచ్చే ఏప్రిల్ నెలలో ముగియనుంది. ఈ నేపథ్యంలో వచ్చే నెల 16న తెలంగాణలో రెండు రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలో తనకు అవకాశం ఇవ్వాలని అధిష్ఠానాన్ని కోరేందుకు జగ్గారెడ్డి ఢిల్లీకి చేరుకున్నారు. పార్టీకి చెందిన మరో సీనియర్ నేత వి.హనుమంతరావు కూడా తనకు అవకాశం ఇవ్వాలంటూ ఇప్పటికే అధిష్ఠానానికి లేఖ రాశారు.

## ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ - వివిధ సంస్థలతో ఏపీ 7 ఒప్పందాలు

**మొదటి పేజి తరువాయి**

వరల్డ్ ఎకనమిక్ ఫోరం నిర్వహించిన కృత్రిమ మేధస్సు ద్వారా పోటీతత్వం అంశంపై రౌండ్ టేబుల్ సమావేశంలో కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్, వరల్డ్ ఎకనమిక్ ఫోరం సీఈఓ బోర్గే బ్రెండేతో కలిసి సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. సమీప భవిష్యత్‌లో అమరావతి క్వాంటం వ్యాలీ గురించి ప్రపంచం అంతా మాట్లాడే రోజు వస్తుందన్న చంద్రబాబు గూగుల్ లాంటి సంస్థల రాకతో విశాఖ ఏఐ డేటా హబ్‌గా మారుతుందన్నారు. డీప్ టెక్నాలజీ రంగంపై ఏపీ దృష్టి : ప్రపంచానికి క్వాంటం కంప్యూటింగ్‌కు సంబంధించిన పరికరాలను కూడా తయారుచేసేలా క్వాంటం ఎకో సిస్టం రూపకల్పన చేస్తున్నట్లు చంద్రబాబు వివరించారు. దేశాన్ని అగ్రస్థానంలో నిలబెట్టాలన్న ఆకాంక్షతో ప్రధాని మోదీ పనిచేస్తున్నారన్న ముఖ్యమంత్రి దేశం దానిని సాధించి తీరుతుందన్నారు. ఏఐ అద్భుతాలు సాధిస్తుందన్న విశ్వాసం ఉందన్న సీఎం పౌరులందరికీ ప్రయోజనం కలిగేలా సావరిన్ ఏఐని వినియోగించేందుకు ప్రభుత్వంగా తాము ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. డీప్ టెక్నాలజీ రంగంలో మరింత ముందుకు వెళ్లేలా ఏపీ దృష్టి సారిస్తోందన్న చంద్రబాబు ఆంధ్రప్రదేశ్‌లో స్పేస్, డ్రోన్, ఎలక్ట్రానిక్స్, మెడ్‌టెక్ పార్క్ లాంటి ప్రత్యేక పారిశ్రామిక క్లస్టర్లు ఉన్నాయన్నారు. ఈ రంగాల్లో పెద్దఎత్తున పెట్టుబడులను ఆకర్షించటంతో పాటు క్వాంటం ఎకో సిస్టంను తీర్చిదిద్దుతున్నట్లు చెప్పారు. "సమీప భవిష్యత్‌లో అమరావతి క్వాంటం వ్యాలీపై ప్రపంచమంతా మాట్లాడే రోజు వస్తుంది. గూగుల్ లాంటి సంస్థల రాకతో ఏపీలోని విశాఖ, ఏఐ డేటా హబ్‌గా మారుతుంది. ప్రపంచానికి క్వాంటం కంప్యూటింగ్ పరికరాల తయారీకి క్వాంటం ఎకో సిస్టం రూపకల్పన అయ్యింది. దేశాన్ని అగ్రస్థానంలో నిలబెట్టాలన్న ఆకాంక్షతో ప్రధాని మోదీ పని చేస్తున్నారు. ప్రధాని మోదీ ఆకాంక్షను దేశం సాధించి తీరుతుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అద్భుతాలను సాధిస్తుందన్న విశ్వాసం ఉంది. పౌరులందరికీ ప్రయోజనం కలిగేలా సావరిన్ ఏఐ వినియోగానికి ప్రయత్నిస్తున్నాం. డీప్ టెక్నాలజీ రంగంలో మరింత ముందుకెళ్లేలా ఏపీ దృష్టి సారిస్తోంది. ఏపీలో స్పేస్, డ్రోన్, ఎలక్ట్రానిక్స్, మెడ్‌టెక్ పార్క్ లాంటి ప్రత్యేక పారిశ్రామిక క్లస్టర్లు ఉన్నాయి. పెద్దఎత్తున పెట్టుబడుల ఆకర్షణతో పాటు క్వాంటం ఎకోసిస్టం తీర్చిదిద్దుతున్నాం." – సీఎం చంద్రబాబు వివిధ సంస్థలతో ఒప్పందాలు : అంతకుముందు సమ్మిట్‌లో ప్రపంచ క్వాంటం, ఏఐ రంగాలకు చెందిన దిగ్గజ సంస్థల ప్రతినిధులతో ఒప్పందాలు కుదుర్చుకున్నారు. ×దీవీ సహా వివిధ ప్రముఖ సంస్థలతో సీఎం చంద్రబాబు సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వం మీఖులు కుదుర్చుకుంది. క్వాంటం, ఏఐలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు యూనైటెడ్ నేషన్స్ ఇంటర్నేషనల్ కంప్యూటింగ్ సెంటర్‌తో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. అమరావతి క్వాంటం వ్యాలీలో ఏడాది చివరి నాటికి ఏఐ క్వాంటం ఎక్సలెన్స్ సెంటర్ ఏర్పాటు చేసేలా కార్యాచరణ చేపట్టడం ఏఐ-క్వాంటం డిజిటిల్ ఎంబసీగా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను తీర్చిదిద్దేలా ప్రణాళికలు రూపొందించనున్నారు. అలాగే క్వాంటం, ఏఐ, సైబర్ సెక్యూరిటీలో రాష్ట్రంలోని లక్ష మంది యువతకు శిక్షణ ఇచ్చేలాఎంఓయూ చేసుకుంది. గ్లోబల్ డిజిటల్ లెర్నింగ్ ప్లాట్ ఫాం ద్వారా ఐటీ పరిశ్రమకు అవసరమైన నైపుణ్యాల్లో శిక్షణ ఇవ్వడం భారత్‌లో భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా టెక్ వర్క్‌ఫోర్సును సిద్ధం చేసుకునే లక్ష్యాల్లో భాగంగా శిక్షణ ఇవ్వనున్నారు. ఏపీలో క్వాంటం ఏఐ యూనివర్సిటీ ఏర్పాటుపై చీ×జూ×ుతో మరో ఒప్పందం చేసుకున్నారు. దక్షిణ భారతదేశంలో మొట్టమొదటి ఏఐ, క్వాంటం డీమ్డ్ యూనివర్సిటీ క్యాంపస్‌ను ఏర్పాటు చేసేలా ప్రణాళిక రూపొందించనున్నారు. మౌలిక సదుపాయాలకు కేంద్రం నుంచి నిధులు, రాష్ట్ర ప్రభుత్వం నుంచి భూమి, క్వాంటం హార్డ్‌వేర్ సమకూర్చేలా ఒప్పందం చేసుకున్నారు. విద్యా సంస్థల్లో ఏఐ, క్వాంటం టెక్నాలజీ : అమరావతిని క్వాంటం కంప్యూటింగ్‌లో నేషనల్ హబ్‌గా తీర్చిదిద్దేలా కార్యాచరణ చేపట్టడం దీని ఉద్దేశం. అలాగే రాష్ట్రస్థాయి ఏఐ టెక్ హబ్-5 లేయర్డ్ స్వదేశీ ఏఐ స్టాక్ నిర్మించేలా భారత్ జెన్-నెక్స్ జెన్-×దీవీతో రాష్ట్ర ప్రభుత్వం మరో ఒప్పందం చేసుకుంది. దీని ద్వారా ప్రభుత్వంలోని వివిధ సంస్థలకు సేవలందించడంతోపాటు 22 భారతీయ భాషలను అనుసంధానించేలా ప్లాట్ ఫామ్ ఏర్పాటు చేయనున్నారు. ఏపీలోని 50 ఉన్నత విద్యా సంస్థల్లో ఏఐ, క్వాంటం టెక్నాలజీని బలోపేతం చేసేలా ఏఐ అకాడెమీ, ఏఐ శాండ్ బాక్స్ ఏర్పాటు చేసేందుకు కాలిబో ఏఐ సంస్థ ఏపీతో ఒప్పందం చేసుకుంది. గ్రాడ్యుయేట్లు, పీజీ విద్యార్థులకు అవగాహన, ఫ్యాకల్టీ డెవలప్మెంట్ కోసం ఏఐ శాండ్ బాక్స్-ఇన్నోవేషన్ ల్యాబ్స్ ఏర్పాటు చేయనున్నారు. 2027 నాటికి 6 లక్షల మంది సిద్ధం : అలాగే ఏఐ ఇంటిగ్రేటెడ్ కరిక్యులమ్, నైపుణ్య శిక్షణ వంటి అంశాలపై దృష్టి సారించనున్నారు. అమరావతి క్వాంటం వ్యాలీలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వంతో వైజర్ సంస్థ ఒప్పందం చేసుకుంది. దీని ద్వారా ఈ ఏడాది చివరికి 3.5 లక్షల మంది ఏఐ-క్వాంటం లెర్నర్లు, 2027 నాటికి 6 లక్షల మందిని సిద్ధం చేస్తారు. ఏపీలో ఏఐ ట్యూటర్ ఏర్పాటు అంశంపై ఐఐటీ మద్రాస్‌తో రాష్ట్ర ప్రభుత్వం మరో ఒప్పందం చేసుకుంది. ఒప్పందం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థుల కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ట్యూటర్‌ను అందుబాటులోకి తీసుకురానున్నారు. ఏపీలో ఏఐ-క్వాంటం ఎకో సిస్టం పెంపొందించడానికి ఏడు ఎంఓయూలు బాటలు వేయనున్నాయని ప్రభుత్వం తెలిపింది. అనంతరం టెక్ కంపెనీల సీఈఓలు ముఖ్యమంత్రి చంద్రబాబుతో భేటీ అయ్యారు. అడోబ్ సీఈఓ శాంతను నారాయణ్, ఆటోడెస్క్ ఏఐ హెడ్ మైక్ హాలే, ఆరామ్కో ఇండియా డైరెక్టర్ అబ్దుల్ రెహ్మాన్ ఐతుకైర్‌తో సీఎం సమావేశం అయ్యారు. అలాగే లెగో ఎడ్యుకేషన్ వైస్ ప్రెసిడెంట్ టామ్ హాల్, ఆధార్ ఫౌండర్ సీటీఓ శ్రీకాంత్ నాదముని, కాలిఫోర్నియాకు చెందిన ఖోస్లా వెంచర్స్ ఎండీ వినోద్ ఖోస్లాతో ముఖ్యమంత్రి వరుస భేటీలు నిర్వహించారు.

## ట్రంప్ సంచలన నిర్ణయం.. ప్రపంచం ముందుకు ఏలియన్స్ సీక్రెట్ ఫైల్స్

**మొదటి పేజి తరువాయి**

అమెరికన్ల ఉత్కంఠకు తెరపడనుంది. ప్రజల్లో ఈ రహస్యాల పట్ల ఉన్న ఆసక్తిని తీర్చాలని భావించే ఈ నిర్ణయం తీసుకున్నట్టు తన ట్రూత్ సోషల్ వేదికగా పేర్కొన్నారు ట్రంప్. యూఎస్ మాజీ ప్రెసిడెంట్ బరాక్ ఒబామా గ్రహాంతరవాసులు ఉన్నారని ఇటీవల ఓ పాడ్‌కాస్ట్‌లో వ్యాఖ్యానించడంతో ఈ వివాదం రాజుకుంది. దీనిపై ఒబామా నాడు మాట్లాడుతూ.. 'గ్రహాంతర వాసులు ఉన్నది నిజమే కావచ్చు. కానీ నేనెప్పుడూ వారిని చూడలేదు' అని అన్నారు. అమెరికాలోని ఏరియా 51లో వారిని దాచిపెట్టారనే ప్రచారంలో ఎలాంటి వాస్తవమూ లేదని ఆయన వ్యాఖ్యానించారు. తన పదవీ కాలంలో ఏలియన్స్ భూమిపై సంచరించినట్టు ఎలాంటి ఆధారాలూ లభించలేదని స్పష్టం చేశారు. అయితే.. ఈ సమాచారాన్ని ఒబామా బహిర్గతం చేయడాన్ని తప్పుబట్టారు ట్రంప్. క్లాసిఫైడ్ సమాచారాన్ని బయటపెట్టి ఒబామా పెద్ద తప్పుచేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైరల్ అయిన ఒబామా



'ఏరియా 51' వ్యాఖ్యలను ట్రంప్ ఉదహరిస్తూ.. 'ఏలియన్స్‌లో ఎవరున్నారో నిజంగా నాకు తెలియదు. కానీ ప్రభుత్వం వద్దనున్న సమాచారాన్ని మాత్రం బయటపెడతాను' అని ట్రంప్ పేర్కొన్నారు. అయితే.. గ్రహాంతర సాంకేతికతకు సంబంధించి తమ వద్ద ఎలాంటి ఆధారాలూ లభించలేదని 2024 మార్చిలో పెంటగాన్ ఓ నివేదికలో పేర్కొంది. రెండో ప్రపంచ యుద్ధం అనంతరం.. వాటికి సంబంధించిన సమాచారమేమీ లేదని.. ఆకాశంలో కనిపించిన వింత వస్తువులు సహజమైనవి కావచ్చని స్పష్టం చేసింది. కానీ దీనిపై ఇప్పుడు ట్రంప్ సెక్రటరీ ఆఫ్ వార్ సహా ఇతర ఏజెన్సీ సంస్థలను రంగంలోకి దింపి ఈ రహస్య ప్రక్రియను ఛేదించేందుకు యత్నించడం చర్చనీయాంశమైంది. అయితే.. ఈ రహస్య పత్రాలను ప్రజల ముందుకు తీసుకువస్తారా లేదా అనే విషయమై ఎలాంటి స్పష్టతనివ్వలేదు ట్రంప్. ఈ ఫైళ్లలో అత్యంత సంక్లిష్టమైన, ఆసక్తికరమైన, ముఖ్యమైన విషయాలకు సంబంధించిన సమాచారం ఏది ఉన్నా బహిర్గతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఏది ఏమైనా ట్రంప్ తాజా నిర్ణయంతో.. అంతరిక్షంలో ఉన్న ఇతర జీవుల ఉనికిపై అమెరికా ప్రభుత్వ అధికారిక వైఖరి ఏంటనే దానిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. దీంతో ఎన్నో ఖగోళ విషయాలు బయటకు వస్తాయని, చాలా మందికి అంతుచిక్కని ప్రశ్నలకు సమాధానం లభించనుందని శాస్త్రవేత్తల్లో ఆసక్తి నెలకొంది.

## ఏఐ సమ్మిట్ లో 'చొక్కాలు విప్పి' యూత్ కాంగ్రెస్ నిరసన

**మొదటి పేజి తరువాయి**

హాల్ నంబర్ 5లోకి ప్రవేశించిన సుమారు 10 మంది నిరసనకారులు ప్రధాని మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చిత్రాలతో కూడిన టీ-షర్టులతో ఆందోళన చేశారు. ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ ను విమర్శిస్తూ, ప్రధాని మోదీ ట్రంప్ తో రాజీపడ్డారని ఆరోపించారు. యూత్ కాంగ్రెస్ నిరసనలు చేపట్టిన నేపథ్యంలో అప్రమత్తమైన భద్రతా సిబ్బంది, పోలీసులు నిరసనకారులను అదుపులోకి తీసుకుని తిలక్ మార్గ్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటన తర్వాత భారత్ మండపం లోపల భద్రతను మరింత కట్టుదిట్టం చేసినట్లు పోలీసు అధికారులు తెలిపారు. వాళ్లు రాహుల్ గాంధీ సైనికులు మరోవైపు ఏఐ సమ్మిట్ దగ్గర చేపట్టిన నిరసనను యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఉదయ్ భాను చిబ్ సమర్థించారు. ఈ నిరసన దేశవ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ యువతలోని ఆగ్రహానికి ప్రతిబింబమని ఆయన పేర్కొన్నారు. 'ఈ రోజు యువజన కాంగ్రెస్ కార్యకర్తలు ఏఐ సమ్మిట్ వద్దకు వెళ్లి ప్రధాని మోదీ రాజీపడ్డారని నినాదాలు చేశారు. ఈ ఆగ్రహం కేవలం మా కార్యకర్తలది మాత్రమే కాదు. నేడు నిరుద్యోగులుగా ఉన్న యువతది. మన ప్రధాని రాజీపడ్డారని వారిలో ప్రతి ఒక్కరికీ తెలుసు. అమెరికాతో చేసుకున్న ట్రేడ్ డీల్ వల్ల మన రైతులు, పౌరులు నష్టపోతారు. ఈ ఒప్పందం వల్ల కేవలం అమెరికాకు మాత్రమే ప్రయోజనం. కనుక ప్రజల తరఫున గళమెత్తడం మా బాధ్యత. మన దేశంలో ప్రజాస్వామ్యం ఉంది. కనుక మేము ఎక్కడైనా శాంతియుతంగా నిరసన చేపట్టవచ్చు' అని అన్నారు. నిరసనకారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని దిల్లీ పోలీసులు చేసిన ప్రకటనపై స్పందిస్తూ, తమ పార్టీ కార్యకర్తలు దేనికీ వెనకడుగు వేయరని చిబ్ చెప్పారు. "బీజేపీ ఏ స్థాయికైనా వెళ్లవచ్చు. కానీ మేము రాజ్యాంగ సైనికులం, రాహుల్ గాంధీ సైనికులం. మేము వెనక్కు తగ్గే ప్రసక్తే లేదు. దేశ యువత కోసం నిరంతరం గళమెత్తుతూనే ఉంటాం." కాంగ్రెస్ చేపట్టిన అర్ధనగ్న నిరసనపై బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి షెహజాద్ పూనావాలా నిప్పులు చెరిగారు. యూత్ కాంగ్రెస్ చర్యను 'క్యారెక్టర్ లేని, బుద్ధిలేని చర్య'గా అభివర్ణించారు. కాంగ్రెస్ పార్టీ దేశ పురోగతిని అణగదొక్కుతోందని, ఇది మన దేశ విజయాలకు వ్యతిరేకంగా జరుగుతున్న నిరసన అని పేర్కొన్నారు. "కాంగ్రెస్ మరోసారి తన నైజాన్ని నిరూపించుకుంది. వారి దృష్టిలో ఏఐ అంటే 'ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ', 'యాంబిషియస్ ఇండియా', 'ఆస్పిరేషన్ ఇండియా' కాదు. వారి దృష్టిలో ఏఐ అంటే యాంటీ ఇండియా. అది ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ కాదు. అది యాంటీ నేషనల్ కాంగ్రెస్ . మన ఏఐ సమ్మిట్ ను ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్ , ఐరాస సెక్రటరీ



జనరల్ , శామ్ ఆల్ట్ మాన్ , సుందర్ పిచాయ్ లాంటి వారందరూ కొనియాడుతున్నారు. చివరకు కాంగ్రెస్ నేత శశిథరూర్ కూడా ఈ సమ్మిట్ అద్భుతమని అన్నారు. కానీ రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు యూత్ కాంగ్రెస్ నిరసన చేస్తోంది. ఇది క్యారెక్టర్ లేని, బుద్ధిలేని చర్య. ఇది బీజేపీకో, ప్రధాని మోదీకో వ్యతిరేకంగా చేస్తున్న నిరసన కాదు. ఇది భారతదేశ విజయాలకు వ్యతిరేకంగా చేస్తున్న నిరసన."

## 40 రోజుల్లో అన్ని కార్పొరేషన్లలో ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తాం

**మొదటి పేజి తరువాయి**

ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణ విజన్ 2047 పేరుతో ముందుకు పోతోందని మంత్రి పొన్నం అన్నారు. 2014 లో రాజ్యసభలో తెలంగాణ బిల్లును పాస్ చేసుకున్న రోజు తెలంగాణ ప్రజల ఆకాంక్ష ఇదేనన్నారు. 29వ రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణ దేశంలోనే చిన్న రాష్ట్రంగా అవతరించిందన్నారు. కానీ, అభివృద్ధిలో ముందుకు పోతుందన్నారు. నీళ్లు నిధులు నియామకాలు పేరుతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం అదే లక్ష్యంతో ముందుకు పోతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ లక్ష్యసాధనలో కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి అన్ని రకాలుగా సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇక్కడున్న కేంద్ర మంత్రులు ఎంపీలు అందరూ తెలంగాణ అభివృద్ధికి సహకరించాలని మంత్రి పొన్నం విజ్ఞప్తి చేశారు. బీజేపీ కేంద్ర ప్రభుత్వం, ప్రధాన నరేంద్ర మోదీ తెలంగాణ అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని ఈ సందర్భంగా మంత్రి కోరారు. తెలంగాణ ఏర్పాటై పన్నెండేళ్ల అయ్యిందని, బీజేపీ ప్రభుత్వం ఇప్పటికైనా తెలంగాణ పై శీతకన్ను వదిలిపెట్టాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కేంద్రానికి చురకలంటించారు. సోనియాగాంధీ నాయకత్వంలో తెలంగాణ సాధించుకున్నామని, తెలంగాణ ఇచ్చినందుకు ఈ సందర్భంగా మంత్రి పొన్నం సోనియాకు ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ కోసం అసువులు బాసి అమరులైన



ఉద్యమకారులందరికీ నివాళులు తెలిపారు. ఉద్యమకారులకు 250 గజాల స్థలాన్ని ఇవ్వడం జరుగుతుందన్నారు. తెలంగాణ మేనిఫెస్టోలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని మంత్రి పొన్నం అన్నారు. తెలంగాణ ఉద్యమం కోసం జైల్లోకి వెళ్లినవారు, కేసులు ఎదుర్కొన్నవారు, ప్రాణాలర్పించిన వారందరికీ నివాళులర్పించారు. వారికిచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామన్నారు. ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయడానికి మంత్రివర్గంలో సబ్ కమిటీని ఏర్పాటు చేసి, అన్ని విధాలుగా వారిని ఆదుకుంటామన్నారు. టీపీసీసీ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. నగర మేయర్ గా బాధ్యతలు చేపట్టిన కూరగాయల ఉమారాణి ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానన్నారు. ఇక్కడ ఒక ముదిరాజ్ బిడ్డను నిజామాబాద్ మేయర్ గా చేశామన్నారు. కాంగ్రెస్ పార్టీని ఆదరించిన నగర ప్రజలకు మహేశ్ ధన్యవాదాలు తెలిపారు. ఇకపై నగరాభివృద్ధి కోసం కృషి చేయాల్సిందిగా మేయర్, డిప్యూటీ మేయర్ లకు మహేష్ గౌడ్ సూచించారు. నిజామాబాద్ అభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారన్నారు. ఆయన సహకారంతో ఎక్కువ మొత్తంలో నిధులు తెచ్చి నిజామాబాద్ ను అభివృద్ధి చేస్తామన్నారు. నిజామాబాద్ అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు తీసుకురావాలని నిజామాబాద్ ఇంచార్జిగా ఉన్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని మహేష్ కుమార్ గౌడ్ ఈ సందర్భంగా కోరారు. ఎన్నికల సమయంలోనే రాజకీయాలన్నారు. ఇకపై పట్టణాలు అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు తెస్తామని, అభివృద్ధి చేస్తామని మహేష్ గౌడ్ అన్నారు. నగరంలో డ్రైనేజీలు, సీసీ రోడ్లను అభివృద్ధి చేస్తామన్నారు. పట్టణాల అభివృద్ధికి అన్ని పార్టీలు కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఎన్నికలు ముగిశాయని, ఇక అన్ని పార్టీలు కలిసి పార్టీలకతీతంగా నిజామాబాద్ అభివృద్ధికి తోడ్పడాలని మహేశ్ గౌడ్ కోరారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి మాట్లాడుతూ.. ఎంపీ అర్వింద్ ధర్మపురి పై విమర్శలు చేశారు. మతాలు, కులాల పేరుతో మాట్లాడటం ఆపేయాలని ఎంపీ అర్వింద్ కు సూచించారు. నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో ఎక్కడా బీజేపీ కనబడడం లేదని రూరల్ ఎమ్మెల్యే వెటకారం చేశారు. ఇప్పుడైనా నిజామాబాద్ అభివృద్ధికి తోడ్పడాలని ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఎంపీ అర్వింద్ ను కోరారు.

## దేవన్నపేట మోటార్లు ఎందుకు ఆగాయి.. రేవంత్ సర్కార్‌పై హరీశ్‌రావు ప్రశ్నల వర్షం

మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. దేవాదుల ప్రాజెక్టు ఆయకట్టు రైతులకు నీరు ఇవ్వడంలో ప్రభుత్వం విఫలమైందని ధ్వజమెత్తారు. రైతులపై పగబట్టారా..? అంటూ ఫైర్ అయ్యారు. కనీసం కాలువలు కూడా తవ్వలేకపోయారని మండిపడ్డారు. వరంగల్ జిల్లాలో హరీశ్‌రావు ఇవాళ (శుక్రవారం) పర్యటించారు. దేవన్నపేట పంప్‌హౌస్ దగ్గర దేవాదుల మోటార్లని పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.

### మోటార్లు ఎందుకు ఆగాయి..

మోటార్లు ఎందుకు ఆగాయంటూ సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు హరీశ్‌రావు. గోదావరిలో నీరు వృథాగా పోతున్నా... దేవన్నపేటలో మూడు మోటార్లు పది రోజులుగా ఎందుకు పని చేయడం లేదని ప్రశ్నించారు. గతంలో మంత్రులు వచ్చి మోటార్లు ప్రారంభిస్తామని చెప్పి.. చివరకు ప్రారంభించకుండా వెళ్లారని దుయ్యబట్టారు. రైతులపై పగబట్టారా..?, కనీసం కాలువలు కూడా తవ్వలేకపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అప్పుడు 60వేల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని చెప్పుకొచ్చారు. దేవాదుల ప్రాజెక్టులో అతి పొడవైన, లోతైన పంప్ హౌస్ దేవన్నపేట అని తెలిపారు.

### బీఆర్ఎస్ హయాంలోనే దేవాదుల థర్డ్ ఫేస్ పూర్తి..

బీఆర్ఎస్ హయాంలోనే దేవాదుల థర్డ్ ఫేస్ పూర్తి చేశామని హరీశ్‌రావు ప్రస్తావించారు. నాడు దేవాదులపై కాంగ్రెస్ చిన్నచూపు చూస్తే... కేసీఆర్ అధికారంలోకి వచ్చాక ప్రాజెక్టు పూర్తి చేశారని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాంలో దేవాదుల ఆయకట్టును 3లక్షల 17వేల ఎకరాలకు పెంచామని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ నిర్లక్ష్యం వల్ల లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ సర్కార్.. వరంగల్ జిల్లా రైతాంగం నోరుకొడుతోందని మండిపడ్డారు. కేసీఆర్ హయాంలో దేవాదులపై రూ.7,300 కోట్లు ఖర్చు చేశామని, 80శాతం ప్రాజెక్టు పూర్తి చేశామని చెప్పుకొచ్చారు. 2026 మార్చి కల్లా దేవాదుల పూర్తి చేస్తామని మంత్రులు చెప్పారని... ఇప్పటికీ పైసా పని కూడా చేయలేదని నిలదీశారు. పెద్ద పెద్ద డైలాగులు కొట్టిన మంత్రులు ఎక్కడికి పోయారని హరీశ్‌రావు నిలదీశారు.

# రైతు భరోసా పై ప్రకటన చేయాలి



**విజేత కృష్ణ :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి లేదా సంబంధిత మంత్రులు యాసంగి రైతు భరోసా ఇస్తారా లేదా స్పష్టం చేయాలని కృష్ణ మండల సీనియర్ నాయకుడు కె సోమశేకర్ గౌడ్ కోరారు మున్సిపల్ ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత కూడా ప్రభుత్వం రైతు భరోసా ఇవ్వకుండా కాలయాపన చేయడం చూస్తూ ఉంటే ఈ సారి కూడా యాసంగి సీజన్ రైతు భరోసా ఎగ్గొట్టేటట్లు ఉంది అని అనుమానం వ్యక్తం చేశారు. యాసంగి సీజన్ ప్రారంభం అయి రెండు నెలలు పూర్తి అయిన కూడా రైతు భరోసా డబ్బులు ఇవ్వనందుకు రైతులు ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల ద్వారా డబ్బులు తెచ్చి పెట్టుబడులు పెడుతున్నారని తెలిపారు ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం ఖరీఫ్,యాసంగి తో సంబంధం లేకుండా పంటలు సాగు చేసే భూములకు సంవత్సరానికి 12 వేల రైతు భరోసాను సరి అయిన సమయంలో రైతుల ఖాతాలలో జమ చేయాలని డిమాండ్ చేశారు.

## సైన్స్ మ్యూజియం పునరుద్ధరణ పనులు పరిశీలించిన: జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి





**విజేత,కరీంనగర్ ప్రతినిధి:** జిల్లా కేంద్రంలోని పురాతన పాఠశాల పరిధిలోగల జిల్లా సైన్స్, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ మ్యూజియంలో పునరుద్ధరణ పనులను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. అటల్ టింకరింగ్ ల్యాబ్, రోబోటిక్ ల్యాబ్ ఏర్పాటు చేయనున్న గదులను పరిశీలించారు. విద్యార్థులు తయారుచేసిన ఆర్ట్ క్రాఫ్ట్ ప్రదర్శన గురించి పలు సూచనలు ఇచ్చారు. బిర్లా ప్లాంటోరియం నుండి సప్లై చేయబడిన ఇన్ఫినిటీ వెల్ , డిఎన్ఏ మోడల్, బయాలజికల్ మోడల్స్, గ్లోబ్ మోడల్, మ్యాగ్నెటిక్ లైన్స్, వరల్డ్ క్లాక్, సోలార్ పవర్ వంటి ఎగ్జిబిట్ లను పరిశీలించారు. మ్యూజియంలో ఏర్పాటు చేయబోయే ప్రతి ఎగ్జిబిట్ గురించిన పూర్తి సమాచారం ప్రదర్శించాలని అన్నారు. విద్యార్థులు మ్యూజియం ని సందర్శించి విషయ పరిజ్ఞానాన్ని నేర్చుకుని వెళ్లేలా తీర్చిదిద్దాలని సూచించారు. పెండింగ్ పనులను త్వరగా పూర్తిచేసి మ్యూజియంను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తేవాలని సైన్స్ అధికారులను ఆదేశించారు. జిల్లా సైన్స్ అధికారి జయపాల్ రెడ్డి, విద్యాశాఖ కోఆర్డినేటర్ మిల్కూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## గ్రామ సమగ్ర అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకం సర్పంచుల శిక్షణ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే



**విజేత, కరీంనగర్ ప్రతినిధి :** గ్రామం సమగ్ర అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకమని అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ అన్నారు. తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీలోని వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాలలో నూతనంగా ఎన్నికైన సర్పంచులకు ఐదు రోజుల శిక్షణ కార్యక్రమానికి అడిషనల్ కలెక్టర్ హాజరయ్యారు. చొప్పదండి, చిగురుమామిడి, గన్నేరువరం మండలాలకు చెందిన 50 మంది సర్పంచులకు ఇక్కడ ఈనెల 17 నుండి 21వ తేదీ వరకు శిక్షణ ఇస్తున్నారు. శిక్షణ కార్యక్రమానికి హాజరైన అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ. సర్పంచులు పంచాయతీరాజ్ చట్టం పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ప్రభుత్వ పథకాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. గ్రామపంచాయతీ పనుల నిర్వహణ, గ్రామ అభివృద్ధి ప్రణాళికల రూపకల్పన, ప్రభుత్వం అమలు చేస్తున్న కుటుంబ సంక్షేమం, విద్య, ప్రజారోగ్యం, సామాజిక అభివృద్ధి వంటి అంశాలపై ఈ శిక్షణలో అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు. అందువల్ల ప్రతి ఒక్క సర్పంచ్ ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తద్వారా తమ గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతికతను వినియోగించుకోవాలని, సాంకేతిక అంశాల పట్ల కూడా అవగాహన కలిగి ఉండాలని సూచించారు. తద్వారా ప్రజా సౌకర్యాలపై మరింత శ్రద్ధ పెట్టవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్, సర్పంచులు పాల్గొన్నారు.



## సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని మార్చి మొదటి వారం వరకు కొనసాగించాలి

తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ములుగు

జిల్లా కార్యదర్శి ఎండి అంజాద్ పాషా డిమాండ్.



**విజేత ములుగు ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ములుగు మండల కమిటీ సమావేశం మండల ఉపాధ్యక్షుడు బానోతు నారాయణసింగ్ అధ్యక్షతన సమావేశం జరిగింది ములుగు మండల కేంద్రంలో. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి అంజాద్ పాషా హాజరై మాట్లాడుతూ ములుగు జిల్లాలో సుమారు 35 వేల ఎకరాలలో పత్తి పంట సాగు అయిందన్నారు. ప్రతి పంట మార్చి మొదటి వారం వరకు పూర్తిగా చేతికి అచ్చే అవకాశం ఉందన్నారు. కావున ములుగు జిల్లాలో సీసీఐ ప్రతి పంట కొనుగోలు కేంద్రాన్ని మార్చి మొదటి వారం వరకు కొనసాగించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేయడం జరిగింది. సీసీఐ కొనుగోలు కేంద్రం లేనిచో ములుగు జిల్లా రైతాంగం మద్దతు ధర రాక నష్టపోయే అవకాశం ఉందన్నారు. ములుగు జిల్లా అధికారులు చొరవతో సీసీఐ కేంద్రాన్ని మార్చి మొదటి వారం వరకు కొనసాగించాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నాయకులు వాంకుడదు వెంకట్రాం. రమేష్ శ్యాంసుందర్ ఐలయ్య రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# 1018 సంవత్సరాల చరిత్ర గల శివకేశవ ఆలయం









ఆదివారం శంభు స్వామి జాతర

రథోత్సవం

శివకేశవులు ఎదురెదురుగా ఉండడం ఆలయ ప్రత్యేకత

**విజేత చొప్పదండి :** చొప్పదండి మండల కేంద్రంలోని శివకేశవాల యానికి 2026 సంవత్సరం వరకు 1018 ఏళ్ల చరిత్ర ఉంది. చాళుక్యుల కాలం క్రీ.శ.1008లో ఈ ఆలయాన్ని నిర్మించినట్లు ఇక్కడ దొరికిన కల్యాణ్ శాసనాల ఆధారంగా తెలుస్తోంది. కల్యాణి చాళుక్యుల సామ్రాజ్యంలో చొప్పద్యాండిగా విలసిల్లిన ఈ ప్రాంతమే కాలక్ర మేణా చొప్పదండిగా మారింది. విశాలమైన ప్రాకారాల మధ్య పెద్ద పెద్ద శిలలతో నిర్మితమై తూర్పు వైపు ముఖం కలిగి ఉంది. గర్భగృహం, అర్ధమండపం ఒకదానికొకటి ఆను కొని ఉంటాయి. గర్భగుడిపై మెట్లతో కూడిన పిరమిడ్ ఆకారం చాళుక్య కళావైభవాన్ని చాటు తోంది. ఆలయం చుట్టూ రాతితో నిర్మించిన ప్రాకారం మధ్యలో సొరంగ మార్గం ఉండటం మరో ప్రత్యేకత. దేవాలయానికి దక్షిణ ది శ లో జనమేజయుని కాలం నాటి యజ్ఞం గుండం ఉంది. ఇది గతంలో ఆలయ కోనేరుగా ప్రసిద్ధి గాంచింది. క్షేత్రపాలకుడిగా వీరభద్రస్వామి దక్షిణ శివుడు, కేశవస్వామిలు కొలువుదీరారు. ఇతర ప్రాంతాల్లో శివుడికి, విష్ణువుకు ఆలయాలు వేర్వేరుగా ఉంటాయి. కానీ ఇక్కడ మాత్రం శివకేశవుల రూపంలో ఎదురెదురుగా కొలువుదీరారు. ఇసుకతో చేసిన సైకత లింగం, కేశవ స్వామి విగ్రహాలు ఎంతో మహిమాన్వితమైన విగా చెప్పుకొంటారు. మహాశివరాత్రి, వైకుంఠ ఏకాదశి, శ్రావణ, కార్తీక మాసాల్లో, పండుగల సమయాల్లో స్వామివార్లకు ' ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ప్రాంగణం సమీపంలో జ్ఞానసరస్వతి, మానసా దేవి, ఎల్లమ్మ, పెద్దమ్మ, దుర్గమ్మ, సమ్మక్క-సారలమ్మ ఆలయాలు నిర్మించారు. పాల్గుణ మాస శుద్ధపంచమి రోజు ఏటా జాతర. రథోత్సవం కనులపండువగా నిర్వహిస్తారు. వంశ పారంపర్య అర్చక కమిటీ, వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలన్నీ నిర్వహి స్తారు.

# వాస్తవాలకు దగ్గరగా బడ్జెట్ రూపొందించాలి: మాజీ మంత్రి హరీష్ రావు



**విజేత,సిద్దిపేట ప్రతినిధి :** 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని సోనియా, రాహుల్ రాసిచ్చిన బాండ్ పేపర్లు ఏమాయే,800 రోజులైనా ఒక్క హామీకి దిక్కులేదు. గెలిచిన నెలకే వృద్ధులు, బీడీ, చేనేత, గీత కార్మికులకు రూ. 4000 పెన్షన్ అన్నారు. 27 నెలలైనా రాలేదు.ఈ బడ్జెట్‌లో భట్టి నిధులు పెడతారా, లేదా నెలకు రూ. 2500 ఇస్తామని ఆశచూపి మహిళల ఓట్లు దండుకున్నారు. ఒక్కరికైనా రూపాయి ఇచ్చారా, వెంటనే బడ్జెట్‌లో మహిళలకు నిధులు కేటాయించాలి. కేసీఆర్ ఇచ్చిన ఫీజు రీయింబర్స్మెంట్ కూడా ఎగ్గొట్టారు. రాజీవ్ యువ వికాసం అంతా బూటకం. కాంగ్రెస్ తెచ్చిన ఎస్సీ, బీసీ, రైతు డిక్లరేషన్లన్నీ ఉత్త మాటలే. అసెంబ్లీలో మాయ మాటలు మాని.. వాస్తవ బడ్జెట్ ను ప్రవేశపెట్టాలి. సిద్దిపేట పట్టణంలోని 37వ వార్డులో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ. ఈ నెల 26వ తేదీ నుంచి ప్రారంభం కానున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ప్రజలకిచ్చిన హామీలకు నిధులు కేటాయించాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను డిమాండ్ చేశారు.

**హరీష్ రావు కామెంట్స్:**

రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సగం కాలం పూర్తయింది. ఆనాడు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ, రేవంత్ రెడ్డి అందరూ బాండ్ పేపర్ల మీద రాసిచ్చి 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని హామీలు ఇచ్చారు. కానీ, 100 రోజులు కాదు కదా.. 800 రోజులు పూర్తయినా ఇప్పటికీ ఆరు గ్యారెంటీలు అమలవుతున్న దాఖలాలు లేవు.. గత బడ్జెట్‌లో అసెంబ్లీలో గొప్పగా స్పీచులు దంచి, బల్లలు చరిచి చెప్పిన పథకాలు ఏవీ అమలు కాలేదు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఇప్పటికీ కూలీలకు డబ్బులు అందలేదు, పంటల బీమా రాలేదు. యువత కోసం ప్రవేశపెడతామన్న రాజీవ్ యువ వికాసం అమలు కాలేదు. ఏ ఒక్క యువతీయువకుడికి ఒక్క రూపాయి కూడా సహాయం చేయలేదు. బడ్జెట్‌లో చెప్పిన మాటలకు కూడా విలువ లేకుండా చేశారు. కనీసం ఈ బడ్జెట్‌నైనా వాస్తవాల ఆధారంగా, వాస్తవికతకు దగ్గరగా రూపొందించాలి. రూ. 4000 పెన్షన్, మహిళలకు నెలకు రూ. 2500 ఇచ్చే హామీలను అమలు చేసేలా ఈ బడ్జెట్‌లో నిధులు పొందుపరచాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాను.

# వ్యవసాయ రంగం పెట్టుబడి దేశాల విధానాలు

డిజె ఎఫ్ డబ్ల్యూ, నేషనల్ వైస్ ప్రెసిడెంట్

డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు



**విజేత,హైదరాబాద్ ప్రతినిధి :** డిజె ఎఫ్ డబ్ల్యూ, నేషనల్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు మాట్లాడుతూ ప్రపంచ ఆర్థిక వ్యవస్థ రెండు విభిన్న దారుల్లో పయనిస్తోంది. ఒకటి స్వేచ్ఛా మార్కెట్ ఆధారిత పెట్టుబడిదారి విధానం, మరొకటి ప్రభుత్వ నియంత్రణలో నడిచే సోషలిస్టు విధానం. పెట్టుబడిదారి దేశాల్లో వ్యవసాయం ప్రధానంగా ప్రయివేటు యాజమాన్యంపై ఆధారపడి, మార్కెట్‌లో డిమాండ్, సప్లయ్ ప్రకారం ధరలు నిర్ణయించబడతాయి. సోషలిస్టు దేశాల్లో వ్యవసాయం ప్రభుత్వ నియంత్రణ లో లేదా సమూహ యాజమాన్యంలో నడుస్తుంది. ధరలు, ఉత్పత్తి లక్ష్యాలు ప్రభుత్వ ప్రణాళికల ప్రకారం నిర్ణయించబడతాయి. రైతులకు కనీస మద్దతు ధరలు, సబ్సిడీలు, రాష్ట్ర కొనుగోలు విధానం ఉంటాయి. లాభాల కంటే ఆహార భద్రత, సమాన పంపిణీకి ఎక్కువ ప్రాధాన్యం ఇస్తారు. అమెరికా వాణిజ్య సుంకాలు భారత వ్యవసాయంపై ప్రభావం చూపుతున్న నేపథ్యంలో, పెట్టుబడిదారి దేశాలు, సోషలిస్టు దేశాల మధ్య తేడాలు గమనించాలి.. వ్యవసాయ రంగంలో అగ్రగామిగా ఉన్న అమెరికాను పరిశీలిస్తే దేశం మొత్తం 2017లో 39కోట్ల ఎకరాల పంట భూమి, 65.9 కోట్ల ఎకరాల పచ్చిక బయళ్లు ఉన్నాయి. 2024లో రైతుల సంఖ్య 11శాతం మంది రైతులు మాత్రమే ఉన్నారు. సగటున ఒక్కో కుటుంబానికి 466 ఎకరాల భూమి వున్నది. మొత్తం జనాభాలో రెండు శాతం లోపు కుటుంబాలకే భూములున్నాయి. 2015 నుండి 2024 మధ్య ఎనిమిది శాతం రైతులు తగ్గారు. 95 శాతం మంది రైతుల కుటుంబమే సాగుచేస్తుంది. ఐదు శాతం పెద్ద రైతుల వద్ద పది లక్షల డాలర్లు అంతకు ఎక్కువ ఆదాయం కలిగివున్నవారు. చిన్న రైతుల ఆదాయం 3.50 లక్షల డాలర్లు. వీరు 85 శాతం మంది. సగటు వయస్సు 58 సంవత్సరాలు ఉండగా 66 సంవత్సరాల వరకు వ్యవసాయం చేస్తారు. కొత్త రైతులు భూములు కొనుగోలు చేసి, పదేళ్లుగా ఉత్పత్తి చేస్తున్నారు. వీరి సగటు వయస్సు 47 సంవత్సరాలుగా ఉన్నది. జి-7 దేశాలు మొదలుకుని అభివృద్ధి చెందుతున్న దేశాలలోని పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థలో ఇంచుమించుగా భూములు ప్రయివేటు ఆస్తులుగానే ఉన్నాయి. అందువల్ల, ధనిక, పేదల మధ్య తారతమ్యం పెరిగి నిరుద్యోగం అనివార్యమైంది. నేటి సామ్రాజ్యవాదం, పెట్టుబడిదారీ విధానం దశాబ్దాలు గడిచినా ఈ విధానాన్ని కాపాడుకుంటారు. అన్ని పెట్టుబడిదారీ దేశాలలో పెద్దఎత్తున రాయితీలు, సబ్సిడీలు ఇచ్చినప్పటికీ వ్యవసాయ రంగంలో రైతుల సంఖ్య పెరగడం లేదు. నిరుద్యోగిత, ప్రజల మధ్యన తారతమ్యత పెరుగుతూనే ఉన్నది. దేశంలో 76 లక్షల మంది 4.4 శాతం 16-24 శాతం మంది నిరుద్యోగులుగా వున్నారు. కోవిడ్ కాలంలో 14.7 శాతం నిరుద్యోగం పెరిగింది. తిరిగి 2025లో 4.4 శాతానికి తగ్గింది. ఆత్మహత్యలతోపాటు అవిద్య, అనారోగ్యం కవళ పిల్లలుగా రైతుల వెంటపడుతున్నాయి. వీటికి కూడా పాలక వర్గాలు కార్పొరేటీకరణ విధానం ముందుకు తెచ్చి లాభాలు సంపాదించుకుంటున్నారు.

**సోషలిస్టు ఆర్థిక వ్యవస్థలో భూవిధానం**

ప్రస్తుతం ప్రపంచంలో చైనా, వియత్నాం, క్యూబా,ఉత్తర కొరియా, లావోస్ సోషలిస్టు విధానం కొనసాగిస్తున్నాయి. వీటి జనాభా 160 కోట్లు, కాగా, జి-7 దేశాల 75 కోట్లు మాత్రమే. మిగిలిన మూడవ ప్రపంచ దేశాలలో 612 కోట్ల వరకు ఉన్నారు. కానీ, ఈ జనాభాలో 160 కోట్ల జనాభా ప్రత్యేక లక్షణాలతో సుఖ జీవనం సాగిస్తున్నారు. ఈ దేశాలలో వ్యవసాయ కార్మికులు, భూమి లేనివారు, పేదలు, భూస్వాముల లాంటి వర్గాలు లేవు. మొత్తం భూమి ప్రభుత్వ యాజమాన్యం పరిధిలో, సమిష్టిగా ఉంటుంది. పట్టణ భూములపై రాష్ట్ర ప్రభుత్వం, గ్రామీణ భూములపై సమిష్టి సంస్థలకు అధికారం ఉంటుంది. భూమి వినియోగ విలువ మాత్రమే వ్యక్తులు, సం స్థలు పరిమిత కాలం వరకే పొందగలరు. దీన్ని చట్టం ద్వారా క్రమబద్ధీకరణ చేస్తారు. ద్వంద్వ యాజమాన్య వ్యవస్థ: పట్టణంలో రాష్ట్రం, గ్రామాలలో సమిష్టి వ్యవసాయం బాధ్యులుగా ఉంటారు.. భూ వినియోగ హక్కులు: భూమి నేరుగా కొనలేరు. ప్రభుత్వంతో ఒప్పందం చేసుకొని దీర్ఘకాలం వరకు కౌలుకు తీసుకోవచ్చు. నిర్బంధ భూ వినియోగం: ఆహార భద్రత కోసం చైనాలో 30 కోట్ల ఎకరాలు రిజర్వు చేశారు. దీనిని రెడ్ లైన్‌గా నిర్ణయించారు. ఏ పరిస్థితులలోనూ ఇతర అవసరాలకు మార్చరాదని కఠినమైన నిబంధనలు నిర్ణయించారు. ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి: భూ వినియోగం, పర్యావరణ పరిరక్షణ కోసం పేసియల్ ప్లానింగ్ ద్వారా భూమిని వ్యవసాయానికి, అడవికి, పట్టణాలకు కేటాయిస్తారు. భూమి రకాలు: ప్రధానంగా అడవులు, గడ్డి భూములు, సాగు భూములు, పట్టణ నిర్మాణిత భూములున్నాయి. పట్టణీకరణ వేగవంతంగా పెరుగుతుంది. వ్యవసాయ భూములను పారిశ్రామిక భూములుగా మార్చడానికి కఠిన నిబంధనలుంటాయి. పర్యావరణానికి ప్రాధాన్యతనిస్తూ భూ వినియోగ విధానాలు అవలంభిస్తున్నారు. చైనాలోనే కాక, వియత్నాం, క్యూబా, ఉత్తర కొరియా, లావోస్‌లలో కూడా ఆదే విధానాలు అమలు చేస్తున్నారు. భూములపై ప్రభుత్వానికి తప్ప ఎవరికి ఎలాంటి హక్కులుండవు. సాగులో ఉన్నవారికి వినియోగపు హక్కులు ఉంటాయి. భూమి సాగుచేయని వారికి ఇతర ఉపాధి సౌకర్యాలు విధిగా కల్పిస్తారు. వ్యవసాయ ఉత్పత్తిని దేశ అవసరాలకు అనుగుణంగా ఉత్పత్తి చేస్తారు. గతంలో క్యూబాలో చెరకు మాత్రమే పండించి పంచదారను వంద కిలోలు రష్యాకు ఎగుమతి చేస్తే రెండువందల కిలోల గోదుమలు దిగుమతి చేసుకునేవారు. ఆ విధంగా రష్యా ఆధారంగా వారి ఆహార సమస్య పరిష్కారం చేసుకున్నారు. కానీ, అమెరికా ఆంక్షల వల్ల ఎగుమతి, దిగుమతులకు ఆంక్షలు పెట్టడంతో చెరుకును తగ్గించి తమ సొంత భూముల్లో క్యూబా రైతులు నేడు తమ అవసరాల మేరకు ఆహారధాన్యాల ఉత్పత్తికి మారారు. సామ్రాజ్యవాద దేశాలు ఎన్ని ఇబ్బందులు కల్పించినా, సోషలిస్టు ఆర్థిక వ్యవస్థకు దెబ్బ తగలకుండా గత డెబ్బయి ఏళ్లుగా ఇదే విధానాలు కొనసాగిస్తున్నారు.. మారిన పరిస్థితుల్లో సోషలిస్టు ఆర్థిక విధానాలు అన్ని దేశాల్లో అమలు చేయాల్సిన అవసరం ఉంది. దాని కోసం పోరాడాల్సిన బాధ్యత మనందరిది.. డిజె ఎఫ్ డబ్ల్యూ, నేషనల్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ వడ్డేపల్లి హనుమంతు తెలిపారు.

## నిరుపేదలకు నివాసం కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

మొగుళ్ళపల్లి మండల కాంగ్రెస్ పార్టీ యూత్

అధ్యక్షులు మరియు ఉప సర్పంచ్ నిలరాజు కురుమ..



**విజేత:జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి :** జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం ముల్కలపల్లి గ్రామానికి చెందిన ఓన పాకల రోజా-బద్రీనాథ్ గ్రామ మొదటి ఇందిరమ్మ ఇల్లు నూతన గృహప్రవేశా మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి వారికి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు మరియు ముల్కల పల్లి గ్రామ ఉపసర్పంచ్ నిలరాజు కురుమ. వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంచేపడుతున్న అభివృద్ధి పనుల గురించి వివరిస్తు మరియు నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు నివాసం కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పలు శుభకార్యాలకు హాజరై ఆశీర్వదించిన ఎమ్మెల్యే జీఎస్సార్...





**విజేత:జయ శంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం జూకల్ గ్రామానికి చెందిన తాత సతీష్ కూతురి నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ వేడుకకు, చిట్యాల మండలం కేంద్రమునకు చెందిన చింతల రమేష్ కూతురు వివాహ వేడుకలకు హాజరై చిన్నారిని మరియు నూతన వధూవరులను ఆశీర్వదించిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట యువతకు ఉచిత ఆన్‌లైన్ కోచింగ్ అందించే లక్ష్యంతో హరీష్ అన్న ఉద్యోగ యాప్ ప్రారంభం

**విజేత,సిద్దిపేట ప్రతినిధి:** మెడికల్ పారామెడికల్ కాలేజీలు, ఐటీ టవర్‌తో సిద్దిపేటను అతిపెద్ద ఎడ్యుకేషనల్ హబ్‌గా మార్చుకున్నాం. యువత కేవలం ఉద్యోగాలు చేసేవారిగానే కాకుండా నలుగురికి ఉద్యోగాలిచ్చే స్థాయికి ఎదగాలి. సెల్ ఫోన్లు, ఇతర వ్యసనాలకు బానిస కాకుండా కష్టపడి చదివితే జీవితాంతం సుఖపడతారు. పట్టుదల ఉంటే పేదరికం అడ్డుకాదని..టైలర్, ఆటో డ్రైవర్ల పిల్లలు డాక్టర్లై నిరూపించారు. హైదరాబాద్ వెళ్లి వేలు ఖర్చుపెట్టే బదులు..ఈ ఉచిత యాప్‌ను వాడుకుంటే మీ జీవితాలకు ఇదే గేమ్ చేంజర్, సిద్దిపేట యువతీయువకుల కోసం ఉచిత ఆన్ లైన్ క్లాస్ హరీష్ అన్న ఉద్యోగ యాప్ ను ప్రారంభించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు

**ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ.**

ఏ ఆప్ వెతికిన కూడా ముందు ఫ్రీ అంటారు తర్వాత 500 కట్టమంటారని విద్యార్థులు చెప్పారు. ఈ ఉద్యోగ యాప్ మేము సీరియస్ గా యూస్ చేసుకొని ఆత్మవిశ్వాసం పొందుతామని విద్యార్థులు చెప్పిన మాటలు మంచి సంతోషాన్ని కలిగించాయి. ఏ పని చేసినా దాంట్లో మంచి ఫలితాలు వచ్చినప్పుడే సంతృప్తి కలుగుతుంది. ఈ యాప్ ని ప్రారంభిస్తున్న ప్రభుత్వ డిగ్రీ కాలేజీకి చరిత్ర ఉంది. ఇక్కడ కేసీఆర్ చదువుకున్నారు. ఒక రాష్ట్రాన్ని సాధించిన నాయకున్ని అందించిన కాలేజ్. ఈ రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రి అందించిన కాలేజ్ ఇది. నాక్ లో సిద్దిపేట డిగ్రీ కాలేజీకి ఏ గ్రేడ్ రావడానికి సిబ్బంది, ప్రిన్సిపల్ చాలా కృషి చేశారు. ఈ కాలేజీ అభివృద్ధికి నందిని సిద్ధారెడ్డి, చుక్కా రామయ్య లాంటి వారు పని చేశారు. సిద్దిపేట డిగ్రీ కాలేజ్ కి తనకున్న అనుబంధాన్ని ఈమధ్య చుక్కారామయ్య కలిసినప్పుడు గుర్తు చేశారు. డిగ్రీ ఫైనల్ ఇయర్ విద్యార్థులు 95% జాబ్ చేస్తామని 5% మాత్రమే వ్యాపారం చేస్తామని చేతులు ఎత్తారు. అదే గుజరాత్ లాంటి రాష్ట్రంలో వ్యాపారం చేయడానికి 95% ముందుంటారు. ఇంటర్న్ షిప్ కి ఆదరణ పెరిగింది. ఉద్యోగం చేస్తాను కాదు ఉద్యోగం ఇస్తాను అనే ఆలోచనతో మీరందరూ ముందుకు వెళ్లాలి. సిద్దిపేట అన్ని రంగాల్లో ముందుండాలని నాలుగు పాలిటెక్నిక్ కాలేజీలు, ఒక గవర్నమెంట్ ఐటిఐ, మెడికల్ కాలేజ్ తెచ్చాను. మెడికల్ కాలేజ్ సిద్దిపేటకు రావాలనేది ఒక కల. అలాంటి కలను మనం నెరవేర్చుకున్నాం. రెండు మెడికల్ కాలేజీలు, రెండు నర్సింగ్ కాలేజీలు, రెండు పారామెడికల్ కాలేజీలు, బీఫార్మసీ కాలేజ్, బిఎస్సి అగ్రికల్చర్ కాలేజ్ ఇలా అన్ని విద్యాలయాలు సిద్దిపేటలో ఉన్నాయి. విద్యాపరంగా





చాలా అభివృద్ధి చెందాం. ఇంకా అభివృద్ధి చెందుతాం. అది నా బాధ్యత. నాట్ ఇన్స్టిట్యూట్ సెట్విన్ ఇన్స్టిట్యూట్ ని కూడా సిద్దిపేటలో పెట్టా. సిద్దిపేటలో ఐటీ టవర్ ని కూడా తెచ్చి ఇక్కడి యువతకు ఇక్కడే ఉద్యోగాలు కల్పిస్తున్నాం. సిద్దిపేట ఐటి టవర్ లో ఇంకా కొత్త కంపెనీలు కూడా వస్తున్నాయి. ఇక్కడి యువతకు మరిన్ని అవకాశాలు దక్కుతాయి ఎక్కువ మంది యువతులే ఉద్యోగం చేయడం సంతోషం కలిగించిన విషయం. సిద్దిపేట ఒక ఎడ్యుకేషనల్ హబ్. రిజర్వాయర్లకు కూడా సిద్దిపేటనే హబ్. ఆలయాలకు కూడా సిద్దిపేట నిలయం.. పెద్ద పెద్ద నగరాలకు కూడా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లేదు కానీ మన సిద్దిపేటకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఉంది. సిద్దిపేట అంటే ఒకప్పుడు పందులకు ఫేమస్. సిద్దిపేట అంటే ఒక మోడల్ టౌన్ గా డెవలప్ చేసుకున్నాం. రైతుల కోసం గోదావరి నీళ్లు తెస్తే సిద్దిపేటలో లక్ష ఎకరాల్లో పంట పండుతున్నది. యువత గంజాయికి డ్రగ్స్ కి బానిస అవుతున్నారు. సోషల్ మీడియాకు, మొబైల్ ఫోన్స్ కు అడిక్ట్ అవుతున్నారు. కొన్ని దేశాల్లో ఒక వయసు వచ్చేవరకు ఫోన్లు నిషేధించారు. చిన్న పిల్లలు అన్నం తినాలంటే కూడా మొబైల్ ఫోన్ ఇచ్చే పరిస్థితి మన దగ్గర ఉంది. మొబైల్ కి మనం బానిస కాకుండా మొబైల్ ని సక్రమంగా యూస్ చేసుకొని మనం పైకి రావాలి. ఈ ఒక్క సంవత్సరం కష్టపడి చదివి మీరు ఉద్యోగం కొడితే మీ జీవితమే మారిపోతుంది. సంవత్సరం కష్టపడి జీవితాంతం సుఖపడదామా ఈ యొక్క సంవత్సరం ఎంజాయ్ చేసే జీవితాంతం కష్టపడదామా మీరే నిర్ణయించుకోండి. నేను పేదవాడిని ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న అని నిన్ను నువ్వు తక్కువ చేసుకోకు. పోటీ ప్రపంచంతో పోటీపడు. నీకు నువ్వే పోటీ. సిద్దిపేటలో రామచంద్రమని ఒక టేలర్. నలుగురు ఆడబిడ్డలు అతనికి. నలుగురు పిల్లలు గవర్నమెంట్ స్కూల్లో చదువుకొని మెడికల్ సీట్ కొట్టి డాక్టర్ చదువుతున్నారు. ఇద్దరు పిల్లల్ని చదివిస్తున్న. ఇంకో ఇద్దరు పిల్లల్ని డాక్టర్ చదివించడానికి శక్తి లేదని రామచంద్ర వచ్చినప్పుడు ఆ పిల్లల్ని చదివించే బాధ్యత నేను తీసుకున్నాను. కావాల్సిందల్లా పట్టుదల. డెడికేషన్ ఉంటే ఎంతటిదాన్నైనా సాధించవచ్చు. జహీరాబాద్ మైనార్టీ రెసిడెన్షియల్ గురుకులాలను ప్రారంభించడానికి నేను వెళ్ళినప్పుడు అందులో ఒక అమ్మాయి డాక్టర్ అవుతానని చెప్పింది.అమ్మాయి డాక్టర్ అయ్యి చూపించింది. జహీరాబాద్ లో ఆటో డ్రైవర్ కూతురు గవర్నమెంట్ పాఠశాలలో చదువుకొని ఎంబిబిఎస్ సీట్ సాధించింది. పట్టుదల ఉండాలి కానీ ఏదైనా సాధించవచ్చు. యాప్ తప్పకుండా మీకు ఉపయోగపడుతుంది. 10 ఏళ్ల నుంచి చదివినా గవర్నమెంట్ ఉద్యోగం రాలేదని కొంత మంది ఆత్మ విశ్వాసం కోల్పోతారు. ఎన్ని సంవత్సరాలు చదివామని కాదు సరైన ప్రణాళికతో చదివామా అనేది ముఖ్యం. ఈ యాప్ మీ జీవితాన్ని మారుస్తుంది. ఇది గేమ్ చేంజర్.. హైదరాబాద్ కెళ్ళి కోచింగ్ చేసే దానికంటే యాప్ ద్వారా మీరు లాభం పొందుతారు. మీ డెడికేషన్ కు మీ పట్టుదలకు స్కై ఇస్ ద లిమిట్. కొత్త ఆలోచనలతో ముందుకు రండి. మీతో పాటు నలుగురికి దారి చూపించండి. ఈ యాప్ ని మీరందరూ సద్వినియోగం చేసుకొని జీవితంలో పైకి రావాలని గవర్నమెంట్ ఉద్యోగాలు కూడా సాధించాలని మనసారా కోరుకుంటున్నాను.

## ఆరెగూడ నుంచి తిరుమలకు పాదయాత్ర



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కాగజ్ నగర్ మండలం ఆరెగూడ గ్రామానికి చెందిన సద్గరి లక్ష్మణ్ భక్తి భావంతో తిరుమల తిరుపతి వరకు పాదయాత్ర ప్రారంభించారు. కుటుంబ సభ్యులు, గ్రామస్థుల ఆశీర్వాదాలతో బయలుదేరిన ఆయన ప్రత్యేక ప్రార్థనలు చేస్తూ శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకోవాలని సంకల్పించారు. గ్రామంలో ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా వీడ్కోలు పలికారు. భక్తి, ఆత్మవిశ్వాసానికి ఇది నిదర్శనమని స్థానికులు అభిప్రాయపడ్డారు.

## గరుడాచలం సేవలు మరువలేనివి ఎమ్మెల్యే హరీష్ బాబు



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ సభ్యులు వనవాసి కళ్యాణ పరిషత్ నాయకులు వాడపల్లి గరుడాచలం సేవలు మరువలేనివని ఎమ్మెల్యే హరీశ్ బాబు అన్నారు. ఆయన మృతి ఆర్ఎస్ఎస్ వనవాసి కళ్యాణ పరిషత్కు తీరని లోటు అన్నారు. హిందూ సమాజాన్ని జాగ్రత్తపరచడంలో ఆదివాసి గిరిజన జీవితాల్లో వెలుగులు తీసుకురావడంలో గరుడాచలం లేని లోటు తీర్చలేనిదన్నారు. ఈ సందర్భంగా ఆయన పార్థివ దేహానికి నివాళి అర్పించి కుటుంబ సభ్యులకు మనో ధైర్యం ఇచ్చారు.

## జిల్లా గెజిటెడ్ ఆఫీసర్ల గృహనిర్మాణ సొసైటీ కి భూమిని కేటాయించాలి

### ఇళ్ల స్థలాల కోసం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి కి వినతి పత్రం.



**విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డిని రంగారెడ్డి తెలంగాణా గెజిటెడ్ అధికారుల సంఘం కలిసి ఇళ్ల స్థలాల కోసం వినతి పత్రం అందజేశారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా తెలంగాణా గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు డాక్టర్ రామారావు, కార్యదర్శి శ్రీనేష్ కుమార్ నోరి వారి సంఘం సభ్యులతో కలిసి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని ఆయన నివాసంలో కలిసి రంగారెడ్డి జిల్లా టీజీఓల డైరీ–2026, క్యాలెండర్ ను అందచేశారు. అనంతరం రంగారెడ్డి జిల్లా గెజిటెడ్ ఆఫీసర్లకు ఇంటి స్థలాల కోసం రంగారెడ్డి జిల్లా గెజిటెడ్ ఆఫీసర్ల పరస్పర సహకార గృహనిర్మాణ సొసైటీ కి భూమిని కేటాయించాలని ఎమ్మెల్యేని అభ్యర్థించారు. ఉద్యోగులకు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని వీలైనంత త్వరగా పరిష్కరించడానికి ఏర్పాట్లు చేయాలని నివేదించారు. ఈ సమావేశంలో శాంతిశ్రీ, సైదమ్మ, జ్యోత్స్న, రాణి, పావని, మసూద్ అలీ, ఇంద్రసేనారెడ్డి, డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ అజయ్ వీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ అండ్ బి రోడ్డు కిరువైపులా చెట్లను నరికివేత ఎటువంటి చర్యలు తీసుకోని ఫారెస్ట్ అధికారులు



**విజేత ముదిగొండ :** ముదిగొండ మండలం వల్లాపురం గ్రామంలో ఆర్ అండ్ బి రోడ్డుకు ఇరువైపులా ఉన్న వేప చెట్లను నరికి అమ్ముకుంటున్న వ్యక్తిపై ఎటువంటి చర్యలు తీసుకొని ఫారెస్ట్ అధికారులు. గ్రామంలో కొంతకాలంగా చెట్లని నరికి అమ్ముకుంటున్న వ్యక్తులపై గ్రామానికి సంబంధించిన కొంతమంది పెద్దలు వివిధ పార్టీ నాయకులు చెట్లను అమ్ముకుంటున్న వ్యక్తులపై ఫారెస్ట్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ చెట్ల నరికివేత ఆగడం లేదు.సదరు చెట్లను అమ్ముకునే వ్యక్తి ఫారెస్ట్ అధికారుల అండదండలతో అమ్ముకుంటున్నాడని గ్రామంలో గుసగుసలు.ఫారెస్ట్ అధికారులు ఇది ఏమంత విషయమని దీనిని నీరుగారుస్తున్నారని గ్రామ ప్రజల్లో చర్చ ఫారెస్ట్ అధికారుల పాత్ర లేకుండా యదేచ్చగా వల్లపురం నుండి ముత్తారం వెళ్ళు ఆర్ అండ్ బి రోడ్డు పక్కన ఉన్న పెద్ద వేప చెట్టుని నరికి అమ్ముకున్నప్పటికిని ఫారెస్ట్ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకొనకపోవడం ఆలోచింపదగ్గ విషయం అధికారులకు చెట్ట నరికివేత కార్యక్రమం అంత చిన్న విషయం గా కనబడడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది . వారి ప్రోత్సాలంతోనే ఇదంతా జరుగుతుందని గ్రామంలో వినికిడి ఇకనైనా చిత్తశుద్ధి కలిగిన ఫారెస్ట్ అధికారులు చెట్ల నరికివేతకు కారకుడైన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకొని వృక్షాలను రక్షించి తద్వారా జీవ కారుణ్యాన్ని కాపాడవలసిందిగా గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు.

## దామర్ చెడ్ గ్రామలో ఉచిత పశు వైద్య శిబిరం

### రైతులు పాడి పశువుల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని

### గ్రామ సర్పంచ్ భారతి శ్రీనివాసరెడ్డి విఎల్ ఓ విలాసని







**విజేత తాండూరు :** బషీరాబాద్ మండలం దామర్ చెడ్ గ్రామంలో శుక్రవారం ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు ఈ శిబిరంలో గ్రామానికి చెందిన పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన ఉచిత మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంలో దామర్ చెడ్ గ్రామ సర్పంచ్ భారతి శ్రీనివాసరెడ్డి విఎల్వో విల్లాసాని మాట్లాడుతూ గ్రామంలోని పశువులు ఆరోగ్యం కాపాడటం రైతుల ఆర్థిక స్థిరత్వానికి ఎంతో ముఖ్యమని తెలిపారు ప్రభుత్వం అందిస్తున్న పశువైద్య సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పాడి పశువుల పట్ల రైతులు పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.లేగ దూడలకు నట్టల మందులు వేయాలని అన్నారు. ఇట్టి శిబిరంలో పశువైద్య సిబ్బంది పశువులకు టీకలు వేయడంతో పాటు ఆరోగ్య సూచనలు తెలపడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంలో గ్రామ సర్పంచ్ ఉపసర్పంచ్ కు శాల్వాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ రవి, జె వివో భీంరెడ్డి,గోపాలమిత్ర సూపర్వైజర్ కేశవులు, గోపాలమిత్ర ఏం బసప్ప, సదానందం ,ఓ ఎస్ రవి, గ్రామ రైతులు గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## రహదారుల,భవనముల శాఖ ఉద్యోగుల టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరణ




**విజేత ఖమ్మం :-** ఖమ్మం నగరంలోని టీఎన్జీవో భవన్ నందు తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ ఆఫీసర్ (టీఎన్జీవోస్) యూనియన్ ఆర్ అండ్ బి ఉద్యోగుల ఫోరం 20 26 నూతన సంవత్సర టేబుల్ క్యాలెండర్ ను ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ అధ్యక్ష కార్యదర్శులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కొణిదెన శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోస్ సెంట్రల్ కార్యదర్శి జడ్ ఎస్ జైపాల్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కే దుర్గాప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు యర్రా.రమేష్, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు లలిత కుమారి, పోరం అధ్యక్షులు ఆర్ సూర్యనారాయణ కార్యదర్శి జి నరసింహారావు అసోసియేట్ అధ్యక్షులు, ఎం.డి . ఖాజా మియా, కోశాధికారి వి .ప్రకాష్, సిహెచ్ ఈశ్వర్, శ్రావణ్ కుమార్, నరసింహారావు, పెద్ద బోయిన నాగరాజు, షేక్. మహమూద్,శివ అరుణ్ కుమార్ ,శివకృష్ణ నాయక్, బి .రవీందర్, బి. కిషోర్ చంద్, పి. యుగంధర్, శ్వేత, శ్రీలత, కె.రామకృష్ణ, ఏ . ప్రవీణ్ , షేక్.రబ్బాని, కె.శ్రీను ,భాను, వంశీ ,మురళి ,తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పీఎంశ్రీ స్కూళ్లలో అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

### ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్



**విజేత, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** జిల్లాలో పీఎంశ్రీ కింద ఎంపిక అయిన స్కూళ్లలో మొదలు పెట్టిన అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. పీఎంశ్రీ కింద ఎంపిక అయిన విద్యాలయాల్లో చేపట్టిన అభివృద్ధి పనులపై జిల్లా సమీకృత కార్యాలయంలో శుక్రవారం జిల్లా విద్యాధికారి, టీజీఈడబ్ల్యూఐడీసీ అధికారులతో ఇంచార్జి కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. పీఎంశ్రీ కింద జిల్లాలో మొత్తం 16 విద్యాలయాలు ఎంపిక అయ్యాయని, వాటిలో అదనపు తరగతి గదులు, కంప్యూటర్ ల్యాబ్ లు, సైన్స్ ల్యాబ్ లు లైబ్రరీలు, వర్షం నీరు ఇంకుడు గుంతలు ఇతర నిర్మాణాలు ఉన్నాయని ఇంచార్జి కలెక్టర్ దృష్టికి అధికారులు తీసుకువెళ్ళారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. పీఎంశ్రీ కింద ఎంపికైన విద్యాలయాల్లో ఒక ప్రణాళిక ప్రకారం అభివృద్ధి పనులు పూర్తి చేయాలని, విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఆయా స్కూళ్లలో పనులను జిల్లా విద్యాధికారి పరిశీలించాలని ఆదేశించారు. కస్తూర్భాగాంధీ బాలిక విద్యాలయాల్లో చేపట్టిన పనులను పూర్తి చేయాలని సూచించారు. సమీక్షలో జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, టీజీఈడబ్ల్యూఐడీసీ డీఈ సత్యనారాయణ రావు, ఏఈలు నాగరాజు, అశోక్ కుమార్, అధికారులు తదితరులు ఉన్నారు.

## మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎగ్జామ్ ప్యాడ్స్ అందజేత




**విజేత గజ్వేల్:** సిద్దిపేట జిల్లా కుకునూరు పల్లి మండల కేంద్రంలో మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుకునూరు పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న వందమంది విద్యార్థులకు ఎగ్జామ్స్ ప్యాడ్స్ పంపిణీ చేశారు. మైత్రి ఫౌండేషన్ అధ్యక్షులు రిప్పల స్వామి సభ్యులు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల సమయంలో ఉపయోగపడడం కోసం సాక్షి దినపత్రికలో వచ్చినటువంటి మోడల్ పేపర్లను పదవ తరగతి విద్యార్థులకు ఉపయోగపడుతుందని గతంలో కొన్ని సాక్షి పేపర్లను పాఠశాలకు అందజేయడం జరిగింది అన్నారు. అదేవిధంగా శుక్రవారం రోజు 100 ఎగ్జామ్ ప్యాడ్లను అందించడం జరిగింది అని ఈ సంవత్సరం టాప్ స్కోర్ చేసిన ముగ్గురు విద్యార్థులకు ప్రథమ స్థానం ద్వితీయ స్థానం తృతీయ స్థానం లో వచ్చిన విద్యార్థులకు మంచి బహుమతులు అందజేస్తామని తెలియజేశారు. మైత్రి ఫౌండేషన్ ఎప్పటికీ పేద విద్యార్థుల చదువుల కొరకు మైత్రి ఫౌండేషన్ సభ్యులు అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమని ఉదేశించి ఎంఈఓ సత్తయ్య మాట్లాడుతూ 2006 సంవత్సర పూర్వ విద్యార్థులు మైత్రి ఫౌండేషన్ స్థాపించి విద్యార్థులకు ఇలా సహాయం చేయడం చాలా సంతోషం గా ఉందని మైత్రి ఫౌండేషన్ సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, మైత్రి ఫౌండేషన్ సభ్యులు డాక్టర్ శివకుమార్,మహేందర్,కిషన్,నాగరాజు,కిరణకుమార్ రెడ్డి,రాజు,మల్లేష్ గౌడ్ , భూపాల్,ప్రసాద్ విద్యార్థులు పాల్గొన్నారు.

## పోచమ్మ ఆలయ పునర్నిర్మాణానికి భూమి పూజ



**విజేత గజ్వేల్:** సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం లోని పలుగు గడ్డ గ్రామం లో గ్రామ సర్పంచ్ నర్ర కనకయ్య,గ్రామ ముదిరాజ్ కులస్తుల ఆధ్వర్యంలో గ్రామ దేవత పోచమ్మ తల్లి ఆలయా నూతన నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామస్థుల సహకారంతో పోచమ్మ ఆలయాన్ని నిర్మించుకోవడం సంతోష దాయకమని అన్నారు. ఎన్నికల సమయంలో గ్రామ సర్పంచ్ నర్ర కనకయ్య ఇచ్చిన హామీ మేరకు నూతన బావి బోరు వేసి తవ్వించారు.అంతకు ముందు బోరు బావి నీ కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్ద మనిషి నర్ర ఇస్తారీ ఉప పెద్ద మనిషి రామచంద్రం,గ్రామ ముదిరాజ్ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన పురపాలక చైర్మన్ దంపతులను సన్మానించిన ట్రస్మా కార్యవర్గ నాయకులు



**విజేత మామడ:** నిర్మల్ పట్టణ నూతన మున్సిపల్ చైర్మన్ అప్పాల కావ్య, వైస్ చైర్మన్ గణేష్ చక్రవర్తి దంపతులను ట్రస్మా నాయకులు శుక్రవారం రోజున మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందించి అభినందనలు తెలియజేశారు.భవిష్యత్తులో వారు మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ సన్మాన కార్యక్రమం లో ట్రస్మా జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్, అయ్యన్నగారి శ్రీధర్, ఈసీ మెంబర్ షబ్బీర్ అహ్మద్, ఉపాధ్యక్షుడు ముజీబ్, కార్యదర్శి శ్యామ్ ప్రకాష్, సభ్యులు జీషన్, శివ, కడ్తల్ సర్పంచ్ గుర్రం రాము, వార్డు సభ్యుడు భీమన్న తదితరులు ఉన్నారు.

## గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**విజేత: జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే పనులకు భూసేకరణపై రెవెన్యూ, గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఈ ప్రాజెక్టు ద్వారా జిల్లాకు రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు పారిశ్రామిక అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. భూసేకరణ ప్రక్రియలో ఎటువంటి ఆలస్యం లేకుండా, భూ యజమానులకు చట్టబద్ధంగా పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రెవెన్యూ, నేషనల్ హైవే, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి నిర్దేశిత గడువులోపు భూసేకరణ పూర్తి చేయాలని ఆదేశించారు. భూ యజమానులతో చర్చలు జరిపి వారి సందేహాలను నివృత్తి చేయాలని, పారదర్శకంగా ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు. ప్రాజెక్టు అమలులో ప్రజల సహకారం కీలకమని, అధికారులు ప్రజలతో సానుకూలంగా వ్యవహరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డిఓ హరికృష్ణ, గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే పిఓ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర బ్రహ్మోత్సవాలలో చిగురుమామిడి మండల కళాకారులు



**విజేత: చిగురుమామిడి :** ఎల్.ఎం.డి కాలనీ శ్రీ వెంకటేశ్వర బ్రహ్మోత్సవాలలో చిగురుమామిడి మండలనికి చెందిన సుందరగిరి, కొండాపూర్, చిగురుమామిడి, రేకొండ,లంబాడిపల్లె, సీతారాంపూర్, ఇందుర్తి గ్రామాలకు చెందిన కళాకారులు గత రెండు రోజులుగా దేవస్థానంలో గల నాద నీరాజనం వేదికపై అద్భుతమైన భజన కార్యక్రమాలను చేస్తూ భక్తులను చూపరులను భక్తి పారావస్యంతో ముంచుతూ అందర్నీ ఆకట్టుకుంటున్నారు వారి భజన కార్యక్రమం అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ మారం జగదీశ్వర్ కళాకారుల కమిటీ జిల్లా అధ్యక్షుడు వంగ సుధాకర్ చేతుల మీదుగా మండల కళాకారులందరికి శాలువాతో సత్కరించి ప్రశంస పత్రంతో పాటు మెమొంటోను ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో చిగురుమామిడి కళాకారుల సంఘం మండల అధ్యక్షుడు శ్రీరామోజు రాజ్ కుమార్ తో పాటు చందబోయిన పరశురాములు,బింగి లక్ష్మీనారాయణ,నిలిగొండ కిషన్,సోన్నాల భరత్,జవ్వాజీ రాములు,మొగిలి బొందయ్య,వంగర మల్లేశం,శ్రీరామోజు రాములు,శ్రీమూర్తి సమ్మయ్య,గందె కొమురయ్య,పెసరు బాలయ్య, పత్తం రాయమల్లు,కంది రమేష్,గంగుల లింగం చిట్టంపల్లి మురళి,మోర వెంకటమల్లు,ఆధరీ అఖిల్,వేమునూరు సంపత్,చంద్రయ్య సదానందం,రాజారాం జెట్టి సంపత్ శ్రీనివాస్,మధు,బాలకృష్ణ,సంపత్ రెడ్డి,మల్లయ్య,రమేష్ తిరుపతి,మల్లవ్వ,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## గిరిజన తండాలో బోరుబావి తవ్వించిన ప్రముఖ సంఘ సేవకులు!

తాజా మాజీ జెడ్పీటిసి పబ్బ మహేష్ గుప్త.!!



**విజేత,శివంపేట :** శివ్వంపేట మండల కేంద్రంలోని మల్లు పల్లి గిరిజన తాండ లో మంచినీటి సౌకర్యం ఇబ్బందిగా ఉందని గిరిజన తండా నాయకులు ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పీటిసి పబ్బ మహేష్ గుప్త దృష్టికి తీసుకువెళ్లారు. తక్షణమే వారి కోరిక మేరకు సొంత నిధుల నుండి బోరు బావిని వేయించారు .ఈ కార్యక్రమంలో మల్లు పల్లి తాండ సర్పంచ్ కేతావత్ నరేష్, ఉప సర్పంచ్ విజయ్, ఉసిరిక పల్లి సర్పంచ్ సుజాత కృష్ణారెడ్డి మండల బీసీ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,వార్డ్ మెంబర్ సబిత, పద్మ, మాజీ సర్పంచ్ గ్యాదరి శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ దేవుని స్వామి,పిట్ల సత్యనారాయణ, రాజేష్, కేతావత్ హరిచంద్ కేతావత్ హటియ కేతవత్ తుకారం దేవుని మహేష్ రమేష్ సాయి గోపాల్ రవి రాజు అమృ,తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రవల్లిలో మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

సర్పంచ్ కవిత రామ్మోహన్ రెడ్డి





**విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం ఎర్రవల్లి గ్రామంలో గల ఎస్సీ కాలనీలో నీటి కష్టాలకు సర్పంచ్ కవిత రామ్మోహన్ రెడ్డి చెక్ పెట్టనున్నారు.శుక్రవారం కాలనీలో నూతనంగా పైప్ లైన్ నిర్మాణానికి భూమి పూజ చేశారు.అనంతరం ఆమె మాట్లాడుతూ గత రెండేళ్లుగా కాలనీలో నీటి సమస్య తీవ్రంగా ఉన్నట్లు మా దృష్టికి వచ్చిందన్నారు.దీంతో ఎన్నికల్లో వారికి మాటిచ్చిన దాని ప్రకారం మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు.గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరినీ భాగస్వాములను చేస్తూ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.ఎమ్మెల్యే,ఎంపీ నిధులతో గ్రామంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టనున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సబితా కరుణాకర్,పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు,మాజీ ప్రజా ప్రతినిధులు బిక్షపతి, కిష్టారెడ్డి, వెంకటయ్య, నాయకులు ప్రభాకర్ రెడ్డి,మల్లేశం, స్వామి, శ్రీశైలం, వార్డు సభ్యులు,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు

పాల్గొన్న పలువురు మండల నాయకులు, సర్పంచ్ గొర్ల ప్రభాకర్.





**విజేత ఖమ్మం :-** అంజనాపురం గ్రామంలో చందా వెంకటేశ్వర్లు తనయుడు చందా సత్యనారాయణ చేత నిర్మించబడిన నూతన గృహం,గృహప్రవేశ కార్యక్రమం శుక్రవారం ఉదయం స్థానిక అంజనాపురం గ్రామంలో వారి నూతన స్వగృహంలో ఘనంగా నిర్వహించారు.ఈ గృహప్రవేశ మహోత్సవ కార్యక్రమంలో తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు పాల్గొని సత్యనారాయణకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ నూతన గృహంలో మీరు మీ కుటుంబ సభ్యులు సుఖ సంతోషాలతో జీవించాలని. ఎల్లప్పుడూ సమృద్ధి జీవం గడించాలని. అష్టైశర్యాలతో తులతూగాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించి వారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వీర మోహన్ రెడ్డి,ఆ పార్టీ మండల కార్యదర్శి దుగ్గిదేవర వెంకటలాల్, అన్నారుగూడెం సర్పంచ్ గొర్ల ప్రభాకర్, అంజనాపురం గ్రామ ఉపసర్పంచ్ కేతినేని చలపతిరావు, నరసింహారావు,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# అరుదైన,క్లిష్టమైన హైపోకలేమిక్ పీరియాడిక్ పెరాలసిస్ కేసును విజయవంతంగా నిర్వహించిన యశోద హాస్పిటల్స్





**విజేత ఖమ్మం :** ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మలక్ పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కన్సల్టెంట్ న్యూరో ఫిజీషియన్ డాక్టర్ సూరిశెట్టి భరత్ కుమార్ మాట్లాడుతూ - భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రామవరం ప్రాంతానికి చెందిన 33 సంవత్సరాల మరముల్ల ప్రియాంక భర్త రాంబాబు 12/06/2025 న వాంతులు , విరేచనాలు వంటి లక్షణాలతో కండర బలహీనత వల్ల మలకపేటలో యశోదా హాస్పిటల్ లో చేరారని వెంటనే సమగ్ర రక్తపరీక్షలు , బయోకెమికల్ మూల్యాంకనం మరియు బహుళ విభాగాల వైద్యుల పరిశీలన అనంతరం మొదట బయట హైపికలేమియా గా గుర్తించి అధునాతన చికిత్స కోసం అడ్మిట్ అయ్యారని పేర్కొన్నారు . ఆసుపత్రిలో చేరిన సమయంలో తీవ్రమైన పోటాషియం లోపం మరియు శారీరక అస్థిరత గమనించబడిందని అన్నారు . తీవ్రమైన ఎలక్ట్రోలైట్ అసమతుల్యతలు మరియు ఆటోఇమ్యూన్ సంబంధిత మెటబాలిక్ వ్యాధులు సకాలంలో చికిత్స చేయకవిత ప్రాణాపాయ స్థితులకు దారితీసే అవకాశం ఉంటుంది . ముఖ్యంగా హైపోకలేమిక్ పీరియాడిక్ ప్యారాలిసిస్ వంటి వ్యాధులు మూత్రపిండ సమస్యలు మరియు ఆటోఇమ్యూన్ రుగ్మతలతో కలిసివస్తే నరాల వ్యవస్థపై తీవ్రమైన ప్రభావం చూపవచ్చు . ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో ముందస్తు గుర్తింపు , సమగ్ర వైద్య మూల్యాంకనం మరియు బహుళ విభాగాల సమన్వయంతో కూడిన చికిత్సఅత్యంతఅవసరమన్నారు . హైపోకలేమిక్ పీరియాడిక్ పెరాలిసిస్ మెరుగుదలలో ప్రైమరీ షోన్స్ సిండ్రోమ్ , డిస్టల్ రీనల్ ట్యూబ్యులర్ అసిడోసిస్ , సెంట్రల్ ఫౌంటైన్ మైలినోలిసిస్ , కొత్తగా ప్రారంభమైన సిక్స్ హైపర్కలేమియాసరిచేయబడింది రోగిని అత్యంత జాగ్రత్తతో పర్యవేక్షించే విభాగంలో ఉంచి , నియంత్రిత విధానంలో విటాషియం స్థాయిలను సరిచేయడం , ఎలక్ట్రోలైట్ సమతుల్యతను క్రమం తప్పకుండా పరిశీలిస్తూ , ఆకస్మిక మార్పులు జరగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకున్నాము . చికిత్సలో భాగంగా తీవ్రమైన హైపోకలేమియా నియంత్రితంగా సరిచేయడం , సీల్స్ నియంత్రణకు యాంటీ ఎపిలెప్టిక్ మందులు , రీనల్ ట్యూబ్యులర్ ఆసిడోసిస్ కు తగిన చికిత్స ప్రైమరీ షోన్స్ సిండ్రోమ్కు ఇమ్యూనోథెరపీ , చికిత్స సమయంలో వచ్చిన హైపర్కలేమియాను వెంటనే గుర్తించి సరిచేయడం , న్యూరాలజీ , నెఫ్రాలజీ , రుమటాలజీ , క్రిటికల్ కేర్ , జనరల్ మెడిసిన్ తదితర విభాగాల వైద్యులు సమన్వయంతో చికిత్స అందించము . క్రమంగా రోగిలో కండర బలం మెరుగుపడి , ఏటాషియం స్థాయిలు స్థిరపడ్డాయి . హైపోకలేమిక్ పీరియాడిక్ ప్యారాలిసిస్ ప్రాణాపాయ స్థితికి దారితీసి వ్యాధి . తీవ్ర పొటాషియం లోపం వల్ల అకస్మాత్తుగా కండర బలహీనత మరియు శ్వాస సమస్యలు రావచ్చు . ముఖ్యంగా ఆటోఇమ్యూన్ మరియు మూత్రపిండ సంబంధిత కారణాలను గుర్తించడం అత్యంత కీలకం . సకాలంలో ఎలక్ట్రోలైట్ సరిచేయడం మరియు బహుళ విభాగాల సమన్వయం ఈ కేసులో కీలక పాత్ర పోషించాయి అని అన్నారు . ఫలితంగా ఆసుపత్రి చికిత్స సమయంలో రోగి స్థిరంగా కోలుకుని , కండర బలం మెరుగుపడి , ఎలక్ట్రోలైట్ స్థాయిలు సాధారణ స్థాయికి చేరి 18/06/2025న రోగిని స్థిర స్థితిలో డిశ్చార్జ్ చేసి , ఔషధాలు , ఆహార నియమాలు మరియు క్రమమైన ఫాలోఅప్ సూచనలు ఇచ్చాము . ఈ కేసు యశోదా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మలకపేట లో అందుబాటులో ఉన్న అత్యాధునిక నిర్ధారణ సదుపాయాలు , అనుభవజ్ఞులైన నిపుణులు మరియు 24 గంటల క్రిటికల్ కేర్ సేవల సామర్థ్యాన్ని మరోసారి చాటిచెప్పిందని అన్నారు .

# ఈనెల 26 నుండి 29 వరకు శ్రీ రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

గోడ పత్రిక ఆవిష్కరణలోమల్లి బాబు యాదవ్





**విజేత కామేపల్లి :-** కామేపల్లి మండలం కొమ్మినేపల్లి - పండితాపురం గ్రామంలో వేంచేసియున్న శ్రీ రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం( తాళ్ల తిరునాళ్ల) కొమ్మినేపల్లి పండితాపురం భక్త జన బృందం వారి ఆధ్వర్యంలో ఈనెల 26వ తారీకు గురువారం నుండి1/3/2026 ఆదివారం వరకు జరుగుతుందని, మహోత్సవ కార్యక్రమంలో భక్తులు విశేషంగా పాల్గొన వలసిందిగా మాజీ జడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పిలుపునిచ్చారు. శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయము వద్ద గురువారం నాడు సర్పంచ్ ధరావత్ అనురాధ, ఉప సర్పంచ్ మల్లికార్జునరావు, మద్దినేని రమేష్ బాబు, ధనియాకుల మాధవరావు ల తో కళ్యాణ మహోత్సవ గోడపత్రికను మల్లి బాబు యాదవ్ లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ కొమ్మినేపల్లి పండితాపురం గ్రామంలో దాదాపు 200ల సంవత్సరాల క్రితం కాకతీయుల కాలంలో శ్రీ రామలింగేశ్వర స్వామిని ప్రతిష్టించడం జరిగిందని, నాటినుండి ప్రతి ఏడాది మహాశివరాత్రి తదనంతరం తొమ్మిదో రోజు నుండి కళ్యాణ మహోత్సవం జరుగుతుందని, ఈ సందర్భంగా మహా తిరునాళ్ల( జాతర) నిర్వహించబడుతుందని, ఈ కార్యక్రమానికి ఖమ్మం వరంగల్, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల నుండి భారీ ఎత్తున భక్తులు పాల్గొంటారని, తెలిపారు. శ్రీ రామలింగేశ్వర స్వామిని తలుచుకుని ఏ కార్యక్రమం చేపట్టినా విజయవంతంగా జరిగితీరుతుందని బత్తుల విశ్వాసంగా పేర్కొనటం జరుగుతుందని, కావున ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా మల్లి బాబు యాదవ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ కొమ్మినేని శ్రీనివాసరావు ధరావత్ లాలు, శీలం పుల్లయ్య తోటకూరి భద్రయ్య, వార్డ్ మెంబర్లు దొడ్డ పరమేష్, బానోతు రామచంద్రు, బానోతు స్వర్ణ గూగులోత్ భావసింగ్ గ్రామ నాయకులు పాటిబండ్ల ప్రసాదు ఉప్పుగుండ్ల వీరభద్రం దిండిగల శబరినాథ్, దొడ్డ నాగేశ్వరరావు, బండి ఎల్లయ్య జన్నారపు లింగయ్య బత్తుల ఉపేందర్, దొడ్డ వేణు, అంబడిపూడి వెంకటయ్య పాటి బాబు కొమ్మిని వెంకన్న దొడ్డ మల్లేశం చల్లా వీరన్న బాధావత్ నాగరాజు బత్తుల వీరబాబు బేతి వెంకటేశ్వర్లు మరియు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## ఎవరెస్ట్ లక్ష్యంగా తులసి రెడ్డి -- ఎమ్మెల్యే వివేకానంద్ అభినందనలు



**అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :-** కుత్బుల్లాపూర్ పేట్ బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బౌరంపేట్‌కు చెందిన యువ పర్వతాధిరోహకుడు పల్లునూరి తులసీ రెడ్డి బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఈ ఏడాది ఏప్రిల్‌లో చేపట్టనున్న మౌంట్ ఎవరెస్ట్ శిఖర అధిరోహణ యాత్రకు సంబంధించిన వివరాలను ఎమ్మెల్యే కి తెలియజేశారు.తులసి రెడ్డి పర్వతాధిరోహణలో ప్రత్యేక శిక్షణ పొందుతూ ఇప్పటికే అనేక శిఖరాలను అధిరోహించి ప్రతిభ చాటుకున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రపంచంలోనే అత్యున్నత శిఖరమైన ఎవరెస్ట్‌ను అధిరోహించేందుకు సిద్ధమవుతున్నందుకు ఆయనను అభినందించారు. రానున్న రోజుల్లో మరిన్ని విజయాలు సాధించి కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి మరింత ఖ్యాతి తీసుకురావాలని ఆశీర్వదించారు.పర్వతాధిరోహణ వంటి సాహస క్రీడల్లో యువత ముందుకు రావడం అభినందనీయమని, తులసి రెడ్డికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో దుండిగల్ మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి, కుటుంబ సభ్యులు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వ్యక్తికి ఆర్థిక సాయం అందజేసిన ఆపద్బాంధవుడు!

తాజా మాజీ జెడ్పీటిసి పబ్బ మహేష్ గుప్త.!!





శివ్వంపేట మండల కేంద్రంలోని మల్లు పల్లి తండాలో ఆర్థిక ఇబ్బందితో బాధపడుతూనా కేతావత్ తుకారం కు ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త వారి సొంత నిధుల నుండి 5000 వేల రూపాయలు ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మల్లు పల్లి తాండ సర్పంచ్ కేతావత్ నరేష్, ఉప సర్పంచ్ విజయ్,ఉసిరిక పల్లి సర్పంచ్ సుజాత కృష్ణారెడ్డి, బిసి సెల్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, వార్డ్ మెంబర్ సబిత, పద్మ, మాజీ సర్పంచ్ గ్యాదరి శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ దేవుని స్వామి,పిట్ల సత్యనారాయణ, రాజేష్, కేతావత్ హరిచంద్ కేతావత్ హటియ కేతవత్ తుకారం దేవుని మహేష్ రమేష్ సాయి గోపాల్ రవి రాజు అమృ,తదితరులు పాల్గొన్నారు.

## దైవ చింతన తోనే మానసిక ప్రశాంతత

నీలం మధు ముదిరాజ్

ఉత్తులూరు గ్రామం లో ఘనంగా గంగమ్మ తల్లి విగ్రహావిష్కరణ





**విజేత,పెద్ద శంకరంపేట్:** భక్తి మార్గం ద్వారానే మనిషికి సంపూర్ణ మానసిక ప్రశాంతత లభిస్తుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ అన్నారు. శుక్రవారం మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మండలం ఉత్తులూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో గంగమ్మ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం నీలం మధు మాట్లాడుతూ.. గ్రామాలు ఆధ్యాత్మికంగా వెల్లివిరిసినప్పుడే ప్రజల మధ్య సోదరభావం పెంపొందుతుందని పేర్కొన్నారు. గంగమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, పాడిపంటలతో గ్రామలు సుభిక్షంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నిరుడి శ్రావణి సాయిలు, మంద మల్లేష్, సతీష్, పెంటయ్య, దుర్గయ్య, బ్యతయ్య, చంద్రయ్య, సాయిలు, దశరథ్, సాయిలు, సంగయ్య, అశోక్, రాములు, పెంటన్న, ఈర గౌడ్, ఉత్సవ నిర్వహకులు, గ్రామ పెద్దలు,ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## 8500 కోట్లు స్కాలర్షిప్లను ఫీజు రియంబర్స్మెంట్ లను వెంటనే విడుదల చేయాలి

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతపల్లి శ్రీనివాస్ గౌడ్





**విజేత, దేవరకొండ :** సామాజికవేత్త బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ దేవరకొండ పట్టణంలో ఆర్డీవో కార్యాలయం ముందు ఎంపీ రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య పిలుపుమేరకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహాధర్న నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్నటువంటి విద్యార్థులు ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లను వెంటనే 8500 కోట్లను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వచ్చే బడ్జెట్ సమావేశాల్లో విద్యార్థులకు కావలసినటువంటి పెండింగ్ స్కాలర్షిప్లు కాస్మోటిక్ చార్జీలు, పాకెట్ మనీ తక్షణమే విడుదల చేసే విధంగా ప్రాణాలిక రూపొందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి డాక్టర్ చల్లేటి భాస్కరాచారి, రెడ్డి కోటేశ్వరరావు, పున్న వెంకటేశ్వర్లు, గణేష్,వెంకట యాదవ్, వెంకటేశ్వర్లు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# బంజారాల మనోభావాలతో మంత్రి చెలగాటాలాడుతున్నారు

బిజెపి మండల అధ్యక్షుడు భూక్యా సంపత్ నాయక్

బంజారాల ఓట్ల తోనే కాంగ్రెస్

ప్రభుత్వం అధికారం లో ఉంది



**విజేత :హుస్నాబాద్ :** మంత్రి పొన్నం ప్రభాకర్ బంజారాల మనోభావాలతో చెలగాటమాడుతున్నరాని హుస్నాబాద్ మండల బీజేపీ అధ్యక్షులు భూక్య సంపత్ నాయక్ పత్రిక సమావేశం లో అన్నారు.హుస్నాబాద్ నియోజకవర్గంలో సేవాలాల్ మహారాజ్ జయంతి ని ప్రభుత్వం అధికారికంగా జరపలేదన్నారు.పొన్నం ప్రభాకర్ ను హుస్నాబాద్ బంజారాలు అక్కున చేర్చుకొని బంజారాల ఓట్లతో గెలిపించారన్నారు.సంవత్సరం కిందటే బంజారా భవన్ పూర్తి చేసి 2026 ఫిబ్రవరి 15 సంవత్సరంలో అన్ని హంగులతో బంజారా భవన్ పూర్తి చేస్తానని హామీ ఇచ్చి సంవత్సరం పూర్తి కావస్తున్నా ఇప్పటివరకు పూర్తి చేయాలేకపోయారన్నారు.సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి అంటే కనీసం స్పందించని స్థానిక మంత్రి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 2023వ సంవత్సరంలో అధికారంలో రావడానికి దాదాపు 45 నియోజకవర్గాలలో మా బంజారాలను ఓటేస్తేనే గద్దె నెక్కి కూర్చున్నారన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడ్డ నుంచి బంజారాలను అనేక విధాలుగా ఇబ్బంది పెడుతూన్నారాన్నారు.మా ఆత్మ అభిమానం మీద దెబ్బ కొడితే పొన్నం ప్రభాకర్ కు కాంగ్రెస్ పార్టీకి రాబోయే రోజుల్లో బంజారా బిడ్డలం తప్పకుండా తగినంత బుద్ధి చెబుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన మోర్చా సిద్దిపేట మాజీ జిల్లా అధ్యక్షులు నునావత్ మోహన్ నాయక్ భారతీయ జనతా పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ రాజు నాయక్,కెప్టెన్ చౌడు తండ ఉపసర్పంచ్ అర్జున్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# మేయర్ గా ఉమా రాణి బాధ్యతల స్వీకరణ





ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్





**విజేత,నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గా కూరగాయల ఉమారాణి శుక్రవారం తన చాంబర్ లో బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీలు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ మేయర్ గా బాధ్యతలు చేపట్టిన ఉమారాణికి అభినందనలు తెలిపారు. స్థానిక సంస్థల్లో గ్రామపంచాయతీ ఎన్నికల్లో 116, మున్సిపాలిటీలో 7 కార్పొరేషన్ లో కాంగ్రెస్ పార్టీని ఆదరించిన ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర మంత్రివర్గ సభ్యులు అందరు కలిసి 40 రోజుల్లో మున్సిపాలిటీలు కార్పొరేషన్లలో ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తూ నిర్ణయం తీసుకుని అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. 2014 తెలంగాణ బిల్లును రాజ్యసభలో బిల్లు పాస్ చేసుకున్న రోజు తెలంగాణ ఆకాంక్ష ప్రజల ఆకాంక్ష 29 రాష్ట్రంగా చిన్న రాష్ట్రంగా తెలంగాణ అభివృద్ధిలో ముందుకు పోవడం జరుగుతుందన్నారు. 2047 విజన్ పేరుతో తెలంగాణ ముందుకు పోవడం జరుగుతుందని, నీళ్లు నిధులు నియామకాల పేరుతో ఏదైతే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందో దాని ప్రకారం ముందుకుపోవడం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి అన్ని రకాలుగా సహకరించాల్సిన అవసరం ఉందని, ఇక్కడ ఉన్న కేంద్ర మంత్రులు ఎంపీలు అందరూ తెలంగాణ అభివృద్ధికి సహకరించాల న్నారు. నరేంద్ర మోడీ తెలంగాణ అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని, బిజెపి పార్టీ ఇప్పుడైనా తెలంగాణపై శీతకన్ను వదిలిపెట్టాలన్నారు.సోనియా గాంధీ నాయకత్వంలో తెలంగాణ సాధించుకోవడం జరిగిందని, తెలంగాణ ఇచ్చినందుకు సోనియా గాంధీకి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ కొరకు అసువులు బాసిన ఉద్యమకారులు అందరికీ నివాళులర్పించారు. 250 గజాల స్థలాన్ని ఉద్యమకారు లకు ఇవ్వడం జరుగుతుందని, తెలంగాణ మ్యానిఫెస్టోలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం జరుగుతుందన్నారు. తెలంగాణ ఉద్యమం కోసం జైళ్లకు వెళ్లినవారు కేసులు ఎదుర్కొన్నవారు ప్రాణాలు అర్పించిన వారందరికీ నివాళులర్పిస్తూ వారికి ఇచ్చిన హామీల నెరవేర్చడం జరుగుతుందన్నారు. ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయడానికి మంత్రివర్గములో సబ్ కమిటీ ఏర్పాటు చేసి వారికి అన్ని విధాలుగా ఆదుకోవడం జరుగుతుందన్నారు. పీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ మేయర్ గా, డిప్యూటీ మేయర్ గా ప్రమాణస్వీకారం చేసిన వారికి ధన్యవాదాలు తెలిపారు. ఒక్క ముదిరాజ్ బిడ్డను ఇక్కడ మేయర్ చేయడం జరిగిందని, కాంగ్రెస్ పార్టీని ఆదరించిన నిజామాబాద్ నగర ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. నిజామాబాద్ ఇంచార్జిగా ఉన్న ఉత్తంకుమార్ రెడ్డి ప్రత్యేక నిధులు తీసుకురావాల్సిందిగా కోరారు. నిజామాబాద్ అభివృద్ధికి కావలసిన నిధులను ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో తీసుకువచ్చి అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన మేయర్ డిప్యూటీ మేయర్ కార్పొరేటర్ ల అందరికీ అభినందనలు తెలిపారు. ఎంపీ అరవింద్ కులం పేరుతో మతాల పేరుతో మాట్లాడడం బంద్ చేయాలని, ఇప్పుడు ఎక్కడ పార్లమెంట్లో బిజెపి పార్టీ కనబడడం లేదని, ఇప్పుడైనా నిజామాబాద్ అభివృద్ధి తోడ్పడాలని కోరారు.ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు నగేష్ రెడ్డి, నూడా చైర్మన్ కేశ వేణు, మాజీ ఎమ్మెల్యే ఆకుల లలిత, జావిద్ అక్రం, రత్నాకర్ తదితరులున్నారు.

# రెసిడెన్షియల్ స్కూల్స్, భవిత కేంద్రాల నిర్వహణ మరింతగా మెరుగుపడాలి



మండల ప్రత్యేక అధికారులతో కలెక్టర్ సమీక్ష





**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, భవిత కేంద్రాల నిర్వహణ తీరుతెన్నులపై కలెక్టర్ ఇలా త్రిపాఠి మండల ప్రత్యేక అధికారులతో శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సుదీర్ఘ సమీక్ష జరిపారు. ఒక్కో మండలం వారీగా స్పెషల్ ఆఫీసర్లు జరిపిన క్షేత్రస్థాయి సందర్శనలు, ఆయా పాఠశాలల్లో వారు గమనించిన అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయా స్కూళ్లలో నెలకొని ఉన్న స్థితిగతులు, పెండింగ్ పనులు, ఎం.ఎస్.ఓ లు సందర్శించిన దృశ్యాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. క్రమం తప్పకుండా క్షేత్రస్థాయి పరిశీలనలు కొనసాగించాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఎంఎస్ఓ లకు ఆదేశించారు. జిల్లాలో ఇప్పటికే అందుబాటులో ఉన్న భవిత కేంద్రాల నిర్వహణ మరింతగా మెరుగుపడాలని, వివిధ దశలలో నిర్మాణాలలో ఉన్న కేంద్రాల పనులను వేగంగా పూర్తి చేయించాలని సూచించారు. మంజూరీలు తెలుపబడిన అన్ని పనులను మార్చి నెలాఖరు నాటికి పూర్తి చేయాలని ఇంజినీరింగ్ విభాగం అధికారులకు గడువు విధించారు. రెసిడెన్షియల్ స్కూల్స్, వసతి గృహాలు, పాఠశాలల్లో విద్యార్థులకు భోజనం మెనూ ప్రకారం అందుతుందా లేదా అన్నది పరిశీలించాలని, మెనూ పాటించని వారిపై కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ స్పష్టం చేశారు. కలుషిత ఆహారం వంటివి చోటుచేసుకోకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కేజీబీవీలు సహా అన్ని బాలికల విద్యాలయాల్లో సీ.సీ టీ.వీలు వర్కింగ్ కండీషన్ లో ఉండాలని, అవసరమైన చోట వెంటనే మరమ్మతులు చేయించాలని అన్నారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ, భద్రతకు ఎనలేని ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. సమావేశంలో డీఆర్డీఓ సాయాగౌడ్, డీఈఓ అశోక్, ఆర్.సీ.ఓలు, ఇంజినీరింగ్ విభాగం అధికారులు, మండల స్పెషల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# గంజాయి విక్రయిస్తున్న ముఠా అరెస్ట్




వివరాలు వెల్లడించిన పోలీస్ కమిషనర్ సాయి చైతన్య



**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** జిల్లాలోని యువతను లక్ష్యంగా చేసుకుని నిషేదిత గంజాయిని మహారాష్ట్ర నుంచి దిగుమతి చేసుకుని విక్రయిస్తున్న అంతరాష్ట్ర ముఠాను బాల్కొండ పోలీసులు పట్టుకున్నారు. నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బాల్కొండ శివారులోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ సమీపంలో గంజాయి విక్రయం జరుగుతున్నట్లు గుర్తించారు. సిఐ జాన్ రెడ్డి, ఎస్ ఐ శైలేందర్ నేతృత్వంలో నయిమ్, అద్నాన్, మనోజ్, గోవిందు, ఒక బాలుడు గంజాయిని ప్యాక్ చేసి విక్రయించేందుకు సిద్దంగా ఉండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నట్లు తెలిపారు. ప్రధాన నిందితుడు అంజాద్ అలీ గతంలోను పలు మార్లు వేల్పూర్, ఆర్మూర్ ప్రాంతాల్లో గంజాయి కేసుల్లో జైలుకు వెళ్లాడని అన్నారు. అయినా తీరు మార్చుకోకుండా ఈ సారి తన తమ్ముడు వహీద్ సుల్తాన్ తో కలిసి ఏజెంట్లను ఏర్పాటు చేసుకున్నాడు. మహారాష్ట్ర లోపి కిన్వాత్ కి చెందిన మున్ని అనే మహిళ వద్ద కిలో గంజాయిన రూ.20 వేలకు కొనుగోలు చేస్తున్నాడు. ఆ గంజాయిని ఆర్మూర్, బాల్కొండ పరిసరాల్లో 5 గ్రాముల చిన్న ప్యాకెట్లుగా విడగొట్టి ఒక్కో ప్యాకెట్ కు రూ.400 నుంచి రూ.500 వరకు విక్రయిస్తున్నాడని తెలిపారు. గంజాయి అమ్మిన ప్రతి ప్యాకెట్ పై ఏజెంట్లకు రూ.100 చొప్పున కమిషన్ ఆశ చూపి యువతను ఈ ఊబిలో కి లాగుతున్నాడని పేర్కొన్నారు. నిందితుల నుంచి 1.2 కిలోల ఎండు గంజాయిని, స్మార్ట్ ఫోన్లు, ఒక హీరో ప్యాషన్ ప్రో బైక్, ప్యాకింగ్ కోసం వాడే జిప్ లాక్ కవర్లు, ప్లాస్టిక్ సంచులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ దందాలో బాల నేరస్తుడిని వాడుకున్నందుకు జువైనెల్ జస్టిస్ యాక్ట్ ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. అలాగే పరారీలో ఉన్న మున్ని, వహీద్ సుల్తాన్, సోఫియాన్, మోసిన్ ల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశామని అన్నారు.

# క్షయ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

జిల్లా అధికారి డాక్టర్ గోపాల్ రావు



**విజేత వెంకటాపురం. (నూగురు ) :** వెంకటాపురం. మండలంలో ఏదిరా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వెంకటాపురం సెక్టార్ గ్రామం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ వెంకటాపురంలో క్షయ నిర్ధారణ పరీక్షలు మొబైల్ ఎక్సరే మరియు తెమడ సేకరణ జిల్లా అధికారి డాక్టర్ గోపాల్ రావు, మరియు క్షయ ప్రోగ్రాం ఆఫీసర్ చంద్ర కాంత్, సూచనల ప్రకారం ఉచిత మొబైల్ ఏఐ చెస్ట్ ఎక్సరే స్క్రీనింగ్ క్యాంపును హెక్టర్ లో నిర్వహించడం జరిగింది. ఈ శిబిరం ఆధ్వర్యంలో సమయ నయంతో ఎశ్రీప్రజూ జ్యోతి ఆధ్వర్యంలో 148, మందికి ఎక్స్ రే తీయడం జరిగింది అందులో మరియు ముందు రోజున సమాచారం ఇచ్చి వారిని శిబిరం వద్ద తెమడ సేకరించడం జరిగింది ఈ సందర్భంగా శిబిరం వద్దకు వచ్చిన వారికి క్షయ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ క్యాంపులో దయాబెటిక్. ఐ పవర్ టెన్షన్. జ్వరం. దగ్గు ఇతర వ్యాధికలిగిన ప్రతి ఒక్కరూ పరీక్ష చేసుకోవాలని ఆధునిక ఆర్టిఫిషియన్ ఇంటిలిజెంట్ టెక్నాలజీ తో ఐదు నిమిషాలలో ఎక్రే పరీక్ష పూర్తవుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో టీవీ లెటర్ ఇండియా డిస్టిక్ కోఆర్డినేటర్ టి రాజ,ఎక్రే టెక్నీషియన్ సంతోష్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది టిబి సూపర్వైజర్ వెంకటేశ్వరరావు. పి హెచ్ ఎన్. యాకమ్మ. హెచ్ ఇ ఓ. కోటిరెడ్డి హెచ్ వి .రామలక్ష్మి ఏఎన్ఎం. మరియు హెల్త్ అసిస్టెంట్ మరియు ఆశా కార్యకర్తల ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ పరిధిలో ఉన్న అనుమానితులను పరీక్ష చేయడం జరిగింది

# స్వయం ఉపాధితో ఆర్థిక స్వావలంబన సాధించాలి

మరిపెడలో మిల్లెట్ చాయ్ స్టాల్ ప్రారంభం




**విజేత మరిపెడ :** మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని కార్గిల్ సెంటర్ వద్ద మిల్లెట్ చాయ్ స్టాల్‌ను ప్రభుత్వ విప్ మరియు డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ సతీమణి డాక్టర్ ప్రమీల ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రమీల మాట్లాడుతూ,"స్వయం ఉపాధి ప్రతి కుటుంబాన్ని ఆర్థికంగా బలపరుస్తుంది. మిల్లెట్స్ ఆరోగ్యానికి మేలు చేస్తాయి. యువత,మహిళలు చిన్న వ్యాపారాలతో పెద్ద విజయాలు సాధించాలి" అని అన్నారు.అవకాశాలు ఉన్న చోట ఉపాధి సృష్టించుకోవాలని, ప్రభుత్వ ప్రోత్సాహక పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో మరిపెడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెల్లి రఘువీరా రెడ్డి , మున్సిపాలిటీ చైర్ పర్సన్ ప్రగతి శ్రీపాల్ రెడ్డి , వైస్ చైర్ పర్సన్ కాలం సునీత రవీందర్ రెడ్డి , మూడో వార్డు కౌన్సిలర్ పాంగోతి రాములు , నాలుగో వార్డు కౌన్సిలర్ మెరుగు రాము పాల్గొన్నారు.

# వేసవి కాలంలో ఏర్పడే నీటి కొరత సమస్యకు పరిష్కారం: బొమ్మరం సర్పంచ్ మట్టెల రమేష్



**విజేత, మాసాయిపేట్ :** మెదక్ జిల్లా మాసాయిపేట మండలం బొమ్మారం గ్రామంలో సర్పంచ్ వేసవి కాలంలో ఏర్పడే నీటి కొరత దృష్ట గ్రామ ప్రజలకు నీటి సమస్య రావద్దని ఈరోజు ఉదయం గ్రామంలో విస్తృతంగా అన్ని వార్డులు తిరిగి నీరు ఎక్కడ వృధా పోతుందో అక్కడ డమ్మీలు ఏర్పాటు చేసి ఎక్కడైనా నీరు ఎక్కువైన వాళ్లకు నిర్మాషంగా ఉన్న ఇండ్లకు కట్టు వాళ్ళు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నీరు వృధా చేయడం వల్ల తక్కువ నీరు వచ్చిన చోట ఇబ్బంది అవుతుందని ప్రజలకు అవగాహన కలగజేశారు. అతి చిన్న వయసులో సర్పంచ్ కావడం చదువుకొని ఉండడం వలన సమాజం పట్ల అవగాహన ఉండడం గ్రామం పట్ల మక్కువ ఉండడం తో దీన్నిపై దృష్టి సారించారు. తన పాలనలో ఈ ఐదు సంవత్సరాలు అభివృద్ధి చేయడంలో కృషి చేస్తానని ప్రజలందరూ నాకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శ్రీధర్, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లు ,గ్రామ నాయకులు , తదితరులు పాల్గొన్నారు.

# కోడవటంచ లక్ష్మీ నరసింహ స్వామి విగ్రహ పున: ప్రతిష్ట కార్యక్రమానికి మొగుళ్ళపల్లి గ్రామ ప్రజలు అందరూ ఆహ్వానితులే.. మొగుళ్ళపల్లి సర్పంచ్ చాట్ల విజయ- రవీందర్



**విజేత: జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** జయ శంకర్ భూపాలపల్లి జిల్లామొగుళ్ళపల్లి గ్రామ ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు మరియు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు తెలియజేయునది ఏమనగా రేపు అనగా తేదీ 21/02/2026 శనివారం రోజున ఉదయం 10:25 నిమిషాలకు రేగొండ మండలం కొడవటంచ గ్రామంలోని శ్రీ శ్రీ సుప్రసిద్ధ శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో శ్రీ లక్ష్మి నరసింహ స్వామి విగ్రహ పునః ప్రతిష్ట చేయబడును. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా..శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి గారి చేతుల మీదుగా పునః ప్రతిష్టాపన చేయబడును.కావున గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధులు, పెద్దలు మరియు అన్ని విభాగాల గ్రామ స్థాయి అధికారులు విచ్చేసి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దివ్య ఆశీస్సులు, దీవెనలు పొందాలని విజ్ఞప్తి చేస్తున్నామని మొగుళ్లపల్లి సర్పంచ్ చాట్ల విజయ– రవీందర్ మరియు గ్రామ పంచాయితీ పాలకవర్గం ఒక ప్రకటనలో తెలిపారు..

# బిచ్కుందలో పంట వివరాలు నమోదు కార్యక్రమం

ప్రతి ఒక్క రైతు తమ పంట వివరాలు నమోదు చేసుకోవాలి ఏఈఓ: శ్రీలేక



**విజేత బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని మున్నూరు కాపు సంఘం వద్ద బిచ్కుంద మల్కాపూర్(బి) పంట వివరాలను ఏఈఓ శ్రీలేఖ నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ప్రతి ఒక్కరు పంట వివరాలు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. రైతులు పట్టా పాస్ బుక్, ఆధార్ కార్డు తీసుకువచ్చి పంట వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం కొన్ని రోజులు వరకు కొనసాగుతుందని పంట వివరాలు నమోదు చేసుకోలేని రైతులు తమ పంట వివరాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని తెలిపారు. పంట వివరాలు నమోదు చేసుకున్న రైతులు తెలియని మిగతా రైతులకు తెలియజేసి పంట వివరాలు నమోదు చేసేలా వారికి చెప్పాలన్నారు.

# జీటు అంబులెన్స్‌లో సురక్షిత ప్రసవం



**విజేత పిట్లం :** కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలో 19వ తేదీ సాయంత్రం అత్యవసర పరిస్థితుల్లో జీటు అంబులెన్స్‌లో సురక్షిత ప్రసవం జరిగింది. పిట్లంకు చెందిన సంధ్య (21)కు ప్రసవ వేదనలు రావడంతో 108 అంబులెన్స్ సిబ్బంది మార్గమధ్యలోనే డెలివరీ నిర్వహించారు. మగ శిశువు జన్మించగా, తల్లి--బిడ్డ ఇద్దరూ క్షేమంగా ఉన్నారు. శిశువు మెడ చుట్టూ కార్డు ఉన్నప్పటికీ వైద్య సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించి సురక్షితంగా ప్రసవం పూర్తిచేశారు. ఈ సందర్భంగా సిపి డాక్టర్ వినయ్ సేవలను కుటుంబ సభ్యులు అభినందించారు.

# తుర్కపల్లిఎమ్మార్వో గా రవికుమార్ బాధ్యతలు స్వీకరణ



**విజేత : తుర్కపల్లి :** తుర్కపల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో నూతన ఎమ్మార్వో గా రవికుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ కల్పన, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

విజేత
శనివారం-21-ఫిబ్రవరి- 2026

# విద్యార్థులకు ప్రతిభా వేతనాల ప్రదానం







**విజేత పిట్లం :** శంకరంపేట ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్, మంగళూర్ హైవేస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలు సామాజిక అభివృద్ధి కార్యక్రమాల భాగంగా, క్యూబ్ రూట్స్ ఫౌండేషన్ సహకారంతో గురువారం ప్రతిభా వేతనాల ప్రదానోత్సవాన్ని ఘనంగా నిర్వహించాయి. పిట్లంలోని శ్రీ సాయి గార్డెన్ కార్యక్రమ మందిరంలో జరిగిన ఈ కార్యక్రమంలో జాతీయ రహదారి--161 పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల 2024--25 విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన 71 మంది ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రతిభా వేతనాలు అందజేశారు. ప్రతి విద్యార్థికి రూ.10,000 నగదు ద్రవ్యరాశి ఆదేశ పత్రం మరియు ప్రశంసాపత్రం అందించారు. ఈ కార్యక్రమానికి బాన్సువాడ ఉప పోలీసు అధికారి విట్టల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సంస్థ ప్రాంతీయ అధికారి వసుంధర, ప్రాజెక్టు అధికారి ప్రభాకర్ రెడ్డి, నిర్వహణాధికారి మోయినొద్దీన్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల అభ్యున్నతికి సంస్థల సహకారం కొనసాగుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు.

# శబరిమల అయ్యప్ప ఆలయంలో స్వామివారికి అభిషేకాలు!



**విజేత పిట్లం :** పిట్లం మండల కేంద్రానికి చెందిన మాజీ అయ్యప్ప స్వాములు బొడ్ల బాలరాజ్, బొడ్ల శ్రీధర్, రియాల్టర్ బాబి, జొన్న సంతోష్ రెడ్డి మాజీ స్వాములు శివరాత్రి పర్వదినం రోజు శబరిమలై లోని అయ్యప్ప ఆలయంలో స్వామివారికి 8 అభిషేకాలు చేశారు. అభిషేకాలలో నెయ్యి బిషేకం, పెరుగు అభిషేకం , తేనె అభిషేకం, పల పంచామృతాభిషేకం, బస్మాభిషేకం, గంధాభిషేకం, కొబ్బరి నీళ్ల అభిషేకం, చక్కెర అభిషేకం చేయడం జరిగిందని వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శివరాత్రి మహా రోజున అయ్యప్ప స్వామి వారికి శబరిమలై ఆలయంలో అభిషేకాలు చేయడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# మున్సిపల్ చైర్ పర్సన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన దమయంతి గోవర్ధన్ రెడ్డి..

### దేవరకద్ర మున్సిపాలిటీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం.. ఎమ్మెల్యే జిఎంఆర్.





**విజేత దేవరకద్ర :** దేవరకద్ర మున్సిపాలిటీ కార్యాలయంలో శుక్రవారం మున్సిపల్ చైర్ పర్సన్ గా దమయంతి గోవర్ధన్ రెడ్డి, వైస్ చైర్మన్ గా యుగేందర్ రెడ్డి, పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని వారిని శాలువతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవరకద్ర మున్సిపాలిటీ అభివృద్ధి కోసం తాను అన్ని విధాల కృషి చేస్తానని ఆయన తెలిపారు. మున్సిపాలిటీ అభివృద్ధి కోసం చైర్మన్ కు ప్రతి ఒక్క వార్డ్ కౌన్సిలర్ కూడా సహాయ సకరాలు అందించాలని అప్పుడే అభివృద్ధి జరిగితుందని ఆయన అన్నారు. రాజకీయాలకు అతీతంగా తాను దేవరకద్ర మున్సిపాలిటీ ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి తీరుతామని ఆయన అన్నారు. ప్రతి కౌన్సిలర్ను శాలువతో ఘనంగా సన్మానం చేశారు. అంతకుముందు మున్సిపల్ చైర్ పర్సన్ గదిని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు, టీపిసిసి అరవింద్ కుమార్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి లక్ష్మీకాంత్ రెడ్డి, అంజన్ కుమార్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు సయ్యద్ ఫారుక్ అలీ, వెంకటేష్, బాలస్వామి, సుదర్శన్, వేణుగోపాల్ రెడ్డి జగన్మోహన్ రెడ్డి, మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గామ సభ ద్వారా భూమి రీసర్వే హాజరుకానున్నా జిల్లా జాయింట్ కలెక్టర్





**విజేత,రాయికోడ్:** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం ముస్తఫా పూర్ గ్రామంలో శనివారం గ్రామసభ ద్వారా జిల్లా జాయింట్ కలెక్టర్(రెవెన్యూ) మాధురి, జహీరాబాద్ ఆర్డీఓ దేవుజా, రాయికోడ్, మునిపల్లి మండలల మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి,మండల రెవెన్యూ అధికారుల సమక్షంలో గ్రామంలోని భూములను రీసర్వే నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు, గ్రామంలోని పట్టాదారులందరు ఈ కార్యక్రమానికి హాజరై తమ భూములను రీసర్వే చేయించుకోవాలని రీసర్వే చేయడం ద్వారా నిర్దిష్ట భూభాగాల సరిహద్దులు నవీకరించడం జరుగుతుందని దీని ద్వారా తప్పులను సరిచేయడం భూ వివాదాలు పరిష్కరించడం,పాత రికార్డుల్లో తప్పొప్పులను సరిచేస్తూ భూమిని మ్యాప్ చేస్తూ ఖచ్చితమైన రికార్డులను నిర్ధారించడం జరుగుతుందని తెలిపారు.

# ములుగు జిల్లా నూతన పురపాలక చైర్మన్ వైస్ చైర్మన్ కి హార్దిక శుభాకాంక్షలు

**విజేత ములుగు ప్రతినిధి :** ఈ కార్యక్రమాన్ని... ఎం.ఎస్.పి ములుగు జిల్లా అధ్యక్షులు మడిపల్లి శ్యాంబాబు మాదిగ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా

**ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా..**

ఎం.ఎస్.పి పార్టీ జాతీయ నాయకులు ఇరుగుపైడి మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రి సతీష్ మాదిగ హాజరై మాట్లాడుతూ ములుగు జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటైనటువంటి పురపాలక సంఘ మున్సిపల్ చైర్మన్ చింత నిప్పుల చంద్రకళ కి మరియు వైస్ చైర్మన్ ఆసియా షాహినా కి శాలువా కప్పి, బోకే అందజేసి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మార్పీఎస్ నాయకులుతదనంతరం.. ములుగు జిల్లా కేంద్రంగా నూతన పురపాలక సంఘం లోని సభ్యులుగా (కౌన్సిలర్) లుగా ఎన్నికైన మాదిగ జాతి సభ్యులకు శాలువాతో సన్మానించి తదనంతరం మాట్లాడుతూ , ఉన్నతమైన నాయకులుగా గుర్తింపబడి నేడు కౌన్సిలర్ గా గెలిచిన నూతన పాలకవర్గంలోని నాయకులుగా ప్రజలలో ఉన్నతమైన నాయకులుగా గుర్తింపబడి, నేడు కౌన్సిలర్ గా గెలిచి, నూతన పాలకవర్గంలో సభ్యులుగా మారినందుకు వారిని సమన్వయం చేసుకుంటూ ములుగు అభివృద్ధి లక్ష్యంగా, చేసుకొని పయనిస్తారని వారు మాట్లాడారు.

**మాదిగ కౌన్సిలర్ లు**



1) గుగ్గిళ్ళ దివ్య మాదిగ
2) కోకిల లక్ష్మి మాదిగ
3) సిలివేరి సాంబయ్య మాదిగ

**గౌరవనీయులు పద్మశ్రీ మందా కృష్ణ మాదిగ అన్న పక్షాన...**

మాదిగ జాతి రక్త సంబంధీకుల పక్షాన, వారి గెలుపుకు కారకులు అయిన ఓటర్ల పక్షాన, వారికీ ప్రత్యేక ధన్యవాదాలు శుభాకాంక్షలు తెలుపుతున్నాము.

**ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నాయకులు...**

ఎంఎస్పి పార్టీ జిల్లా అధికార ప్రతినిధి
గజ్జెల ప్రసాద్ మాదిగ
ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు మరాఠి రవీందర్ మాదిగ



ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పుల్లూరి కరుణాకర్ మాదిగ
ఎమ్మెస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు పేరాల బలరాం మాదిగ
ఎమ్మార్పీఎస్ నాయకులు తోకల రాంబాబు మాదిగ
కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బోడ రఘు మాదిగ
బొచ్చు సమ్మయ్య మాదిగ
జర్నలిస్టుల పోరం నాయకులు గుగ్గిల సృజన్ మాదిగ
ఎం ఎస్ పి ములుగు మండల అధ్యక్షులు దూడపాక రాజు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్లో వికలాంగుల సంక్షేమానికి 5 శాతం నిధులు కేటాయించాలి

### వికలాంగుల పెన్షన్ 6000 లకు పెంచాలి

### ఫిబ్రవరి 25 న కలెక్టరెట్ ముందు ధర్నా

### యన్ పీ ఆర్ డి జిల్లా కార్యదర్శి కె యశోద

**విజేత, మాసాయిపేట :** కేంద్ర, రాష్ట్ర బడ్జెట్లలో వికలాంగుల సంక్షేమనికి 5 శాతం నిధులు కేటాయించాలని, పెన్షన్ 6000 లకు పెంచి వెంటనే అమలు చేయాలని ఫిబ్రవరి 25న కలెక్టరేట్లు ముట్టడి నిర్వహిస్తున్నామని యన్ పీ ఆర్ డి జిల్లా కార్యదర్శి కె యశోద అన్నారు.ఈ రోజు కేవల్ కిషన్ భవన్ వికలాంగుల హక్కుల జాతీయ వేదిక మెదక్ జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి సంఘం జిల్లా కార్యదర్శి కె యశోద మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో వికలాంగుల సంక్షేమనికి 1669. 72 కోట్లు మాత్రమే కేటాయించిందని అన్నారు.నిధుల కేటాయింపులో కేంద్రశీ నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు.2026-27 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టె బడ్జెట్లో వికలాంగుల సంక్షేమనికి నిధుల కేటాయింపు పెంచాలని డిమాండ్ చేశారు. చేయూత పెన్షన్స్ పెంపు కోసం బడ్జెట్లో నిధులు కేటాయించి, పెన్షన్స్ పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 26 నెలలు పూర్తివుతున్న పెన్షన్స్ పెంచడం లేదని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు సహాయ పరికరాల పంపిణి కోసం లబ్ధిదారుల జాబితాలు తయారు అయ్యాయని ఎందుకు పరికరాలు పంపిణి చేయడం లేదని అన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరనికి చెందిన పరికరాలు పూర్తిస్థాయిలో పంపిణి చేయకుండానే 2025-26 ఆర్థిక సంవత్సరనికి దరఖాస్తులు స్వీకరించడం సరైంది కాదని అన్నారు.ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టులను గుర్తించి వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.విబి జిరామ్జి బిల్లు రద్దు చేసి నరేగా చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వికలాంగులపై దాడులు, దౌర్జన్యాలు, వేధింపులు పెరిగిపోతున్నాయని అన్నారు. వాటినీ అరికట్టెందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కేంద్ర రాష్ట్ర, ప్రభుత్వాలు బడ్జెట్ కేటాయింపులు పెంచాలని, పెన్షన్ పెంచాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 25 న దేశవ్యాప్తంగా




కలెక్టర్ కార్యాలయల ముట్టడి నిర్వహిస్తున్నామని తెలిపారు.సమస్యల పరిష్కారం కోసం వికలాంగులు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వై దుర్గ, ఉపాధ్యక్షులు టి యాదగిరి, చంద్రమ్మ, గుమ్మడిదల శ్రీనివాస్, సహాయ కార్యదర్శి కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు .

# జైలు నుంచి విడుదలైన పగడాల నాగరాజుకు ఘన స్వాగతం



**విజేత ఖమ్మం:** గత నెలలో తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్ర శేఖర్ రావుపై సిట్ అధికారులు చేపట్టిన విచారణను నిరసిస్తూ ఖమ్మం నగరంలో ఆందోళన చేస్తున్న బీఆర్ఎస్



నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు పోలీసులు అరెస్టు చేసిన



విషయం తెలిసిందే. వైరా నుంచి ఖమ్మంకు వస్తున్న నాగరాజును పోలీసులు అడ్డుకుని టూ టౌన్ పోలీస్ స్టేషన్కు తరలించి అరెస్టు చేసి రిమాండ్కు పంపారు. సుమారు 22 రోజులుగా ఖమ్మం జిల్లా జైలులో ఉన్న నాగరాజుకు గురువారం బెయిల్ మంజూరవగా, శుక్రవారం ఉదయం విడుదలయ్యారు. జైలు నుంచి బయటకు వచ్చిన నాగరాజుకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కత్తి శ్రీను, నాగేశ్వరరావు, రాజేష్, తిరుమల రావు పూలపొంగు వెంకట్, ఉపేందర్, రమేష్ సహా పలువురు బీఆర్ఎస్ కార్యకర్తలు ఆయనకి పూల మాలలు వేసి ఘనం స్వాగతం పలికారు . నాగరాజు విడుదలతో ఆయన అనుచరుల్లో ఆనందం నెలకొంది.

# జర్నలిస్టులు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్.



**అక్షరవిజేత మహబూబాబాద్ :** మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ చాంబర్ లో శుక్రవారం తెలంగాణ ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ 2026 క్యాలెండర్ను ఆవిష్కరించిన మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అధ్యక్షులు మనోహర్ చౌహాన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ జర్నలిస్టులు గాడి పల్లి శ్రీహరి,చిర్రగోని ఉదయ్,వీరంటి ముఖేష్,సురేష్ ,రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కోటగుళ్లను సందర్శించిన స్టేట్ చైల్డ్ రైట్స్ కమిషన్ సభ్యులు

### స్వామివారికి ప్రత్యేక పూజలు





**విజేత, గణపురం :** గణపురం మండల కేంద్రంలో ని ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళను శుక్రవారం స్టేట్ చైల్డ్ రైట్స్ కమిషన్ సభ్యులు బుర్ర వచన్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ విశిష్టతను ఆయన అడిగి తెలుసుకున్నారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నాగరాజు కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. ఆయన వెంట జిల్లా సంక్షేమాధికారి జి మల్లీశ్వరి, బాలల సంక్షేమ సమితి చైర్ పర్సన్ ఏ అనిల్ చందర్ రావు, డీవీఏహెచ్ఓ ఏ, కుమారస్వామి గణపురం రెండవ ఎస్ఐ గైకవాడ అమూల్య తదితరులున్నారు.

# బిక్య తాండ సర్పంచ్ విజయ్ ని పరామర్శించిన తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా



**విజేత, శివంపేట :** శివంపేట మండల కేంద్రం లోని బిక్యతాండ గ్రామపంచాయతీ సర్పంచ్ విజయ నాయక్ తండ్రి విట్టల్ నాయక్ గత కొన్ని రోజులు నుండి అనారోగ్య సమస్యతో బాధపడుతూ నిన్న రాత్రి మృతి చెందడం జరిగింది ఆ విషయాన్ని తాండవ వసుల ద్వారా తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా సర్పంచ్ విజయ్ నాయక్ పరామర్శించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సుమన్ గ్రామ కమిటీ అధ్యక్షులు మోహన్ నాయక్ కిషన్ నాయక్ పింకు నాయకులు సురేష్ నాస్క లాలు నాయక్ రాజేందర్ నాయక తాండవాసులు తదితరులు పాల్గొన్నారు.

# జుక్కల్ నియోజకవర్గంలో 287వ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు ఘనంగా



**విజేత పిట్లం :** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గ స్థాయి బంజారా ప్రజాప్రతినిధులు, నాయకులు, ఉద్యోగులు మరియు తాండాల ప్రజల ఆధ్వర్యంలో 287వ సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా మహమ్మద్నగర్ మండలం రైతు వేదిక సమీపంలోని సొసైటీ ఫంక్షన్ హాల్లో ఫిబ్రవరి 21న శనివారం ఉదయం 11 గంటలకు భోగ్ బండార్ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. అన్ని పార్టీల బంజారా నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, తాండాల సర్పంచులు, వార్డు సభ్యులు, ఉద్యోగులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాట్రోత్ రవీందర్ నాయక్ (మాజీ ఏఎంసీ డైరెక్టర్, పిట్లం) విజ్ఞప్తి చేశారు.

## రామచంద్రాపురం. పుష్కర ఘాట్ ను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్

సర్పంచులకు పలు సూచనలు చేసిన అదనపు కలెక్టర్





**విజేత వెంకటాపురం. (నూగురు) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని రామచంద్రాపురం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న పుష్కర ఘాట్ ను ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా పుష్కర ఘాట్ కి ఆర్ ఎం బి రోడ్డు నుండి పుష్కర ఘాటు వరకు సీసీ రోడ్డు నిర్మాణం. మరియు విద్యుత్ సరఫరా గురించి చర్చించడం జరిగింది. అనంతరం. వెంకటాపురం మండలంలోని నూతనంగా ఎన్నికైన సర్పంచులకు ఉపసర్పంచులకు పాత్ర పురం రైతు వేదికలో పలు సూచనలు చేశారు. జిల్లా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ సర్పంచులకు శనివారం నుండి జరిగే శిక్షణ తరగతులకు అందరూ హాజరుకావాలని ఆదేశించారు. పంచాయతీ అభివృద్ధికి అందరూ సహకరించి పంచాయతీలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. నిధుల విషయంలో ఏమైనా తప్పిదాలు జరిగితే ఎవరినైనా ఉపయోగించేది లేదని హెచ్చరించారు. వచ్చేది ఎండాకాలం కాబట్టి పంచాయతీలలో నీ టి ఎద్దడి సమస్యలు తలెత్తకుండా చూడాలని అధికారులకు సూచించారు. పలు శాఖల అధికారులు నూతన సర్పంచ్ ఉప సర్పంచ్ తో మాట్లాడి వారి చరవాణి నెంబర్లను ఇవ్వడం జరిగింది పంచాయతీలలో ఏ సమస్య ఉన్న వెంటనే ఆ శాఖ వారికి తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి. వెంకటాపురం తాసిల్దార్ నూతన సర్పంచులు. ఉపసర్పంచ్లు. వార్డు మెంబర్లు మండల శాఖ అధికారులు ఏ ఈ. డిఇ. లు ఏ ఈ ఓ లు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## మీరు జుట్టుకు ఏ హెయిర్ ఆయిల్‌ను వాడుతున్నారు..? జుట్టు స్థితిని బట్టి ఎలాంటి ఆయిల్‌ను వాడితే మంచిది..?



శిరోజాల సంరక్షణకు ప్రస్తుతం అందరూ ప్రాధాన్యతను ఇస్తున్నారు. స్త్రీలే కాదు పురుషులు కూడా తమ కురులను అందంగా మార్చుకుంటున్నారు. అయితే అన్నీ బాగానే పాటిస్తుంటారు కానీ హెయిర్ ఆయిల్ విషయంలోనే సరైన జాగ్రత్తలు తీసుకోరు. దీంతో జుట్టు సమస్యలను ఎదుర్కొంటూ ఉంటారు. అలాగే ఈ ఆయిల్ వల్ల చర్మం కూడా జిడ్డుగా మారుతుంది. ఇక కొందరు ఎప్పుడు పడితే అప్పుడే హెయిర్ ఆయిల్‌ను అప్లై చేస్తుంటారు. కానీ హెయిర్ ఆయిల్ విషయంలోనూ జాగ్రత్తలను పాటించాలి. అప్పుడే శిరోజాలు ఆరోగ్యంగా ఉంటాయి. మన జుట్టుకు అన్ని ఆయిల్స్ సరిపోవు. ఎలాంటి హెయిర్ ఆయిల్ ఎవరికి మేలు చేస్తుంది.. అన్న వివరాలను తెలుసుకుని అప్పుడు ఆయిల్‌ను ఉపయోగించాలి. దీంతో మంచి ఫలితాలు రాబట్టవచ్చని బ్యూటిషియన్లు చెబుతున్నారు. ఇక ఎలాంటి ఆయిల్‌ను జుట్టుకు వాడితే ఏం జరుగుతుందో ఇప్పుడు తెలుసుకుందాం.

### కొబ్బరినూనె..

సాధారణంగా కొబ్బరినూనెను అధిక శాతం మంది జుట్టుకు వాడుతుంటారు. ఇది జుట్టు కుదుళ్ల లోపలికి కూడా వెళ్లగలదు. దీంతో శిరోజాలకు పోషణ లభిస్తుంది. కొబ్బరినూనెలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్, యాంటీ ఫంగల్ గుణాలు ఉంటాయి. దీని వల్ల తలలో ఉండే ఇన్‌ఫెక్షన్లు కూడా తగ్గుతాయి. ఇన్‌ఫెక్షన్ కారణంగా చుండ్రు సమస్యతో బాధపడేవారు కొబ్బరినూనెను వాడితే మంచి ఫలితం ఉంటుంది. ఈ నూనెలో మన జుట్టుకు అవసరం అయ్యే ఎసెన్షియల్ ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. అలాగే విటమిన్లు ఇ, కెలతోపాటు ఐరన్ కూడా లభిస్తుంది. ఇవన్నీ జుట్టుకు పోషణను అందిస్తాయి. కొబ్బరినూనెను జుట్టుకు వాడుతుంటే శిరోజాలు సుతి మెత్తగా మారుతాయి. శిరోజాల ఎదుగుదలకు కొబ్బరినూనె ఎంతో సహాయం చేస్తుంది.

### జొజొబా ఆయిల్..

మార్కెట్‌లో మనకు జొజొబా ఆయిల్ కూడా లభిస్తుంది. జొజొబా అనే మొక్కకు చెందిన గింజల నుంచి ఈ నూనెను తీస్తారు. ఈ మొక్కలు అమెరికాలోని ఎడారుల్లో పెరుగుతాయి. ఈ విత్తనాలను డీర్ నట్స్‌అని కూడా పిలుస్తారు. అమెరికన్లు తమ జుట్టుకు ఎక్కువగా జొజొబా ఆయిల్‌ను ఉపయోగిస్తుంటారు. జుట్టు బాగా పొడిగా మారిన వారు, తరచూ తలంతా పొడిగా మారుతున్న వారు ఈ నూనెను వాడాలి. జిడ్డు చర్మం అయ్యే వారు ఈ నూనెను వాడకూడదు. ఇక శిరోజాల సంరక్షణకు ఆలివ్ ఆయిల్ కూడా ఎంతో మేలు చేస్తుంది. ఇది జుట్టును మంచి కండిషనింగ్‌లో ఉంచుతుంది. గ్రీకులు ఆలివ్ ఆయిల్‌ను అధికంగా ఉపయోగిస్తారు. జుట్టు బాగా పలుచగా ఉన్నవారు, జుట్టు బాగా రాలిపోతున్న వారు ఆలివ్ ఆయిల్‌ను వాడితే మేలు జరుగుతుంది. ఇది శిరోజాల పెరుగుదలకు కావల్సిన పోషణను అందిస్తుంది.

### ఆముదం..


మన పెద్దలు ఎంతో పూర్వం కాలం నుంచి ఆముదాన్ని జుట్టుకు ఉపయోగిస్తున్నారు. దీని వాసన కారణంగా చాలా మంది దీన్ని జుట్టుకు ఉపయోగించరు. కానీ దీన్ని తలకు మర్దనా చేసి 2 గంటల పాటు ఉండి తలస్నానం చేయాలి. ఇలా తరచూ చేస్తుంటే శిరోజాలు నల్లగా మారుతాయి. జుట్టు ఒత్తుగా పెరిగి దృఢంగా ఉంటుంది. ఆముదంతో ఇలా మసాజ్ చేస్తుంటే తలపై ఉండే ఇన్‌ఫెక్షన్లు కూడా తగ్గుతాయి. ఆముదం జుట్టుకు పెట్టడం ఇష్టం లేని వారు ఇలా మసాజ్ చేస్తే చాలు. ఎంతో ప్రయోజనం పొందవచ్చు. అలాగే బాదం నూనె కూడా జుట్టుకు ఎంతో మేలు చేస్తుంది. ఇది జిడ్డు లేని నూనె. జిడ్డు చర్మం ఉన్నవారు ఈ నూనెను తలకు వాడాలి. ఇది జుట్టుకు అవసరం అయిన పోషకాలను అందిస్తుంది. ఈ ఆయిల్‌ల ఓలిక్ యాసిడ్, లినోలిక్ యాసిడ్ ఉంటాయి. ఇవి శిరోజాలను సంరక్షిస్తాయి. జుట్టును ఇన్‌ఫెక్షన్ నుంచి రక్షిస్తాయి. ఇలా జుట్టు రకం, చర్మాన్ని బట్టి ఎవరికి తగిన హెయిర్ ఆయిల్‌ను వారు వాడితే అన్ని రకాలుగా ప్రయోజనాలను పొందవచ్చు.

## క్షయను జయిద్దాం



క్షయ అనుక్షణం భయపెట్టించే అంటువ్యాధి. నాలుగు వేల సంవత్సరాలుగా మానవ మనుగడను శాసిస్తున్న మహమ్మారి. భూమ్మీద క్షయ వ్యాధిగ్రస్తులు అధికంగా ఉన్నది భారతదేశంలోనే. ప్రపంచవ్యాప్తంగా సుమారు కోటి ఎనభై లక్షల మంది టీబీతో బాధపడుతుండగా, అందులో నాలుగో వంతు మనదేశంలోనే ఉండటం ఆందోళనకరం. ప్రతి మూడు నిమిషాలకు ఒక రోగి క్షయతో మరణిస్తున్నట్టు గణాంకాలు చెబుతున్నాయి. ఈ దుస్థితికి కారణం ఈ వ్యాధి గురించి ప్రజల్లో అవగాహన లేకపోవడం. నిర్లక్ష్యం. క్షయ ప్రధానంగా ఊపిరితిత్తులకు సోకినప్పటికీ, ఇతర అవయవాలకు కూడా ప్రమాదం పొంచి ఉంటుంది. కాబట్టి, రోగులను దీర్ఘకాలం పాటు పీడించే ఈ ప్రాణాంతకమైన వ్యాధి పూర్వాపరాలను తెలుసుకోవడం తప్పనిసరి. మనదేశంలో రోజుకు ఎంతోమంది క్షయతో మరణిస్తున్నట్టు ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) లెక్కలు వెల్లడిస్తున్నాయి. అందులోనూ ముఖ్యంగా హెచ్ఐవీ, క్యాన్సర్ రోగులు, ఊపిరితిత్తుల వ్యాధులతో బాధపడే రోగులు ఎక్కువగా ఉన్నట్టు తెలుస్తున్నది. ఇలా ఉంటే 1882 మార్చి 24న క్షయవ్యాధికి కారణమయ్యే సూక్ష్మజీవిని జర్మనీ శాస్త్రజ్ఞుడు రాబర్ట్ కోచ్ కనుక్కొన్నాడు. వ్యాధి నివారణకు శ్రీకారం చుట్టాడు.

# వంతారా ఎంతో వింతేరా..!
















చిన్న పిల్లలకి సహజంగానే జంతువులంటే ఆకర్షణ ఉంటుంది. వాటితో చాలా తొందరగా బంధాన్ని ఏర్పరచుకోగలుగుతారు. వాళ్ల కథల్లోనూ కార్టూన్లలోనూ కూడా ఎప్పుడూ అవే ఉంటాయి. వాటికి ఎలాంటి కష్టమొచ్చినా అయ్యో అని బాధపడిపోతుంటారు. అయితే, అలాంటి ఓ పిల్లాడి అనుబంధమే నేడు 200 ఏనుగులు సహా 2000 దాకా జంతువులను కాపాడే ఓ వన్యప్రాణి సంరక్షణా కేంద్రం ఏర్పాటుకు కారణమైంది. కొన్ని వందల మంది డాక్టర్లు, నిపుణులు వాటి బాగోగులు చూసుకునే బాటయింది. రిలయన్స్ సంస్థల అధినేత ముకేశ్ అంబానీ కుమారుడు అనంత్ అంబానీనే ఆ పిల్లవాడు. ఇక, వింతైన ఆ జంతు ప్రపంచమే గుజరాత్ రాష్ట్రపు జామ్ నగరలో ఉన్న 'వంతారా జూ'! అనంత్ అంబానీకి పన్నెండేండ్ల వయసులో తల్లి నీతాతో కలిసి ఓ ఊరికి వెళుతున్నాడు. అందమైన చెట్లు, పరిగెడుతున్నాయా అనిపించే ఊళ్లూ చూస్తూ కూర్చున్నాడు అనంత్. అదే దారిలో ఓ ఏనుగు పిల్ల కనిపించిందతనికి. ఇంకేం, ఎగిరి గంతేసినంత పనిచేశాడు. కానీ పరిశీలించి చూస్తే పాపం అది ఎంతో ఇబ్బందిగా నడుస్తున్నది. మావటి వాడు దాన్ని ఎలాగోలా తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తున్నాడు. అది చూసిన అనంత్ మనసు చలించిపోయింది. 'పాపం కదా అమ్మా మనం పెంచుకుందామా దాన్ని' అని అడిగాడు. 'సరే నువ్వు జాగ్రత్తగా చూసుకుంటావా మరి'%ౌ%అని అడిగింది తల్లి. 'అవునమ్మా నేను దాన్ని బాగా చూసుకుంటాను' అని చెప్పాడా పిల్లవాడు. అలా ఆ ఏనుగు పిల్ల అనంత్ దగ్గరికి చేరింది. 'దాన్ని తీసుకున్నప్పటికి కనీసం అది ఏం తింటుందో కూడా తెలీదు' అని చెబుతాడు అనంత్. 'మావటి వాడు ఏం చెబితే అదే పెట్టేవాళ్లం. దానికి ఏమైనా అయితే చికిత్స చేయించడానికి కూడా పెద్దగా నిపుణులు అందుబాటులో లేరు. అయితే ఇన్నాళ్లలో మేం చాలా నేర్చుకున్నాం. ఆ ఒక్క ఏనుగే కాదు, ఎన్నో ఆపదలో ఉన్న జంతువులు మా దగ్గర వచ్చి చేరాయి. మరెన్నో గాయాల పాలై, ప్రాణాపాయంలో ఉన్న జీవులు ఇక్కడ కోలుకుని ఆనందంగా ఆడుకుంటున్నాయి. వాటికోసం ఎంతో పరిశోధనలు చేసి వందల సంఖ్యలో నిపుణుల్ని నియమించాం. విభిన్న జాతుల జంతువులు ఇక్కడి అడవిలో చక్కగా తిరుగుతూ ఉండటం చూస్తే ఎవరికైనా ఆనందం కలుగుతుంది' అని తన ఈ ముందడుగు గురించి చెబుతాడు అనంత్. ఇంతకీ వంతారా అంటే ఏమిటో చెప్పలేదు కదూ స్టార్ ఆఫ్ ద ఫారెస్ట్ అడవి చుక్క అని అర్థం! వంతారాలో మొత్తం 43 విభిన్న జాతులకు చెందిన 2000 దాకా జంతువులు ఉన్నాయి. అందులో 200 ఏనుగులు ఉన్నాయి. మంచు చిరుతలు, తెల్ల పులులతో పాటు విభిన్న రకాల చిరుతలు, పులులు, సింహాలు ఇక్కడ తిరుగుతుంటాయి. అనేక రకాల పాములు, మొసళ్లు, జిరాఫీలు, జీబ్రాలు, హిప్పోలు భారత్ సహా ప్రపంచంలోని విభిన్న ప్రాంతాల నుంచి ఇక్కడికి వచ్చి చేరాయి. అంతేకాదు, అంతరించిపోతున్న జాతులుగా ఉన్న దేవాంగ పిల్లి, బట్టమేక పిట్ట, రాబందు, ఒకాపి, కారకల్ లాంటి జంతు, పక్షుజాతులెన్నో ఇక్కడ తమ ఉనికిని పెంపొందించుకునేందుకు ప్రయత్నం చేస్తున్నాయి. గుజరాత్ రాష్ట్రంలోని జామ్ నగర్‌లో మొత్తం 3000 ఎకరాల్లో ఉన్న దీనిలో ఈ జీవులన్నీ తమ కోసం కేటాయించిన విశాలమైన ప్రాంగణాల్లో సంచరిస్తుంటాయి. అడవుల నరికివేత వల్ల తమ స్థావరాలను కోల్పోవడం, వేట, స్మగ్లింగ్ లాంటి రకరకాల ప్రమాదాలకు గురయిన జంతువులే ఇవన్నీ. వేరువేరు ఆరోగ్య సమస్యలతో వచ్చే వాటిని ఇక్కడి నిపుణులైన వైద్యులు పరిశీలిస్తారు. ప్రపంచంలోనే అగ్రశ్రేణి వైద్యులు, జంతు సంరక్షణ నిపుణులతో పాటు న్యూట్రీషనిస్టులు, పాథాలజిస్టుల్లాంటి 500 మంది అంకిత భావం కలిగిన నిపుణుల బృందం వీటి జబ్బులు, గాయాలను నయం చేసేందుకు పనిచేస్తున్నది. క్రూర జంతువులా, సాధు జంతువులా, సరీసృపాలా అన్నదాన్ని బట్టి అన్ని జంతువులకూ స్వేచ్ఛగా సంచరించేందుకు సరిపడా స్థలాన్ని కేటాయిస్తారు. వీటి బాగోగులు ఎప్పటికప్పుడు జాగ్రత్తగా చూసుకునేందుకు 2100 మంది దాకా ఉద్యోగులు ఉన్నారు. 75 యానిమల్ అంబులెన్సులు కూడా ఉన్నాయిక్కడ. వంతారాలో ప్రధాన ఆకర్షణ ఏనుగులే. ఇక్కడ ఉండే 200కు పైగా గజరాజుల సంరక్షణ కోసం 25000 చదరపు అడుగుల్లో ఆసుపత్రి కట్టారు. ఇది ప్రపంచంలోనే అతి పెద్దది. భారీగా ఉండే ఈ జంతువులకు ఆర్థరైటిస్‌లాంటి ఎముకల సమస్యలు ఏర్పడుతుంటాయి. దానికి హైడ్రోథెరపీ అని చేస్తారు. కాళ్ల సమస్యలు, కీళ్ల నొప్పులు ఉండే ఏనుగులు ఇక్కడి హైడ్రోథెరపీ పూల్స్‌లో కొన్ని గంటల పాటు సేదతీరి, సాంత్వన పొందుతుంటాయి. ఇవికాక, ముల్తానీ మట్టి మసాజ్, జకుజీ (బాత్ టబ్ థెరపీ)లాంటివీ వీటి కోసం ఏర్పాటు చేశారు. ఇక, ఇందులో నివసించే జంతువుల ఆరోగ్య పరీక్షల కోసం, శస్త్ర చికిత్సలు, ఇతర చికిత్సల కోసమూ ఏర్పాట్లున్నాయి. ఎక్కడికి కావాలంటే అక్కడికి తీసుకువెళ్లగలిగే పోర్టబుల్ ఎక్స్-రే, లేజర్ మెషీన్‌లు, సీటీ, ఎంఆర్ఐ యంత్రాలు, ఐసీయూ, డయాలిసిస్ కేంద్రం, పాథాలజీ ల్యాబ్, ఆపరేషన్ థియేటర్లు, హైపర్ బారిక్ ఆక్సిజన్ ఛాంబర్లు ఉంటాయి. అల్ట్రాసౌండ్, ఎండోస్కోపీలాంటివి పరీక్షలు చేసే పరికరాలూ ఇక్కడ ఉన్నాయి. కేవలం జంతువులను కాపాడి ఆరోగ్యాన్ని బాగు చేయడమే కాదు, వాటి గురించిన పరిశోధనలు జరిపే ప్రత్యేక విభాగమూ వంతారాలో ఏర్పాటయింది. ఆపదలో ఉన్న జంతువుల సంరక్షణ కోసం ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ కన్జర్వేషన్ ఆఫ్ నేచర్, వరల్డ్ వైల్డ్ లైఫ్ ఫండ్ ఫర్ నేచర్ లతో కలిసి పనిచేస్తున్నది వంతారా. వివిధ దేశాల్లోని జంతు సంరక్షణ కేంద్రాలతో పాటు ముఖ్యంగా మెక్సికో, వెనెజులాల్లో ఉన్న రెస్క్యూ సెంటర్ల భాగస్వామ్యమూ ఉంది. భారత్‌లోని నేషనల్ జూ అథారిటీతోనూ టై అప్ అయ్యింది వంతారా. దేశవ్యాప్తంగా జూ లను ఏర్పాటు చేసేందుకు మంతనాలు చేస్తున్నది. ఇటీవలే ప్రధాని అధికారికంగా ఓపెన్ చేసిన ఇది, త్వరలో ప్రజలకు అందుబాటులోకి రానుంది. 'ఆవులో మూడు కోట్ల దేవతలూ ఉంటారంటారు. నేను ప్రతి ప్రాణిలోనూ దేవుడిని చూస్తాను. వాటికి సేవ చేయడం నిజంగా అదృష్టంగా భావిస్తాను. ఎందుకంటే మనుషులకు సేవ చేసే వాళ్లు చాలామందే ఉంటారు. కానీ నోరులేని ఈ ప్రాణులకు సేవ చేసే వాళు చాలా తక్కువ. అందుకే అలాంటి జంతువుల కోసం ఈ నా ముందడుగు ఉపయోగపడుతుందని ఆశిస్తున్నాను.' అంటూ ప్రేమ పూర్వక గొంతుకతో చెబుతాడు అనంత్. ఆపద నుంచి గట్టెక్కిన ఎన్నో మూగజీవాలకు ఈ నీడ నిజంగా దేవుడి తోడే కదూ!

# కలుపు మొక్కనెలా కలుపుకొని సాగడం?




'మన శత్రువులు వేర్వేరు రూపాలను తీసుకొని ఉండవచ్చు, కానీ మనం మారలేదు. మన పోరాటాలు మారలేదు. అదే డీఎంకే' అని కలైవానర్ అరంగంలో 2024, అక్టోబర్ 5న ఆ పార్టీ ఎంపీ తిరుచ్చి శివ రాసిన ఐదు పుస్తకాలను ఆవిష్కరించిన సందర్భంగా తమిళనాడు రాష్ట్ర ముఖ్యమంత్రి స్టాలిన్ సందేశమిచ్చారు. ప్రఖ్యాత వర్ధమాన సినీ నటుడు, ప్రగతిశీల వాది అయిన ప్రకాష్‌రాజ్ కూడా పాల్గొన్న ఆ సమావేశంలోనే చరిత్రను మార్చడానికి, పుకార్లను వ్యాప్తి చేయడానికి, అసత్యాల ఆయువు పెంచడానికి రాజకీయ శత్రువులు నిరంతరం చేసే ప్రయత్నాలను ఓడించడానికి సత్యాలను ఎప్పటికప్పుడు ప్రజల్లో ఉంచడమే పరిష్కారమని కూడా అన్నారు. నిజమే, సాంఘిక దురాచారాలు, ఆత్మగౌరవం, తమిళ అస్తిత్వం అంశాలపై ఎటువైపు నుంచి దాడి ఎదురైనా, ఏ శక్తులతో తలపడాల్సిన సందర్భం ఎదురైనా డీఎంకే నిర్మాతలైన అన్నాదురై నుంచి కరుణానిధి వరకు పెరియార్ మార్గాన్ని మదిలో ఉంచుకునే జనాన్ని నడిపించారు. జస్టిస్ పార్టీ, ద్రవిడార్ కళగం అనుభవాల నుంచి తమిళనాడు రాష్ట్ర రాజకీయ అస్తిత్వం కోసం ద్రవిడ మున్నేట్ర కళగం చాలా స్పష్టమైన కార్యాచరణనే సుదీర్ఘకాలం ఆచరణాత్మకంగా నమ్ముకున్నది. దానివల్లనే ఒక ప్రాంతీయ పార్టీ ఏడున్నర దశాబ్దాల పాటు క్రియాశీలకంగా మనుగడ సాగించడమే కాదు రాష్ట్ర, దేశ రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేకమైన అధ్యాయాన్ని సంపాదించగలిగింది. అయితే తాజాగా స్టాలిన్ నేతృత్వంలో ఆ పార్టీ ప్రారంభించిన డీలిమిటేషన్ వ్యతిరేక పోరాటంలో దక్షిణాది రాష్ట్రాల హక్కుల నినాదంతో పాటు ఎన్నికల రాజకీయాల్లో తమిళ ఏజెండాను భావోద్వేగ అంశంగా నిలబెట్టి, రాజకీయ విరోధులను నిలువరించాలనే డీఎంకే సహజమైన ఎత్తుగడ కూడా ఇమిడి ఉన్నదనేది ఎవరూ కాదనలేని వాస్తవం. అయితే ఆ పార్టీ ఎత్తుకున్న డీలిమిటేషన్ వ్యతిరేక పోరాటాన్ని, త్రిభాషా విధానానికి నిరసనగా వినిపిస్తున్న వాదనను యూజీసీ ప్రతిపాదనల వెనుక రాష్ట్రాల హక్కుల హననం వైఖరిని తేటతెల్లం చేయడాన్ని సమాఖ్య విధానాన్ని, రాజ్యాంగస్ఫూర్తిని విశ్వసించే వారెవరైనా సమర్థించి తీరవలిసిందే. అయితే, తమిళనాడు ప్రయోజనాలకు, ఆత్మ గౌరవానికి స్వాతంత్ర్యానికి పూర్వం, అనంతరం బలమైన విరోధిగా నిలబడిన కాంగ్రెస్ పార్టీని కూడా తాజాగా ప్రతిపాదిస్తున్న పోరాట జట్టులో కలుపుకొని సాగాలనే అంశంపైనే భిన్నాభిప్రాయాలు వ్యక్తం కాకుండా ఉండలేవు. ఆనాటి మద్రాస్ ప్రెసిడెన్సీలోని అన్యాయమైన విధానాల నుంచి ఇండిపెండెంట్ ఇండియాలో సుదీర్ఘకాలం తమిళనాడు రాష్ట్ర ప్రజలు ఎదుర్కొన్న దుఃఖపూరితమైన అనుభవాలకంటే ఎన్నో రెట్ల ఎక్కువ వేదనను తెలంగాణ రాష్ట్రం అనుభవించిందన్నది చరిత్ర చెప్తున్న సత్యం. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో తమిళనాడులో అమలవుతున్న రిజర్వేషన్లు చెల్లనేరవని న్యాయస్థానాలు తప్పుపట్టడంపైనే పెరియార్ నిప్పుల వర్షం కురిపించారు. కాంగ్రెస్ పార్టీ వైఖరి ఇప్పటికైనా మారిందా అంటే వెయ్యి జీవులను మింగిన రాబందు, మళ్లీ అవకాశం కోసం ఆవు మొహం పెట్టుకొని తిరుగుతున్న విధంగానే ఉన్నది. అందుకే మొన్నటికి మొన్న ఇండియా కూటమిలోనే ఉన్న ఢిల్లీ రాష్ట్ర హక్కుల కోసం పోరాడుతున్న ఆమ్ ఆద్మీ పార్టీని ఓడించేందుకు పావులు కదిపి, బీజేపీ గెలుపునకు సహకరించింది. ఈ కుట్రను స్వయంగా రేవంత్ రెడ్డే బయటపెట్టాడు. ఢిల్లీ ఎన్నికల ఫలితాల అనంతరం కేజ్రీవాల్ పార్టీ ఓటమికి వ్యూహాలు పన్నిందే కాంగ్రెస్ పార్టీ అని బీరాలు పలికాడు. సిరా రాతలు ఆరకముందే దేశ రాజ్యాంగా న్ని బ్రాహ్మణ డాక్యుమెంట్‌గా వర్ణించి, ప్రత్యేక ద్రవిడనాడు దేశమే కావాలంటూ వేర్పాటు ఉద్యమాన్ని రగిలించాడు. దాంతో మొదటి ప్రధాని నెహ్రూ రాజీకి వొచ్చేలా, తొలి రాజ్యాంగ సవరణ జరిగేలా చేసి, స్వతంత్ర దేశంతో అడుగులు కలపడంలోనే హక్కుల పట్ల రాజీలేనితనాన్ని తమిళజాతి చూపించగలిగింది. అదే స్ఫూర్తితో 1949లో మొదలైన డీఎంకే, కాంగ్రెస్ పార్టీ అన్యాయమైన రాజకీయాలను ప్రజల్లో ఎండగడుతూ, ఎట్టకేలకు 1967 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఓడించి అధికారం హస్తగతం చేసుకున్న తొలి ప్రాంతీయ పార్టీగా చరిత్రలో నిలిచింది. ఇలా చాలా స్పష్టాతి స్పష్టంగా తొలి నాటనే తమ రాష్ట్ర ఆత్మగౌరవానికి రాజకీయ శత్రువు కాంగ్రెస్ పార్టీనే అనే కీలక అంశాన్ని సైద్ధాంతికంగా ద్రవిడియన్ భావజాలంలో మిళితం చేసి ప్రజలందరి హృదయాల్లో నాటగలిగింది. అయితే, 2014 నాటికే పూర్తిగా తమిళనాట కాంగ్రెస్ పార్టీని రాజకీయంగా నిర్వీర్యం చేసి, డీఎంకే ఆశ్రిత సంస్థగా లొంగదీసుకోగలిగింది. అయితే డీఎంకే మూల సిద్ధాంతకర్తలైన పెరియార్, అన్నాదురై విశ్వసించిన ప్రజాస్వామ్యం, సామాజిక సమానత్వం, రాష్ట్రాల ఆత్మ గౌరవం తదితర మౌలికమైన రాజ్యాంగ అంశాల పట్ల అధికారంలో ఉన్న రాష్ట్రాలలో ఒక తీరున, విపక్షంలో ఉన్న రాష్ట్రాల్లో మరో తీరున అపరిచితుడు సినిమాలో వలె భిన్న మొహాలతో ప్రవర్తిస్తున్న కాంగ్రెస్ పార్టీని కూడా రాష్ట్రాల హక్కుల సాధన పోరులో కలుపుకొని సాగాలనుకోవడంపై ఏకాభిప్రాయానికి రావడం కష్టం. కాంగ్రెస్ అనే కలుపు మొక్కను కూటమిలో పెట్టుకొని రాష్ట్రాల హక్కుల ఉద్యమాన్ని ప్రాంతీయ రాజకీయశక్తులు కొనసాగించడం ఏమిటనే ఆందోళన వ్యక్తమౌతున్నది. రాజ్యాంగానికి తూట్లు పొడవడంలో, సమాఖ్య స్ఫూర్తికి కళంకం తేవడంలో, కాంగ్రెసేతర గవర్నమెంట్‌లను కూలదోయడంలో, అంతెందుకు బడుగు వర్గాలకు అవకాశాలను దూరం చేయడంలో హస్తం పార్టీ అతి పెద్ద పాపాలపుట్టనే కదా? నంబుద్రీపాద్ నుంచి ఎన్టీఆర్ దాకా దక్షిణ భారతదేశంలో కాంగ్రేసేతర ప్రభుత్వాలను కూల్చివేసిందే కాంగ్రెస్ పార్టీ. డీలిమిటేషన్‌తో పాటు హిందీ భాష, యూజీసీ నిబంధనల వివాదంలో తొలి అడుగు వేసిందే కాంగ్రెస్ పార్టీ కేంద్ర సర్కార్లు. 1937లోనే నాటి మద్రాస్ ప్రెసిడెన్సీలో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ హిందీని బలవంతంగా రుద్దే ప్రయత్నం చేస్తే, మూడేండ్ల పాటు ఉధృతంగా వ్యతిరేక పోరాటం నడిచింది. దానివల్లనే హిందీ, ఇంగ్లీష్‌లను అధికార భాషలుగా గుర్తించారు. మళ్లీ 15 ఏండ్ల తర్వాత హిందీని ఇదే కాంగ్రెస్ పార్టీ సర్కార్ జాతీయ అధికార భాషగా ప్రకటించే ప్రయత్నం చేసింది. అయితే తమిళనాడు వ్యతిరేకతకు జడిసి 1963 అధికార భాషా చట్టంలో హిందీతో పాటు ఇంగ్లీష్ ను చేర్చారు. అలాగే, 2009, 2011లో రాష్ట్రాల విద్యాహక్కులు హరించే ప్రయత్నం కాంగ్రెస్ చేసిం ది. పశ్చిమబెంగాల్, తమిళనాడు నిరసించడంవల్లనే వెనక్కి తగ్గారు. ఇలాంటి ధోరణిలో బీజేపీ, కాంగ్రెస్ దొందూ దొందే. అంతెందుకు రిజర్వేషన్ల కోసమే ప్రత్యేక ద్రవిడనాడు పోరాటం చేసిన తమిళనాడు రాష్ట్ర మేధావులు, నేతలకు.. ప్రత్యేక దేశం గా, అనంతరం ప్రత్యేక రాష్ట్రంగా వర్ధిల్లిన తెలంగాణపై కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎలా దాడి చేసి, ఐదున్నర దశాబ్దాలు ఎలా అడుగడుగునా వంచించిందో చరిత్ర సాక్షిగా తెలియకుండా ఉండదు. తమిళనాడు కంటే తెలంగాణ, డీఎంకే కంటే బీఆర్ఎస్ ఎన్నో రెట్లు ఎక్కువ నిర్బంధాన్ని, నష్టాన్ని, కష్టాలను కాంగ్రెస్, బీజేపీల వల్ల అనుభవించాయి. ఎంతో వైవిధ్యమైన ఉన్నతమైన చరిత్రనూ, త్యాగాలనూ తెలంగాణ ప్రజలు పండించారు. కానీ, తెలంగాణలో హస్తం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నామినేటెడ్ నుంచి మంత్రివర్గ విస్తరణ వరకు, ప్రతి పైసా ఖర్చుపెట్టడం కోసం 37 సార్లు ఢిల్లీ వెళ్లి, గాంధీల అనుమతి తీసుకునే పరిస్థి తి ఏర్పడింది. ఇది త్యాగాల తెలంగాణ ఆత్మగౌరవాన్ని ఢిల్లీలోని కాంగ్రెస్ పెద్దలు బలితీసుకోవడం కాదా? ఇలా ఇంకా మారని, మళ్లీ కేంద్రంలో అధికారంలోకి వస్తే ప్రాంతీయ రాజకీయ శక్తులను వేటాడుతామని కేజ్రీవాల్ ఉదాహరణతో తేటతెల్లం చేస్తున్న కాంగ్రెస్‌ను కలుపుకొని సాగడం వల్ల ప్రాం తీయ పార్టీలకు, రాష్ట్రాలకు ముప్పే. బీఆర్ఎస్, డీఎంకే తదితర పార్టీల పుట్టుక, సుదీర్ఘ పోరాటం, త్యాగాల వెనుక ప్రాంతీయ ఆకాంక్షలున్నాయి. కాబట్టి డీఎంకే తాజా పోరాట ఎజెండాలో ఎంత న్యాయమున్నదో, జట్టులో కపట కాంగ్రెస్‌ను కలుపుకొనిపోవడంలో అంతే నష్టమున్నది. పైగా అధికారంలో ఉన్నంత మాత్రాన తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి లాంటి ఢిల్లీ దళారీ పాలకుల నేతృత్వంలో రాష్ట్రాల హక్కుల సాధన పోరు రెండో సమావేశం జరపాలని నిర్ణయించడం ప్రజాస్వామ్యవాదులకు ఎబ్బెట్టుగా అనిపిస్తున్నది. డీఎంకే, బీఆర్ఎస్ తలపెట్టిన పోరాటాన్ని, కాంగ్రెస్ కలుపుమొక్కను తీసేసి కొనసాగించగలిగితే, ఈ జట్టులో అధికారంలో లేకపోయినా సరే మిగతా ప్రాంతీయ పార్టీలు, సంఘాలు, మేధావులను భాగస్వామ్యులుగా మార్చగలిగితే మంచిది.

## మీరు ఎయిర్‌టెల్ సిమ్ వాడుతున్నారా? మీకో భారీ ఆఫర్.. అదేంటో తెలిస్తే ఎగిరి గంతులేస్తారు!




మీరు అర్హులైతే మీరు యాక్సిస్ బ్యాంక్ వెబ్‌సైట్ లేదా ఎయిర్‌టెల్ థాంక్స్ యాప్‌ను సందర్శించడం ద్వారా ఈ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. దీని వార్షిక రుసుము రూ. 500. కానీ మీరు ఒక సంవత్సరంలో రెండు లక్షల.. భారతి ఎయిర్‌టెల్ భారతదేశంలోని అతిపెద్ద టెలికాం కంపెనీలలో ఒకటి. ప్రీపెయిడ్-పోస్ట్‌పెయిడ్ సేవలతో పాటు, కంపెనీ బ్రాడ్‌బ్యాండ్ నెట్‌వర్క్‌ను కూడా అందిస్తుంది. మీరు మొబైల్ రీఛార్జ్, బ్రాడ్‌బ్యాండ్ బిల్లు లేదా %ఖుం% రీఛార్జ్‌పై చాలా ఆదా చేయాలనుకుంటే అద్భుతమైన ఆఫర్ అందిస్తోంది. ప్రతి రీఛార్జ్‌పై 25 శాతం వరకు క్యాష్‌బ్యాక్ పొందవచ్చని చాలా మంది వినియోగదారులకు తెలియదు. ఎయిర్‌టెల్, యాక్సిస్ బ్యాంక్‌తో భాగస్వామ్యంతో ఎయిర్‌టెల్ యాక్సిస్ బ్యాంక్ క్రెడిట్ కార్డ్‌ను ప్రవేశపెట్టింది. ఈ కార్డు ప్రత్యేకత ఏమిటంటే, రీఛార్జ్‌ల వంటి యుటిలిటీ చెల్లింపులపై మీరు బంపర్ క్యాష్‌బ్యాక్ పొందుతారు. మీరు ఎయిర్‌టెల్ రీఛార్జ్‌లపై ఆదా చేయాలనుకుంటే ఈ కార్డ్ మీకు సరైన ఎంపిక అవుతుంది. దీనితో ఇతర కంపెనీల రీఛార్జ్‌లపై కూడా డిస్కౌంట్లు అందిస్తోంది. ఎయిర్‌టెల్ థాంక్స్ యాప్ సహాయంతో సబ్‌స్క్రైబర్లు రీఛార్జ్ చేసుకోవాలి. అలాగే ఎయిర్‌టెల్ యాక్సిస్ బ్యాంక్ క్రెడిట్ కార్డ్‌తో చెల్లిస్తే ఎయిర్‌టెల్ సేవలకు రీఛార్జ్ చేయడం ద్వారా ఫ్లాట్ 25 శాతం క్యాష్‌బ్యాక్ అందుబాటులో ఉంటుంది. అదే సమయంలో ఇతర రీఛార్జ్‌లపై 10 శాతం క్యాష్‌బ్యాక్ ప్రయోజనం కూడా అందిస్తోంది. ఈ క్యాష్‌బ్యాక్ 60 రోజుల్లో ప్రాసెస్ చేయబడుతుంది. అలాగే నేరుగా క్రెడిట్ స్టేట్‌మెంట్‌లో భాగం అవుతుంది.

### స్విగ్గీ-జొమాటోలో కూడా..

క్రెడిట్ కార్డ్ ప్రత్యేకత ఏమిటంటే దాని సహాయంతో Zomato, Swiggy, Bigbasket వంటి ప్లాట్‌ఫామ్‌లలో చెల్లింపు చేస్తే కస్టమర్‌లు 10 శాతం క్యాష్‌బ్యాక్ పొందుతారు. దీని సహాయంతో పెట్రోల్, డీజిల్‌పై కూడా 1 శాతం సర్‌ఛార్జ్ కూడా మాఫీ అవుతుంది. ఈ విధంగా రీఛార్జ్‌పై పొదుపు చేయడమే కాకుండా మీరు ఫుడ్ డెలివరీ, కిరాణా షాపింగ్‌లో కూడా డబ్బు ఆదా చేయవచ్చు. మీరు అర్హులైతే మీరు యాక్సిస్ బ్యాంక్ వెబ్‌సైట్ లేదా ఎయిర్‌టెల్ థాంక్స్ యాప్‌ను సందర్శించడం ద్వారా ఈ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. దీని వార్షిక రుసుము రూ. 500. కానీ మీరు ఒక సంవత్సరంలో రూ. 2 లక్షల కంటే ఎక్కువ ఖర్చు చేస్తే మీరు ఈ రుసుము చెల్లించాల్సిన అవసరం లేదు. ఇది కాకుండా మీరు సులభంగా రూ.500 కంటే ఎక్కువ ఆదా చేయవచ్చు.

## అమెజాన్‌కు పోటీగా ఫ్లిప్‌కార్ట్ గోట్ సేల్.. అదిరే ఆఫర్లతో..




అమెజాన్‌కు పోటీగా ఫ్లిప్ కార్ట్ గోట్ సేల్‌ను అందిస్తోంది. వివిధ రకాల ఎలక్ట్రానిక్స్‌పై భారీ డిస్కౌంట్స్ లభిస్తుంది. స్మార్ట్ ఫోన్స్, టీవీలు, సౌండ్ బార్స్ వంటివి అతి తక్కువ ధరకే మీ సొంతం చేసుకోవచ్చు. ఇంకో ప్రత్యేకత ఏమిటంటే ఈ సేల్ అమెజాన్ ప్రైమ్ డే సేల్ మాదిరి కాకుండా అందరికీ అందుబాటులో ఉంది. అమెజాన్‌లో ప్రస్తుతం ప్రైమ్ డే సేల్ నడుస్తోంది. దీనికి పోటీగా ఫ్లిప్‌కార్ట్ గోట్ సేల్ ప్రారంభించింది. ఈ సేల్ ఈ నెల 17 వరకు కొనసాగుతుంది. దీన్ని ప్రత్యేకత ఏమిటంటే ఈ సేల్ అందరికీ అందుబాటులో ఉంది. అంటే ఎలాంటి సభ్యత్వం అవసరం లేదు. కానీ అమెజాన్ ప్రైమ్ డే సేల్ ప్రైమ్ సభ్యులకు మాత్రమే అందుబాటులో ఉంది. గోట్ సేల్‌లో వినియోగదారులు స్మార్ట్‌ఫోన్‌లు, వైర్‌లెస్ పరికరాలు, టాబ్లెట్‌లు, ల్యాప్‌టాప్‌లు సహా అనేక ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులపై భారీ డిస్కౌంట్స్ పొందవచ్చు. పవర్ బ్యాంకులు, స్మార్ట్ గాడ్జెట్‌లు, కెమెరాలు ఫ్లిప్‌కార్ట్ గోట్ సేల్‌లో అతి తక్కువ ధరకే వస్తున్నాయి. ఫ్లిప్‌కార్ట్ ప్లస్ సభ్యులకు శుక్రవారం నుంచే ఈ సేల్ అందుబాటులోకి వచ్చింది. దీంతో వారికి ముందుగానే షాపింగ్ చేసే అవకాశం లభించింది. ఈ సేల్‌లో బంపర్ డిస్కౌంట్‌లు, బ్యాంక్ ఆఫర్‌లను పొందవచ్చు. ఈ సేల్‌లో భాగంగా ఫ్లిప్‌కార్ట్ అనేక పెద్ద బ్యాంకులతో జతకట్టింది. వీటిలో యాక్సిస్ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ ఉన్నాయి. ఈ బ్యాంకుల కార్డులను ఉపయోగిస్తే 10 శాతం తక్షణ డిస్కౌంట్ లభిస్తుంది. అదనంగా వినియోగదారులు ఫ్లిప్‌కార్ట్ సూపర్‌కాయిన్‌లను ఉపయోగించడం ద్వారా ఖర్చును తగ్గించుకోవచ్చు. అలాగే కొన్ని యూపీఐ చెల్లింపులలపై అదనపు డిస్కౌంట్‌లు అందుబాటులో ఉంటాయి.

### ప్రముఖ బ్రాండ్‌లపై భారీ డిస్కౌంట్లు

ఈ సేల్ ద్వారా యాపిల్, శామ్‌సంగ్, నథింగ్ వంటి బ్రాండ్‌ల ఉత్పత్తులపై భారీ డిస్కౌంట్‌లు లభిస్తున్నాయి. యాపిల్ ఐఫోన్ 16 లాంచ్ ధర రూ. 79,900.. కానీ ఈ సేల్‌లో రూ. 59,999 ధరకే కొనుగోలు చేయవచ్చు. మోటోరోలా ఎడ్జ్ 60 ప్రో రూ. 29,999కు ఉండగా.. ఈ సేల్‌లో రూ. 27,999కే కొనుగోలు చేయవచ్చు. నథింగ్ ఫోన్ 3ఏ ప్రో, నథింగ్ ఇయర్ సిరీస్, సీఎంఎఫ్ బడ్స్ ప్రో 2, నథింగ్ పవర్ 140%ఛార్జర్ అన్నీ తక్కువ ధరకే మీ సొంతం చేసుకోవచ్చు. ఈ సేల్‌లో మీ హోమ్ పార్టీని గ్రాండ్‌గా చేసుకోవడానికి మంచి సౌండ్ బార్‌ను కొనుగోలు చేయవచ్చు. ఎందుకంటే వీటిపై భారీ డిస్కౌంట్స్ లభిస్తున్నాయి. థామ్సన్ సౌండ్ బార్ సిరీస్ రూ. 2999 నుండి ప్రారంభమవుతుంది. ఎంఐవీఐ యొక్క సౌండ్ బార్ సిస్టమ్ రూ. 5,499కే అందుబాటులోకి వచ్చింది. మంచి ఆఫర్స్ ఉన్నాయి కాబట్టి మీరు ఓ లుక్కేసి నచ్చింది కొనేయండి.

## అమెజాన్ ప్రైమ్ డే సేల్.. వీటిపై 70శాతం డిస్కౌంట్స్..




అమెజాన్ ప్రైమ్ డే సేల్‌లో అతితక్కువ ధరకే ఎలక్ట్రానిక్ వస్తువులు లభిస్తున్నాయి. వివిధ రకాల ఫోన్లు, టీవీలు, ల్యాప్‌టాప్‌లపై భారీ డిస్కౌంట్స్ ఉన్నాయి. ఈ సేల్ ఈ నెల 14తో ఎండ్ కానుంది. ఇంకా ఒక్క రోజే ఉంది కాబట్టి మీకు కావాల్సిన దానికి తక్కువ ధరకే సొంతం చేసుకోండి.. అమెజాన్ ప్రైమ్ డే సేల్ కొనసాగుతోంది. జూలై 12న ప్రారంభమైన ఈ సేల్ సోమవారం వరకు జరగనుంది. ఈ సేల్‌లో స్మార్ట్‌ఫోన్‌లు, టీవీలు, ఏసీలు, ఫ్రిజ్‌లు, ల్యాప్‌టాప్‌లు సహా అనేక ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులపై భారీ డిస్కౌంట్స్ లభిస్తున్నాయి. అమెజాన్ ఈ సేల్‌లో అందుబాటులో ఉన్న ఆఫర్‌లను వెల్లడించింది. వన్ ప్లస్, సామ్‌సంగ్, ఐక్యూ, యాపిల్ వంటి బ్రాండ్‌ల నుండి ఫోన్‌లపై భారీ ఆఫర్స్ ప్రకటించింది. ఈ సేల్‌లో వన్ ప్లస్ 13%, వన్ ప్లస్13, వన్ ప్లస్13%, వన్ ప్లస్ నార్డ్ 5, వన్ ప్లస్ నార్డ్ 5%, శామ్‌సంగ్ గెలాక్సీ%వీ%36, శామ్‌సంగ్ గెలాక్సీ 24, గెలాక్సీ %ూ%24 ప్లస్ , గెలాక్సీ 24 అల్ట్రా, ఐక్యూ 13, ఐక్యూ 10, ఐక్యూ 10 లైట్, రెడ్‌మీ నోట్ 14, రెడ్‌మీ నోట్ 14 ప్రో వంటి ఫోన్లపై అమెజాన్ బిగ్ డిస్కౌంట్స్ అందిస్తుంది. వీటితో అనేక ఫోన్‌ల కొనుగోలుపై వేల రూపాయలు ఆదా చేసుకోవచ్చు. అమెజాన్ ప్రైమ్ డే సేల్‌లో స్మార్ట్‌ఫోన్‌లతో పాటు టాబ్లెట్‌లు, ల్యాప్‌టాప్ లను కూడా తక్కువ ధరకే సొంతం చేసుకోవచ్చు. లెనోవా, డెల్, హెచ్‌పీ, ఏసర్ వంటి బ్రాండ్‌ల నుండి ల్యాప్‌టాప్‌లపై మంచి డిస్కౌంట్లు లభిస్తాయి. అమెజాన్ ప్రైమ్ డే సేల్‌లో, శామ్‌సంగ్, ఎల్‌జీ, డైకిన్, వోల్టాస్, బ్లూస్టార్ వంటి బ్రాండ్‌ల నుండి విండో, స్ప్లిట్ ఏసీలపై మంచి ఆఫర్స్ అందుబాటులో ఉన్నాయి. ప్రతి బ్రాండ్ యొక్క 1 టన్ను, 1.5 టన్ను లేదా 2 టన్ను ఏసీలను తక్కువ ధరకే కొనుగోలు చేయవచ్చు. ఈ సేల్‌లో ఫ్రిజ్‌లు, వాషింగ్ మెషీన్‌లు మొదలైన వాటిని గొప్ప డిస్కౌంట్‌లతో మీ సొంతం చేసుకోవచ్చు. వినియోగదారులు 12 నెలల పాటు అంటే ఏడాది పాటు అమెజాన్ ప్రైమ్ సభ్యత్వాన్ని పొందుతారు. అదే సమయంలో అమెజాన్ ప్రైమ్ లైట్ ఏడాదికి రూ. 799 ఖర్చవుతుంది. స్టాండర్డ్ ప్రైమ్ సభ్యత్వం యొక్క వార్షిక ప్లాన్ రూ. 1,499గా ఉంది. నెలవారీ ప్లాన్ గురించి చెప్పాలంటే, స్టాండర్డ్ ప్లాన్ నెలకు రూ. 299 నుండి ప్రారంభమవుతుంది.

## ఈ బైక్ ఫుల్ ట్యాంక్‌తో 780 కి.మీ మైలేజీ.. ఫీచర్స్, ధర ఎంతో తెలుసా..?



హోండా యునికార్న్‌లో పూర్తిగా డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్‌ను ఏర్పాటు చేశారు. దీనితో పాటు హెడ్‌ల్యాంప్‌లు, సర్వీస్ రిమైండర్, 15 వాట్ల టైప్ ఛార్జింగ్ పోర్ట్ కూడా ఈ మోటార్‌సైకిల్‌లో అందించింది. ఈ బైక్‌లో గేర్..గత సంవత్సరం చివరిలో కొత్త మోడల్ హోండా యునికార్న్‌ను భారత మార్కెట్లో ప్రవేశపెట్టారు.

మార్కెట్లో అందుబాటులో ఉన్న ఇతర బైక్‌లకు గట్టి పోటీనిచ్చేలా ఈ మోటార్‌సైకిల్‌లో అనేక కొత్త ఫీచర్లను చేర్చింది కంపెనీ. హోండా యునికార్న్ గత 20 సంవత్సరాలుగా మార్కెట్లో ఉంది. అయితే ఈ 20 సంవత్సరాలలో ఆటోమేకర్లు మోటార్ సైకిల్ డిజైన్‌లో ఎటువంటి మార్పులు చేయలేదు. హోండా యునికార్న్ ధర ఎంత? ఈ బైక్‌లో మీరు పొందే అప్‌డేట్ ఫీచర్ల గురించి తెలుసుకుందాం.

### ఈ లక్షణాలు హోండా యునికార్న్‌లో..

హోండా యునికార్న్‌లో పూర్తిగా డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్‌ను ఏర్పాటు చేశారు. దీనితో పాటు హెడ్‌ల్యాంప్‌లు, సర్వీస్ రిమైండర్, 15 వాట్ల టైప్ ఛార్జింగ్ పోర్ట్ కూడా ఈ మోటార్‌సైకిల్‌లో అందించింది. ఈ బైక్‌లో గేర్ పొజిషన్ ఇండికేటర్, ఎకో ఇండికేటర్ కూడా ఉన్నాయి. మోటార్‌సైకిల్‌లోని ఈ కొత్త ఫీచర్లతో ఈ బైక్ అమ్మకాల ద్వారా హోండా తన మార్కెట్ వాటాను పెంచుకోవాలనుకుంటోంది.

### హోండా యునికార్న్ శక్తి ఏమిటి?

ఈ హోండా బైక్‌లో 163 సిసి సింగిల్ సిలిండర్, ఫ్యూయల్ ఇంజెక్టెడ్ పెట్రోల్ ఇంజిన్ ఉంది. ఈ బైక్‌లోని ఈ ఇంజిన్ 13 బిహెచ్‌పి పవర్‌ని ఇస్తుంది. అలాగే 14.6 ఎన్‌ఎమ్ టార్క్ ఉత్పత్తి చేస్తుంది. ఈ బైక్ ఇంజిన్‌లో 5-స్పీడ్ గేర్‌బాక్స్ ఉంది. దీనితో పాటు, 2 (ఆన్-బోర్డ్ డయాగ్నస్టిక్స్ 2) కూడా ఇన్‌స్టాల్ చేసింది. దీని కారణంగా ఈ బైక్ పరిమితి కంటే ఎక్కువ కాలుష్యం చేయదు. హోండా యునికార్న్ క్లెయిమ్ చేసిన మైలేజ్ లీటరుకు 60 కిలోమీటర్లు. దీని ఇంధన సామర్థ్యం 13 లీటర్లు. దీనిని పూర్తిగా ఛార్జ్ చేస్తే 780 కిలోమీటర్ల వరకు నడపవచ్చని నివేదికలు చెబుతున్నాయి.

### హోండా యునికార్న్ కొత్త మోడల్ ధర ఎంత?

ముంబైలో హోండా యునికార్న్ కొత్త మోడల్ ఆన్-రోడ్ ధర రూ. 1.34 లక్షల నుండి ప్రారంభమై రూ. 1.45 లక్షల వరకు ఉంటుంది. ఈ కొత్త హోండా బైక్ మార్కెట్లో మూడు రంగు ఎంపికలతో లభిస్తుంది. ఇది మ్యాట్ యాక్సిస్ గ్రే మెటాలిక్, పెర్ల్ ఇగ్నియస్ బ్లాక్, రేడియంట్ రెడ్ మెటాలిక్ కలర్లలో లభిస్తుంది.

## మీ ఫోన్ బ్యాక్ కవర్‌లో బ్యాంకు కార్డులు, నోట్లను పెడుతున్నారా? పెద్ద ప్రమాదమే!







కొన్నిసార్లు మీ ఫోన్ అధిక ఉష్ణోగ్రత కారణంగా వేడెక్కవచ్చు. ఎక్కువ సేపు ఎండలో ఫోన్ వాడకుండా ఉండండి. ఫోన్ ఛార్జ్‌లో ఉన్నప్పుడు ఏ కారణం చేతనైనా గేమింగ్ లేదా ఫోన్‌ని ఉపయోగించడం మానుకోండి. ఛార్జింగ్ పెట్టే సమయంలో వాడితే ఫోన్..

మీరు మీ ఫోన్ వెనుక కవర్‌పై నోటు, డబ్బు లేదా ఏదైనా పేపర్ వస్తువును ఉంచినట్లయితే జాగ్రత్తగా ఉండండి. లేకపోతే మీరు పెద్దగా నష్టపోవచ్చు. మీ ఫోన్ పేలిపోవచ్చు. గత కొన్ని నెలలుగా మొబైల్ ఫోన్లు పేలిపోతున్న కేసులు నమోదవుతున్నాయి . మీరు చేసే చిన్న చిన్న పొరపాట్లే దీనికి కారణమని చెప్పవచ్చు. వెలువడుతున్న నివేదికల ప్రకారం.. ఏటీఎం కార్డు, మెట్రోకార్డు, నగదును మొబైల్ వెనుక కవర్‌లో ఉంచుకోవడం కూడా ఖరీదైన, చౌక ఫోన్‌లు పేలడానికి ఒక కారణమని తెలుస్తోంది.

స్మార్ట్‌ఫోన్ వేడెక్కడానికి చాలా కారణాలు ఉన్నాయి. ఫోన్ మందపాటి కవర్‌తో ఉండటమే దీనికి ప్రధాన కారణం. దీనితో పాటు, కవర్ లోపల అనేక రకాల వస్తువులను ఉంచడం. మీరు ఫోన్‌పై మందపాటి వెనుక కవర్‌ను ఉంచి, ఆ కవర్‌పై వస్తువులను ఉంచినప్పుడు, గాలి గుండా వెళ్లేందుకు ఖాళీ ఉండదు. దీంతో ఫోన్ వేడెక్కడంతోపాటు పేలిపోయే అవకాశాలున్నాయని చెబుతున్నారు టెక్ నిపుణులు.

చాలా మందికి మెట్రో కార్డ్, కరెన్సీ నోటు లేదా ఇతర వస్తువులను ఫోన్ వెనుక కవర్‌పై ఉంచడం అలవాటు ఉంటుంది. కొంతమంది ఇది అదృష్టం అని భావిస్తుంటారు. కొందరికి వేరే కారణాలు ఉంటాయి. ఫోన్ కవర్‌పై చాలాసార్లు పేపర్ లేదా డబ్బు ఉంచితే, వైర్‌లెస్ ఛార్జింగ్‌లో సమస్య వస్తుంది. మీ ఈ అలవాటు మిమ్మల్ని ప్రమాదంలో పడేస్తుంది. ఫోన్‌ను ఛార్జింగ్ చేస్తున్నప్పుడు అది పూర్తిగా ఛార్జ్ అయ్యే వరకు పక్కన పెట్టాలి. ఛార్జింగ్‌లో ఉన్నప్పుడు ఫోన్‌ని ఉపయోగిస్తే, ఫోన్ వేడెక్కడం, పేలిపోయే ప్రమాదం ఉంది.

వీటిని గుర్తుంచుకోండి: మీకు ఫోన్‌లో బ్యాక్ కవర్ అవసరమైతే సన్నని, పారదర్శక కవర్ ఉంచండి. వైర్‌లెస్ ఛార్జింగ్‌లో సమస్య ఉండదు. ఫోన్ ఓవర్ హీటింగ్ సమస్యకు అతిపెద్ద కారణాలలో ఒకటి ఫోన్ కవర్ మందంగా ఉండటం, అలాగే ఫోన్ కవర్‌పై డబ్బు, ఏటీఎం కార్డ్, మెట్రో కార్డ్ ఉంచడం. మరొక కంపెనీ ఛార్జర్‌ని ఉపయోగించడం లేదా లోకల్ ఛార్జర్‌తో ఫోన్‌ను ఛార్జ్ చేయడం వల్ల మీ ఫోన్ హీట్ అవుతుంది. దీంతో ఫోన్ పేలిపోతుంది.

కొన్నిసార్లు మీ ఫోన్ అధిక ఉష్ణోగ్రత కారణంగా వేడెక్కవచ్చు. ఎక్కువ సేపు ఎండలో ఫోన్ వాడకుండా ఉండండి. ఫోన్ ఛార్జ్‌లో ఉన్నప్పుడు ఏ కారణం చేతనైనా గేమింగ్ లేదా ఫోన్‌ని ఉపయోగించడం మానుకోండి. ఛార్జింగ్ పెట్టే సమయంలో వాడితే ఫోన్ పేలిపోయే ప్రమాదం ఎక్కువ. ఫోన్‌ను ఛార్జ్ చేస్తున్నప్పుడు. దాని కవర్‌ను తీసివేయడం మంచిది.

ఫోన్ పేలిపోయే ముందు ఇలా చేయండి: మీ ఫోన్ వేడెక్కడం ప్రారంభించినప్పుడు వెంటనే దాన్ని స్విచ్ ఆఫ్ చేసి చల్లబరచండి. కొంత సమయం తరువాత ఫోన్‌ను ఆన్ చేసి దాన్ని ఉపయోగించండి. ఆ తర్వాత కూడా ఫోన్ వేడెక్కుతుంటే, ఫోన్ సెట్టింగ్‌లలో ఏ యాప్ ఎంత బ్యాటరీని ఉపయోగిస్తుందో చెక్ చేసి క్లియర్ చేయండి. అనవసరమైన అప్లికేషన్ ఉంటే, వెంటనే ఫోన్ నుండి అన్‌ఇన్‌స్టాల్ చేయండి.

## వచ్చే రెండు వారాల్లో 6 రోజులు బ్యాంకులు బంద్



వారపు సెలవులు మినహా, అన్ని సెలవులు స్థానికంగా ఉంటాయి. వీటికి ఒక రాష్ట్రం నుండి మరొక రాష్ట్రానికి సంబంధం లేదు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తో సహా భారతదేశం అంతటా ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకులకు రెండవ.. వచ్చే వారం దేశంలోని వివిధ ప్రాంతాలలో 6 రోజుల బ్యాంకు సెలవులు ఉండబోతున్నాయి. వచ్చే వారం భారతదేశంలోని వివిధ రాష్ట్రాల్లో బెహ్ దింఖ్లామ్, హరేలా పండుగ, తిరోత్ సింగ్ వర్ధంతి, కేర్ పూజ, వారపు సెలవులు వంటి అనేక బ్యాంకు సెలవులు ఉన్నాయి. ప్రత్యేకత ఏమిటంటే, వారపు సెలవులు మినహా, అన్ని సెలవులు స్థానికంగా ఉంటాయి. వీటికి ఒక రాష్ట్రం నుండి మరొక రాష్ట్రానికి సంబంధం లేదు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తో సహా భారతదేశం అంతటా ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకులకు రెండవ, దీనితో పాటు, ఈ సంవత్సరం జూలైలో మొత్తం ఏడు జాబితా చేయబడిన బ్యాంకు సెలవులు ఉన్నాయి. వచ్చే వారం ఏ రాష్ట్రంలో ఏ తేదీ సెలవు ఉంటుందో తెలుసుకుందాం.

### వచ్చే వారం బ్యాంకులకు సెలవులు:

జూలై 14 (సోమవారం) బెహ్ దింఖ్లాం మేఘాలయలోని జైంతియా తెగ జరుపుకునే బెహ్ దింఖ్లాం సందర్భంగా షిల్లాంగ్‌లో బ్యాంకులు మూసి ఉంటాయి.

జూలై 16 (బుధవారం) హరేలా ఉత్తరాఖండ్‌లోని కుమావున్ ప్రాంతం మరియు హిమాచల్ ప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాలలో జరుపుకునే హరేలా పండుగ సందర్భంగా డెహ్రాడూన్‌లోని బ్యాంకులు మూసివేయబడతాయి.

జూలై 17 (గురువారం) షిల్లాంగ్‌లో బ్యాంకులు మూసి ఉంటాయి. ఖాసీ ప్రజల ముఖ్యులలో ఒకరైన తిరోత్ సింగ్ వర్ధంతి సందర్భంగా బ్యాంకులకు సెలవు.

జూలై 19 (శనివారం) కేర్ పూజ త్రిపురలో జరుపుకునే కేర్ పూజ సందర్భంగా అగర్తలాలో బ్యాంకులు మూసివేయబడతాయి.

ఇక ఆ వారంలో వరుసగా 2 రోజుల సెలవులు.. తెరపైకి సరికొత్త డిమాండ్

జూలై 20 (ఆదివారం) భారతదేశం అంతటా బ్యాంకులు మూసి ఉంటాయి.

జూలై 26 (శనివారం) నాల్గవ శనివారం కారణంగా భారతదేశం అంతటా బ్యాంకులకు సెలవు.

జూలై 27 (ఆదివారం) సాధారణంగా భారతదేశం అంతటా బ్యాంకులు మూసి ఉంటాయి.

జూలై 28 (సోమవారం) ద్రుక్పా త్షే-జే ద్రుక్పా త్షే-జే కోసం గాంగ్‌టక్‌లోని బ్యాంకులు బంద్. ఇది టిబెటన్ చంద్ర క్యాలెండర్‌లోని ఆరవ నెల నాల్గవ రోజున వచ్చే బౌద్ధ పండుగ.

అయితే ఈ బ్యాంకు సెలవులు అన్ని రాష్ట్రాలకు వర్తించవు. ఆయా రాష్ట్రాల్లో పండగలు, ఇతర కార్యక్రమాలను బట్టి బ్యాంకులు మూసి ఉంటాయని గమనించండి.

## జస్ట్ రూ.166తో కేవలం పదేళ్లలోనే కోటీశ్వరులు అయిపోవచ్చు..! ఈ ప్లాన్ ఫాలో అయిపోండి చాలు..



జుగల్ కాగ్రాడా అనే మ్యూచువల్ ఫండ్ డిస్ట్రిబ్యూటర్, పెట్టుబడి సలహాదారు 10 ఏళ్లలో కోటి రూపాయలు సంపాదించే ప్లాన్ గురించి వివరించారు. 12 శాతం వార్షిక రాబడితో, నెలవారీ పెట్టుబడి ద్వారా ఈ లక్ష్యాన్ని చేరుకోవచ్చు. రూ.5000 నుండి రూ.21000 వరకు వివిధ పెట్టుబడి ప్రణాళికల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.. కేవలం 10 ఏళ్లలో రూ.1 కోటి సంపదను కూడబెట్టుకోవచ్చు అంటే నమ్ముతారా? చాలా మంది నమ్మకపోయినా.. ఇది సాధ్యమే. మ్యూచువల్ పెట్టుబడి సలహాదారు అయిన జుగల్ కాగ్రాడా లింక్డ్‌ఇన్ ప్లాన్ గురించి వివరించారు. ఆ పోస్ట్ వైరల్‌గా మారింది. మధ్యతరగతి వాళ్లు స్థిరంగా పెట్టుబడి పెట్టే క్రమశిక్షణను పెంపొందించుకుంటే అటువంటి ఆర్థిక లక్ష్యం సాధ్యమే అంటున్నారు. పదేళ్లలో కోటి రుపాయలు కూడబెట్టుకోవడంపై ఆయన ఒక ప్లాన్ వివరించారు. 12 శాతం వార్షిక రాబడితో సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ ఉపయోగించి వివిధ నెలవారీ పెట్టుబడి ప్రణాళికలను పంచుకున్నారు. 25 సంవత్సరాలకు నెలకు రూ.5,000 = రూ.1 కోటి 15 సంవత్సరాలకు నెలకు రూ.13,000 = రూ.1 కోటి 10 సంవత్సరాలకు నెలకు రూ.21,000 = రూ.1 కోటి నెలకు రూ.5,000 అంటే రోజుకు రూ.166 మాత్రమే. నిజానికి చాలా మంది మధ్యతరగతి వారు రోజుకు రూ.166లను దుబారా ఖర్చులకు సులువుగా వాడేస్తుంటారు. అలా కాకుండా అవే రూ.166 లను పెట్టుబడిగా పెడితే.. కోటీశ్వరులు కావొచ్చు. అయితే ఇందు కోసం స్థిరమైన పెట్టుబడి పెట్టాలి. పెట్టుబడి రాబడి కాలక్రమేణా అదనపు రాబడిని ఉత్పత్తి చేసే సమ్మేళనం శక్తి సంపద సృష్టిలో కీలక పాత్ర పోషిస్తుంది. "ప్రజలు ఆదాయం లేకపోవడం వల్ల ధనవంతులుగా మారరు. వారికి ప్రణాళిక లేకపోవడం వల్ల వారు విఫలమవుతారు. మార్కెట్ తిరోగమనాల సమయంలో పెట్టుబడులను నిలిపివేయకుండా కూడా ఆయన హెచ్చరించారు. అస్థిరత క్రమశిక్షణ కలిగిన పెట్టుబడిదారులకు ప్రయోజనం చేకూరుస్తుందని అన్నారు. "తక్కువ ధరలు అంటే మీరు అదే డబ్బుకు మరిన్ని యూనిట్లను పొందుతారు. ఆ విధంగా మీరు సంపదను వేగంగా పెంచుకుంటారు" అని ఆయన జోడించారు.

# భారతదేశంతో జత కట్టిన అమెరికా.. గ్లోబల్ హబ్‌గా భారత్..!



భారతదేశం - అమెరికా నేతృత్వంలోని పాక్స్ సిలికా కూటమిలో చేరింది. సెమీకండక్టర్లు (చిప్స్), కృత్రిమ మేధస్సు (AI) వంటి కీలకమైన ఖనిజాల కోసం ప్రపంచ సరఫరా గొలుసును భద్రపరచడానికి, బలోపేతం చేయడానికి ఈ కూటమిని రూపొందించారు. అమెరికా డిసెంబర్ 2025లో పాక్స్ సిలికాను ప్రారంభించింది. భారత్‌లో అమెరికా రాయబారి సెర్గియో గోర్, కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ సమక్షంలో చారిత్రాత్మక భారత్ -- అమెరికా ఒప్పందంపై సంతకం చేశారు. శుక్రవారం (ఫిబ్రవరి 20, 2026)న భారతదేశం -- అమెరికా నేతృత్వంలోని పాక్స్ సిలికా కూటమిలో చేరింది. సెమీకండక్టర్లు (చిప్స్), కృత్రిమ మేధస్సు (AI) వంటి కీలకమైన ఖనిజాల కోసం ప్రపంచ సరఫరా గొలుసును భద్రపరచడానికి, బలోపేతం చేయడానికి ఈ కూటమిని రూపొందించారు. అమెరికా డిసెంబర్ 2025లో పాక్స్ సిలికాను ప్రారంభించింది. పాక్స్ సిలికా అనే పేరుకు ఒక ప్రత్యేకత ఉంది. పాక్స్ అంటే శాంతి, స్థిరత్వం అని అర్థం, అయితే సిలికా అంటే సిలికాన్, ఇది ఆధునిక కంప్యూటర్ చిప్‌లకు కీలకమైన ముడి పదార్థం. ఈ కూటమి సాంకేతిక స్థిరత్వం, సురక్షితమైన డిజిటల్ భవిష్యత్తు వైపు ఒక కీలకమైన అడుగును సూచిస్తుంది. సెమీకండక్టర్లు, AI సంబంధిత కీలకమైన ఖనిజాల సరఫరా గొలుసులను మరింత సురక్షితంగా చేయడం దీని లక్ష్యం. జూ౦×ణ-19 మహమ్మారి, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల తరువాత, చిప్స్, సాంకేతిక పరికరాల సరఫరా ఎంపిక చేసిన కొన్ని దేశాలపై ఎక్కువగా ఆధారపడాల్సి వస్తుంది. ఈ నేపథ్యంలో ఈ ఒప్పందం కీలకంగా మారనుంది. చైనా సాంకేతిక ఆధిపత్యాన్ని తగ్గించడానికి ఈ కూటమి ఏర్పడిందని అధికారికంగా ప్రకటించనప్పటికీ, విశ్లేషకులు ఇదే దాని లక్ష్యం అని భావిస్తున్నారు. ప్రపంచ సెమీకండక్టర్, ఎలక్ట్రానిక్స్ సరఫరా గొలుసులో చైనా ప్రధాన పాత్ర పోషించింది. అందువల్ల రష్యాకు బదులుగా భారతదేశం ఈ రంగంలో కొత్త రాజుగా ఉద్భవించవచ్చు. పాక్స్ సిలికా అలయన్స్ అనేది మిత్రదేశాల మధ్య విశ్వసనీయ నెట్‌వర్క్‌ను సృష్టించే ప్రయత్నం. తద్వారా కీలకమైన సాంకేతిక వనరులు, ముడి పదార్థాల సరఫరా కోసం ఏదైనా ఒక దేశంపై ఆధారపడటాన్ని తగ్గిస్తుంది. ఈ చొరవ అమెరికా ఇండో-పసిఫిక్ వ్యూహం, సాంకేతికత ఆధారిత భాగస్వామ్య నమూనాలో ఒక భాగంగా పరిగణించడం జరుగుతుంది. అమెరికా నేతృత్వంలోని ఈ సంకీర్ణంలో ఇప్పటికే జపాన్, దక్షిణ కొరియా, ఆస్ట్రేలియా, సింగపూర్, ఇజ్రాయెల్, ఖఖ, ఖతార్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వంటి దేశాలు ఉన్నాయి. ఈ దేశాలన్నీ సాంకేతిక ఆవిష్కరణలు, చిప్ ఉత్పత్తి, పరిశోధన వంటి కీలకమైన ఖనిజ వనరులలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. భారతదేశం చేరిక ఈ సమూహాన్ని మరింత బలోపేతం చేస్తుంది. ఎందుకంటే ఇది వేగంగా ప్రముఖ డిజిటల్ ఆర్థిక వ్యవస్థగా, ప్రపంచ సాంకేతిక కేంద్రంగా స్థిరపడుతుంది. ఈ గ్రూపులో చేరడానికి భారతదేశాన్ని ఇటీవల ఆహ్వానించారు. ఇది భారతదేశ సెమీకండక్టర్ మిషన్, ూ× రంగానికి ఒక ప్రధాన అవకాశంగా పరిగణిస్తున్నారు. సెమీకండక్టర్ ఉత్పత్తిని ప్రోత్సహించడానికి భారత ప్రభుత్వం ఇప్పటికే వివిధ విధానాలను అమలు చేసింది. పాక్స్ సిలికా అలయన్స్‌లో చేరడం వల్ల భారతదేశానికి సాంకేతిక సహకారం, పెట్టుబడి, పరిశోధన భాగస్వామ్యాలు, సరఫరా గొలుసు డిమాండ్ కోసం కొత్త అవకాశాలు లభిస్తాయి. ఇది దేశంలో చిప్ తయారీ, డిజైన్, ూ×-ఆధారిత స్టార్టప్ పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేసే అవకాశం ఉంది.

# 6 నెలల గరిష్ఠానికి క్రూడ్ ఆయిల్ ధరలు..! పెరుగుదలకు కారణాలు ఇవే!




అమెరికా, ఇరాన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలతో ముడి చమురు ధరలు ఆరు నెలల గరిష్ట స్థాయికి చేరాయి. భౌగోళిక రాజకీయ అనిశ్చితి మార్కెట్‌ను తీవ్రంగా ప్రభావితం చేస్తోంది. సరఫరా అంతరాయాలు, హార్ముజ్ జలసంధి లో సైనిక విన్యాసాలు ధరల పెరుగుదలకు కారణమవుతున్నాయి. అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు దాదాపు ఆరు నెలల గరిష్ట స్థాయికి పెరిగాయి. భౌగోళిక రాజకీయ అనిశ్చితి మార్కెట్ సెంటిమెంట్‌పై ప్రభావం చూపింది. సరఫరా అంతరాయాల గురించి పెట్టుబడిదారులు జాగ్రత్తగా ఉన్నారు. ఫిబ్రవరి 20న, వీజశలో మార్చి గడువు ముగిసిన ముడి చమురు ధర ప్రారంభ లాభం తర్వాత బ్యారెల్‌కు దాదాపు రూ.6,050 వద్ద స్థిరంగా ట్రేడవుతోంది. ఇంతలో ప్రపంచ మార్కెట్లో బ్రెంట్ ముడి చమురు 71.99 డాలర్లకి చేరుకుంది, వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ (ఔ×) దాదాపు 67.05 డాలర్లకి చేరుకుంది. ఈ వారం బ్రెంట్ దాదాపు 6 శాతం, ఔ× 5 శాతం కంటే ఎక్కువ లాభపడింది. 1015 రోజుల్లోగా అణు ఒప్పందంపై చర్చలు జరపాలని ఇరాన్ పై ఒత్తిడి తెస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇచ్చిన అల్టిమేటం ఈ పెరుగుదలకు ప్రధాన కారణం. మధ్యప్రాచ్యంలో అమెరికా తన సైనిక ఉనికిని కూడా పెంచింది, ఇది దీర్ఘకాలిక సంఘర్షణకు అవకాశం పెంచింది. అదనంగా హార్ముజ్ జలసంధిలో ఇరాన్, రష్యా సంయుక్త నావికా విన్యాసాలు, నిలిచిపోయిన అణు చర్చలు రిస్క్ ప్రీమియంలను పెంచాయి. ఈ సముద్ర మార్గం ప్రపంచంలోని చమురు సరఫరాలో దాదాపు 20 శాతానికి కీలకమైనది. ఇంతలో నిలిచిపోయిన రష్యా-ఉక్రెయిన్ శాంతి చర్చలు సరఫరా అంతరాయాల గురించి కూడా ఆందోళనలను లేవనెత్తుతున్నాయి. అమెరికా, చైనాలలో ముడి చమురు నిల్వలు తగ్గుముఖం పడుతుండటంతో మార్కెట్ బిగుతుగా ఉందని విశ్లేషకులు చెబుతున్నారు, అయితే OPEC+ ఉత్పత్తిని పెంచాలని యోచిస్తోందని విశ్లేషకులు చెబుతున్నారు. అయినప్పటికీ భౌగోళిక రాజకీయ నష్టాలు ధరలకు మద్దతు ఇస్తున్నాయి. ూాూవీజూ సెక్యూరిటీస్ నిపుణుల అభిప్రాయం ప్రకారం.. WTI 55 డాలర్ల నుండి బలమైన రికవరీని సాధించింది. ప్రస్తుతం మార్కెట్ బుల్లిష్ ట్రెండ్‌లో ఉంది, కానీ అస్థిరత కొనసాగవచ్చు.

# పతంజలికి భారీ లాభాలు.. ధనవంతులైన పెట్టుబడిదారులు.. విదేశీ కంపెనీలకు గట్టి పోటీ




రోజువారీ వినియోగ ఉత్పత్తులలో విదేశీ బ్రాండ్లు ఇప్పుడు తీవ్ర పోటీని ఎదుర్కొంటున్నాయి. భారతదేశ దంత సంరక్షణ విభాగంలో సగానికి పైగా పతంజలి కోల్‌గేట్‌ను అధిగమించిందని స్వామి రామ్‌దేవ్ స్పష్టం చేశారు. రాబోయే ఐదు సంవత్సరాలలో పతంజలి దేశంలో తిరుగులేని నంబర్ వన్ బ్రాండ్‌గా అవతరిస్తుందని ఆయన పేర్కొన్నారు.. FMCG దిగ్గజం పతంజలి ఫుడ్స్ డిసెంబర్ త్రైమాసికంలో చారిత్రాత్మక, ఆకట్టుకునే పనితీరును కనబరిచింది. ఇటీవల విడుదలైన ఫలితాల ప్రకారం, కంపెనీ మొత్తం ఆదాయం రూ.10,000 కోట్లను అధిగమించింది. ఇది 16.5 శాతం బలమైన పెరుగుదల. ఇది ఏ త్రైమాసికానికైనా అత్యధిక స్థాయి. లాభాలు కూడా 60 శాతం భారీగా పెరిగాయి. వినియోగ వస్తువుల మార్కెట్‌లో పతంజలి మన దైనందిన జీవితంలో ఒక ముఖ్యమైన భాగంగా మారింది. కంపెనీ మొత్తం ఆదాయంలో ఖీవీజ+ వ్యాపారం 30 శాతానికి పైగా దోహదపడింది. ఇది దాని వ్యాపార నమూనాలో గణనీయమైన సానుకూల మార్పును ప్రతిబింబిస్తుంది. గృహ, వ్యక్తిగత సంరక్షణ వ్యాపారం కూడా రూ.628 కోట్ల ఆదాయాలను, సుమారు 25 శాతం మార్జిన్‌లను నమోదు చేసింది.

### లక్ష్యం రూ. లక్ష కోట్ల మార్కెట్ క్యాప్:

పతంజలి భవిష్యత్తు వ్యూహాల గురించి చర్చిస్తూ, స్వామి రాందేవ్ కంపెనీ ప్రస్తుత మార్కెట్ క్యాప్ సుమారు రూ.57,000 కోట్లు అని పేర్కొన్నారు. రాబోయే మూడు సంవత్సరాలలో రూ.1 లక్ష కోట్లకు చేరుకోవాలని ఆయన లక్ష్యంగా పెట్టుకున్నారు. అంతేకాకుండా అదే సమయంలో కంపెనీ మొత్తం టర్నోవర్‌ను రూ.1 లక్ష కోట్లకు పెంచాలని కూడా లక్ష్యంగా పెట్టుకుంది. దేశీయ మార్కెట్లో తన పట్టును బలోపేతం చేసుకోవడం, పతంజలిని ప్రపంచంలోనే అతిపెద్ద స్వదేశీ ఖీవీజ+ కంపెనీగా మార్చడం ఈ కంపెనీ ప్రాథమిక లక్ష్యం. లాభదాయకతకు సంబంధించి రాబోయే మూడు సంవత్సరాలలో ఐదు వేల కోట్ల రూపాయల జుదీ×ుణాని చేరుకోవాలనే దృఢమైన ప్రణాళిక ఉంది. తినదగిన నూనె సరఫరాను మెరుగుపరచడానికి తాటి తోటలను అరవై వేల హెక్టార్ల నుండి 1.10 లక్షల హెక్టార్లకు విస్తరించారు.

### విదేశీ కంపెనీలకు గట్టి పోటీ:

రోజువారీ వినియోగ ఉత్పత్తులలో విదేశీ బ్రాండ్లు ఇప్పుడు తీవ్ర పోటీని ఎదుర్కొంటున్నాయి. భారతదేశ దంత సంరక్షణ విభాగంలో సగానికి పైగా పతంజలి కోల్‌గేట్‌ను అధిగమించిందని స్వామి రామ్‌దేవ్ స్పష్టం చేశారు. రాబోయే ఐదు సంవత్సరాలలో పతంజలి దేశంలో తిరుగులేని నంబర్ వన్ బ్రాండ్‌గా అవతరిస్తుందని ఆయన పేర్కొన్నారు. సెప్టెంబర్‌లో ప్రభుత్వం దంత, జుట్టు సంరక్షణ వంటి ముఖ్యమైన ఉత్పత్తులపై +ూ రేటును 18 శాతం నుండి కేవలం 5 శాతానికి తగ్గించింది. ఈ గణనీయమైన పన్ను ఉపశమనం నుండి పతంజలి ప్రత్యక్షంగా ప్రయోజనం పొందింది. ఇది గత 30 సంవత్సరాలలో దాని ఉత్తమ పనితీరుకు దారితీసింది. గృహ, వ్యక్తిగత సంరక్షణ విభాగంలో కంపెనీ లాభాల మార్జిన్లు కూడా స్థిరంగా బలమైన స్థాయిలను కొనసాగించాయి.

### పెట్టుబడిదారులకు అద్భుతమైన రాబడి:

స్టాక్ మార్కెట్ పై పెట్టుబడిదారుల విశ్వాసం. పతంజలి ఫుడ్స్ దీర్ఘకాలికంగా అద్భుతమైన రాబడితో పెట్టుబడిదారులను సంపన్నం చేసింది. నేడు స్టాక్ రూ.531 వద్ద ముగిసింది. గత నెలలో స్టాక్ 5.93% లాభపడింది. అయితే పదేళ్ల కాలంలో ఇది అద్భుతమైన 6750% లాభాన్ని ఆర్జించింది.

# కొత్త రకం స్కామ్.. ఐటీ రిటర్న్స్ ఆలస్యమంటూ దోచేస్తున్నారు! ముఖ్యంగా..




పన్ను వాపసులలో జాప్యం కారణంగా మోసగాళ్లు నకిలీ సందేశాలు, కాల్స్‌తో ప్రజలను లక్ష్యంగా చేసుకుంటున్నారు. ఆదాయపు పన్ను శాఖ అధికారులుగా నటిస్తూ ూూ, బ్యాంక్ వివరాలను డిమాండ్ చేస్తున్నారు. ఎటువంటి తెలియని లింక్‌లపై క్లిక్ చేయవద్దని, వ్యక్తిగత సమాచారం పంచుకోవద్దని ఐటీ శాఖ హెచ్చరించింది. వాపసులలో జాప్యం జరుగుతుందనే నివేదికల మధ్య మోసగాళ్ళు ఇప్పుడు నకిలీ సందేశాలు, ఇమెయిల్‌లు, కాల్‌ల ద్వారా ప్రజలను లక్ష్యంగా చేసుకుంటున్నారు. ఆదాయపు పన్ను శాఖ అధికారులుగా నటిస్తూ ఈ వ్యక్తులు పన్ను చెల్లింపుదారుల నుండి ూూలు, బ్యాంక్ వివరాలను డిమాండ్ చేస్తున్నారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో, ఆదాయపు పన్ను శాఖ ప్రజలు తెలియని లింక్‌లపై క్లిక్ చేయవద్దని లేదా వారి వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవద్దని హెచ్చరించింది. నకిలీ సందేశాలు తరచుగా చిన్న స్పెల్లింగ్ తప్పులను కలిగి ఉంటాయని, నిజమైన వెబ్‌సైట్‌ల వలె కనిపించే నకిలీ లింక్‌లను అందిస్తాయని ఆ శాఖ వివరించింది. వీటిపై క్లిక్ చేయడం వలన గుర్తింపు దొంగతనం, బ్యాంక్ మోసం లేదా వ్యక్తిగత సమాచారం దుర్వినియోగం జరిగే అవకాశం ఉంది. పన్నుకు సంబంధించిన ఏదైనా సమాచారాన్ని అధికారిక వెబ్‌సైట్ ఒఒఒ.అఅఎశీఎముఇ.స్త్రశీఙ.ఱఅలో మాత్రమే తనిఖీ చేయాలని ఆ శాఖ స్పష్టంగా పేర్కొంది. ఇమెయిల్, ూవీ లేదా సోషల్ మీడియా ద్వారా వచ్చే రీఫండ్ అప్‌డేట్ లింక్‌లను నమ్మవద్దు. స్కామర్లు మీ రీఫండ్ నిలిచిపోయిందని, మీ రిటర్న్ అసంపూర్ణంగా ఉందని లేదా తక్షణ ధృవీకరణ అవసరమని పేర్కొంటూ సందేశాలను పంపుతారు. సందేశాలు తరచుగా "ఎమర్జెన్సీ రియాక్షన్ నీడ్" "రిఫండ్ పెండింగ్" లేదా "జరిమానా విధించబడుతుంది" వంటి బెదిరింపు పదాలను ఉపయోగిస్తారు. ఒక వ్యక్తి లింక్‌పై క్లిక్ చేసిన తర్వాత, వారు వారి పాన్ నంబర్, బ్యాంక్ వివరాలు, ూూని అడిగే నకిలీ వెబ్‌సైట్‌కు మళ్లిస్తారు.

### ఎలా ఫిర్యాదు చేయాలి?

పాస్‌వర్డ్ లేదా బ్యాంక్ వివరాలను ఎప్పుడూ పంచుకోవద్దు.

అధికారిక పోర్టల్‌లో మాత్రమే అన్ని సమాచారాన్ని తనిఖీ చేయండి.

మీకు ఏదైనా అనుమానాస్పద సందేశం వస్తే, దానిని web-manager@incometax.gov.in కు నివేదించండి.

అలాగే incident@cert-in.org.in కు కాపీని పంపండి.

సహాయం కోసం, హెల్ప్‌లైన్ నంబర్ 1800 103 0025 లేదా 080-46122000 ని సంప్రదించండి.

మీ ఇ-ఫైలింగ్ ఖాతా హ్యాక్ చేయబడిందని మీరు భావిస్తే, వెంటనే పోలీసులకు లేదా సైబర్ సెల్‌కు ఫిర్యాదు చేయండి. https://cybercrime.gov.in లో ఆన్‌లైన్‌లో FIR దాఖలు చేయండి.

# అతి తక్కువ పెట్టుబడి.. నెలకు రూ.60 వేల ఆదాయం! యువత కోసం సూపర్ బిజినెస్



రూ.50 వేల పెట్టుబడితో యువతకు స్వయం ఉపాధి కల్పించే ూ× రెజ్యూమె, డిజిటల్ ప్రొఫైల్ సేవలు మంచి వ్యాపారంగా మారాయి. ఉద్యోగార్థులలో ప్రొఫెషనల్ రెజ్యూమెలకు పెరుగుతున్న డిమాండ్, ూ× టూల్స్ సహాయంతో తక్కువ ఖర్చుతో ఇంటి నుంచే నెలకు రూ.30-60 వేలు సంపాదించవచ్చు. రూ.50 వేల పెట్టుబడితో యువత స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయడానికి కొత్త తరహా వ్యాపార అవకాశాలు అందుబాటులోకి వస్తున్నాయి. ముఖ్యంగా డిజిటల్ యుగంలో ఉద్యోగాల కోసం పోటీ పెరుగుతుండటంతో ూ× ఆధారిత రెజ్యూమే అండ్ డిజిటల్ ప్రొఫైల్ సేవలు మంచి వ్యాపార అవకాశంగా మారుతున్నాయి. తక్కువ పెట్టుబడితో ప్రారంభించగల ఈ సేవలు ప్రస్తుతం విద్యార్థులు, ఉద్యోగార్థులలో మంచి డిమాండ్ పొందుతున్నాయి ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే సమయంలో ప్రొఫెషనల్ రెజ్యూమే, ూూ-ఫ్రెండ్లీ జ౦, ాఱఅనివ౦×అ ప్రొఫైల్ వంటి అంశాలు కీలకంగా మారాయి. అయితే వీటిని సరిగ్గా తయారు చేయడం చాలా మందికి రాకపోవడం యువతకు వ్యాపార అవకాశంగా మారింది. ూ× టూల్స్, డిజైన్ ప్లాట్‌ఫారమ్‌ల సహాయంతో వేగంగా, నాణ్యమైన రెజ్యూమేలు తయారు చేసి సేవలుగా అందించవచ్చు. ఈ వ్యాపారం ప్రారంభించడానికి సుమారు రూ.50 వేల పెట్టుబడి సరిపోతుందని నిపుణులు చెబుతున్నారు. ల్యాప్‌టాప్, ఝుఅఝు లేదా ఇతర ూ× టూల్స్ సబ్‌స్క్రిప్షన్, చిన్న వెబ్‌సైట్, సోషల్ మీడియా ప్రమోషన్ ప్రధాన ఖర్చులు. ఇంటి నుంచే ఈ వ్యాపారాన్ని నిర్వహించుకోవడం ప్రత్యేక ఆకర్షణగా మారింది. ఆదాయం పరంగా చూస్తే, ఒక్క రెజ్యూమేకు రూ.300 నుంచి రూ.1,000 వరకు వసూలు చేసే అవకాశం ఉంది. రోజుకు 2--3 ఆర్డర్లు వచ్చినా నెలకు రూ.30 వేల నుంచి రూ.60 వేల వరకు సంపాదించే అవకాశముందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. డిజిటల్ నైపుణ్యాలు ఉన్న యువతకు ఇది తక్కువ రిస్క్, అధిక డిమాండ్ కలిగిన వ్యాపారంగా నిపుణులు సూచిస్తున్నారు. సరైన మార్కెటింగ్, నాణ్యమైన సేవలతో ఈ చిన్న ప్రయత్నం పెద్ద ఆదాయ వనరుగా మారే అవకాశం ఉందని చెబుతున్నారు.

# కార్ల వెనుక 1.2, 2.4 నంబర్లు ఎందుకు ఉంటాయో తెలుసా? చాలా మందికి తెలియని సీక్రెట్ ఇదే!




కార్ల వెనుక కనిపించే 1.2, 1.5, 2.4 వంటి నంబర్లను మీరు చూసే ఉంటారు. కార్ల వెనుక ఈ నంబర్లు ఎందుకు ఉంటాయోనని మీరెప్పుడైనా ఆలోచించారా ఈ నంబర్ల వెనుక అసలు రహస్యం దాగి ఉంది? వాటి అర్థం ఏంటో తెలుసుకుందాం.. కార్లకు రకరకాల నంబర్లు ఉంటాయి. కానీ వాటి అర్థం కూడా రకరకాలుగా ఉంటాయి. కారు తయారు చేసేటప్పుడు కంపెనీలు వాటి కెపాసిటీ. దాని మోడల్ వంటివి నంబర్స్‌ను కారుపై ఇస్తుంటాయి. సాధారణంగా మీరు కారు వెనుకాల కొన్ని నంబర్లు ఉంటాయి. అవి ఎందుకు ఉంటాయోనని, వాటి అర్థం ఏంటని మీరెప్పుడైనా ఆలోచించారా? కార్ల వెనుక భాగంలో 1.2, 1.5, 2.4 వంటి నంబర్లు తరచుగా కనిపిస్తాయి. చాలామంది వీటిని కారు మోడల్ నంబర్లుగా భావిస్తారు. అయితే ఇవి నిజానికి వాహనం ఇంజిన్ కెపాసిటీని లీటర్లలో సూచిస్తాయి. బైకుల విషయంలో ఇంజిన్ సామర్థ్యాన్ని జజ (క్యూబిక్ సెంటీమీటర్లు)లో కొలుస్తారు. అదేవిధంగా కార్ల విషయంలో ఇంజిన్ సామర్థ్యాన్ని లీటర్లలో తెలియజేస్తారు. ఈ లీటర్ నంబర్‌ను 1000తో గుణించడం ద్వారా ఆ కారు ఇంజిన్ జజ సామర్థ్యం తెలుస్తుంది. ఉదాహరణకు కారు వెనుక 1.2 అని ఉంటే అది 1200 జజ ఇంజిన్‌ను సూచిస్తుంది. 2.4 అని ఉంటే అది 2400 జజ ఇంజిన్‌ను కలిగి ఉందని అర్థం. సాధారణంగా ఈ నంబర్ ఎంత ఎక్కువగా ఉంటే కారు ఇంజిన్ అంత ఎక్కువ శక్తిని ఉత్పత్తి చేస్తుంది. మీ సాలరీ అకౌంట్ మారిందా ఈ చిన్న పొరపాటుతో PF డబ్బులు నిలిచిపోవచ్చు! 1000 జజ కంటే ఎక్కువ సామర్థ్యం ఉన్న ఇంజిన్లను లీటర్లలో చెప్పడం సర్వసాధారణం. 2400 జజ ఇంజిన్ అని చెప్పడం కంటే 2.4 లీటర్ ఇంజిన్ అని చెప్పడం సులభంగా, ప్రీమియంగా ఉంటుంది. అందుకే పెద్ద ఇంజిన్‌లకు లీటర్ల కొలమానాన్ని ఉపయోగిస్తారు.

# ఇలాంటి సిమ్ కార్డు మోసం మీకెప్పుడైనా జరిగిందా? జాగ్రత్త!



ప్రతి ఒక్కరికి సిమ్ కార్డు ఉంటుంది. కానీ కొందరిపై ఒకటి కంటే సిమ్ కార్డులు ఉంటాయి. మరి కొందరికి ఒకే సిమ్ కార్డు ఉన్నప్పటికీ వారి ఆధార్‌పై ఎక్కువ సిమ్ కార్డులు ఉన్నట్లు చూపిస్తుంటుంది. కానీ వాడేది ఒకే సిమ్. మరి ఇలా ఎందుకు జరుగుతుందో తెలిస్తే మీరే షాకవుతారు.. ప్రస్తుత డిజిటల్ యుగంలో, మొబైల్ ఫోన్‌లు, సిమ్ కార్డులు మన దైనందిన జీవితంలో అంతర్భాగంగా మారాయి. కొత్త సిమ్ కార్డు పొందడం, నెట్‌వర్క్ సమస్యలను పరిష్కరించుకోవడం వంటివి సాధారణ విషయాలు. అయితే ఈ ప్రక్రియలో ఆధార్ కార్డు దుర్వినియోగం పెరిగి, మనకు తెలియకుండానే మన పేరు మీద అదనపు సిమ్ కార్డులు నమోదవడం ఆందోళన కలిగించే విషయం. ఇటీవల చాలా మంది తమ ఆధార్‌పై అనధికార సిమ్ కార్డులు ఉన్నాయని కనుగొని షాక్‌కు గురవుతున్నారు.

**ఎలా జరుగుతుంది ఈ మోసం?**

సాధారణంగా ఒక వ్యక్తి కొత్త సిమ్ కార్డు కోసం దరఖాస్తు చేసినప్పుడు ఆధార్ కార్డు జిరాక్స్ కాపీని సమర్పిస్తారు. కొన్ని సందర్భాల్లో ఈ కాపీలు దుర్వినియోగం అవుతాయి. ఒక కాపీని పక్కన పెట్టి దానిని ఉపయోగించి మోసగాళ్లు అదనపు సిమ్ కార్డులను పొందవచ్చు. ఈ సిమ్ కార్డులను అక్రమ కార్యకలాపాలకు ఉపయోగించినప్పుడు అసలు ఆధార్ కార్డుదారుడు చట్టపరమైన చిక్కుల్లో పడే ప్రమాదం ఉంది. చాలా మంది తమ పేరు మీద కేవలం ఒక సిమ్ మాత్రమే ఉన్నదని భావిస్తారు. కానీ వాస్తవానికి వారి ఆధార్‌పై పదుల సంఖ్యలో సిమ్ లు నమోదు చేసి ఉండవచ్చు.

**ప్రభుత్వం అందించిన పరిష్కారం: ూూఖీజూూ పోర్టల్:**

ఇలాంటి మోసాలను అరికట్టడానికి, పౌరుల భద్రతను నిర్ధారించడానికి భారత ప్రభుత్వం ``ఖఎఏశీజూ.ఖఅఎష్ణుతీయిఖ్ఫ్రఅ.స్త్రశీఙ.ఱఅ అనే ప్రత్యేక వెబ్‌సైట్‌ను ప్రారంభించింది. ఈ టెలికాం ఎనాలిసిస్ ఫర్ ఫ్రాడ్ మేనేజ్‌మెంట్ అండ్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ (TAFCOP) పోర్టల్ వినియోగదారులకు తమ ఆధార్ నంబర్‌పై ఎన్ని మొబైల్ కనెక్షన్‌లు యాక్టివ్‌గా ఉన్నాయో తనిఖీ చేయడానికి వీలు కల్పిస్తుంది.

**TAFCOP ద్వారా మీ సిమ్ కార్డులను తనిఖీ చేయడం ఎలా?**

1. వెబ్‌సైట్: ముందుగా``ఖఎఏశీజూ.ఖఅఎష్ణుతీయిఖ్ఫ్రఅ.స్త్రశీఙ.ఱఅ వెబ్‌సైట్‌ను మీ బ్రౌజర్‌లో ఓపెన్ చేయండి.
2. మొబైల్ నంబర్ నమోదు: వెబ్‌సైట్‌లో కనిపించే బాక్స్‌లో మీ ప్రస్తుత మొబైల్ నంబర్‌ను నమోదు చేయండి. ఇది మీ ఆధార్‌తో అనుసంధానించబడిన నంబర్ అయి ఉండాలి.
3. ూూ ధృవీకరణ: మీరు నమోదు చేసిన నంబర్‌కు ఒక వన్-టైమ్ పాస్‌వర్డ్ (ూూ) వస్తుంది. ఆ ూూని సంబంధిత బాక్స్‌లో ఎంటర్ చేసి ధృవీకరించండి.
4. నమోదిత సిమ్ కార్డుల జాబితా: ూూ ధృవీకరణ పూర్తయిన తర్వాత మీ ఆధార్ నంబర్‌తో అనుసంధానించిన అన్ని మొబైల్ నంబర్‌ల జాబితా స్క్రీన్‌పై కనిపిస్తుంది.
5. అనధికార నంబర్‌లను గుర్తించడం, నివేదించడం: ఈ జాబితాలో మీకు తెలియని లేదా మీరు ఉపయోగించని ఏవైనా నంబర్‌లు ఉంటే, వాటిని గుర్తించండి. ప్రతి అనధికార నంబర్ పక్కన నాట్ మై నంబర్ (Not My Number) లేదా ఇది నా నంబర్ కాదు అనే ఎంపిక ఉంటుంది. దానిని ఎంచుకోండి.
6. ఫిర్యాదు నమోదు: ఎంపిక చేసిన తర్వాత రిపోర్ట్ బటన్‌పై క్లిక్ చేయండి. మీ ఫిర్యాదు నమోదు నమోదు అవుతుంది. అలాగే టెలికాం అధికారులు దానిపై చర్య తీసుకుంటారు. అనధికారిక సిమ్ కార్డులను రద్దు చేయడానికి ఇది సహాయపడుతుంది.

# ముంబయిలో షూటింగ్..

## చెన్నై నుంచి ఫుడ్ ఆర్డర్ పెట్టిన ప్రభాస్



'కపుల్ ఫ్రెండ్లీ' చూసి ఆ ఫీల్ నుంచి బయటకు రావడానికి చాలాసేపు పట్టిందని ప్రభాస్ అన్నారు. చివరి 20 నిమిషాలు మరో స్థాయిలో ఉందని ప్రశంసించారు. తాజాగా ఈ మూవీ టీమ్ ప్రభాస్‌ను కలిసింది. ఆ చిత్ర బృందంతో ప్రభాస్ కొన్ని ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. విజయవాడ పునుగులు అంటే తనకు ఇష్టమని చెప్పారు.

"నేను అభిమానుల కోసం సంవత్సరానికి మూడు, నాలుగు సినిమాల్లో నటిస్తున్నాను. కానీ, ఒక్కటే విడుదలవుతోంది. నాకు 'గీతాంజలి' అంటే చాలా ఇష్టం. అందరూ నాకు యాక్షన్ చిత్రాలంటే ఇష్టమనుకుంటారు. నాకు అన్ని జానర్ల పైనా ఆసక్తి ఉంది. ప్రత్యేకించి మణిరత్నం అభిమానిని.

'కపుల్ ఫ్రెండ్లీ' చూసినప్పుడు నాకు 'గీతాంజలి' చూస్తున్న ఫీల్ కలిగింది. అందుకే నాలుగు సార్లు చూడాలని నిర్ణయించుకున్నాను""పూరి జగన్నాథ్‌లా ఎవరూ రాయలేరు. ఆయన 'బుజ్జిగాడు' కథ చెప్పినప్పుడు ఆశ్చర్యపోయాను. ఎలా చేయాలి అని టెన్షన్ వచ్చింది. తర్వాత ఆయన దర్శకత్వంలో 'ఏక్ నిరంజన్' చేశా. ఆయనలా డైలాగులు రాసేవాళ్లు ప్రపంచంలోనే లేరు. ఆయనది ఒక ప్రత్యేకమైన శైలి. నా సినిమాల్లో కాస్ట్యూమ్స్ కూడా డిఫరెంట్‌గా ఉండేలా చూస్తాను"

"అందరికీ నా ఫుడ్ గురించి తెలుసుకోవాలని ఉంటుంది. మీకో ఆసక్తికర విషయం చెబుతాను. నేను అప్పుడప్పుడు వేరే రాష్ట్రాల నుంచి ఫుడ్ ఆర్డర్ పెడతాను. 'ఆదిపురుష్' షూటింగ్ ముంబయిలో జరిగేటప్పుడు చెన్నై నుంచి ఫుడ్ ఆర్డర్ పెట్టా. టీమ్ అందరూ షాక్ అయ్యారు. ఫ్లైట్‌లో ఆర్డర్ తీసుకొచ్చిన వ్యక్తి నా దగ్గరకు వచ్చి 'మీరు మాములు వాళ్లు కాదండీ' అన్నాడు" అని ప్రభాస్ గుర్తుచేసుకున్నారు.

'మీ దృష్టిలో ప్రేమంటే ఏంటి?' అని హీరోయిన్ మానస వారణాసి అడగ్గా.. పర్సనల్ క్వశ్చన్ కదా అంటూ ప్రభాస్ నవ్వులు పూయించారు. లవ్ అనగానే ప్రస్తుతానికి 'కపుల్ ఫ్రెండ్లీ' గుర్తొస్తుందన్నారు. ఈ సినిమా చూశాక ప్రేమలో పడాలని ఉందన్నారు. హీరో సంతోశ్ శోభన్ అడిగిన వెంటనే.. అతడికి ఫోన్ నంబరు ఇచ్చారు. ఈ మూవీ బ్యాక్‌డ్రాప్ గురించి ప్రభాస్ మాట్లాడుతూ.. చెన్నైలో తాను గడిపిన రోజులు గుర్తుచేసుకున్నారు. ప్రభాస్‌కు హిట్ ఇచ్చిన 'వర్షం' డైరెక్టర్ శోభన్ తనయుడే ఈ సంతోశ్.

# రూ.10 కోట్లు చెల్లించండి.. రణ్‌వీర్‌సింగ్‌కు బిష్ణోయ్ గ్యాంగ్ మరోసారి బెదిరింపులు



బాలీవుడ్ హీరో రణ్‌వీర్ సింగ్ కు వరుస బెదిరింపులు రావడం చర్చనీయాంశంగా మారింది. శుక్రవారం ఉదయం మరోసారి బెదిరింపులు వచ్చాయి. రూ.10 కోట్లు డిమాండ్ చేస్తూ లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌కు చెందిన ఓ వ్యక్తి నటుడికి వాయిస్ నోట్ పంపినట్లు బాలీవుడ్ మీడియా పేర్కొంది. అమెరికాలో రిజిస్టర్ అయిన నంబర్ నుంచి ఈ వాయిస్ నోట్ వచ్చినట్లు సమాచారం. దీనిపై ముంబయి క్రైమ్ బ్రాంచ్ పోలీసులు సంబంధిత అమెరికా దర్యాప్తు సంస్థలను సంప్రదిస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవల కూడా బాలీవుడ్ ప్రముఖులకు బెదిరింపులు వచ్చిన విషయం తెలిసిందే. తాను లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌కు చెందిన హ్యారీ బాక్సర్‌గా పరిచయం చేసుకున్న ఓ వ్యక్తి కొందరు సెలబ్రిటీలకు వాట్సప్‌లో వాయిస్ నోట్ పంపాడు. తన డిమాండ్‌లను అంగీకరించకపోతే సిబ్బంది అందరినీ హత్య చేస్తానని బెదిరింపులకు పాల్పడ్డాడు. "మీ మేనేజర్ దగ్గర నుంచి మీ వద్ద పనిచేసే వ్యక్తిగత సిబ్బంది వరకూ అందరి వివరాలు మాకు తెలుసు. వారు కుటుంబాలతో ఎక్కడ నివసిస్తున్నారో కూడా తెలుసు. మా టార్గెట్ వాళ్లే. వాళ్లకు ఏం జరగకముందే మీరు మారండి" అని ఆడియో పంపాడు.

# రామోజీ ఫిల్మ్‌సిటీలో వృషకర్మ




కథానాయకుడు నాగచైతన్య నటిస్తున్న కొత్త చిత్రం 'వృషకర్మ'. 'విరూపాక్ష' ఫేమ్ కార్తీక్ దండు తెరకెక్కిస్తున్న ఈ సినిమాని సుకుమార్ రైటింగ్స్, శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. మీనాక్షి చౌదరి కథానాయిక. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ రామోజీ ఫిల్మ్ సిటీలో జరుగుతోంది. ముగింపు దశలో ఉన్న ఈ సినిమా నుంచి ఓ గ్లింప్స్ విడుదల చేసేందుకు చిత్ర వర్గాలు సన్నాహాలు చేస్తున్నాయి. ఇప్పటికే దీనికి సంబంధించిన పనులు మొదలవ్వగా.. మార్చి తొలివారంలో దీన్ని విడుదల చేయనున్నట్లు సమాచారం. ఈ గ్లింప్స్‌తోనే ఈ చిత్ర కథా ప్రపంచాన్ని.. దాని స్కేల్‌ను ప్రేక్షకులకు పరిచయం చేయనున్నట్లు తెలుస్తోంది. దీనితోనే విడుదల తేదీపైనా స్పష్టత ఇచ్చే అవకాశముందని తెలిసింది. చైతన్య ఈ యాక్షన్ థ్రిల్లర్‌లో అర్జున్ అనే నిధి అన్వేషకుడిగా కనిపించనున్నారు. దక్ష అనే ఆర్కియాలజిస్ట్‌గా మీనాక్షి అలరించనుంది. దీనికి అజనీశ్ లోక్‌నాథ్ సంగీతమందిస్తున్నారు.

# మిస్టిక్ థ్రిల్లర్ కథలో!

ఒక ప్రత్యేకమైన ప్రపంచాన్ని ఆవిష్కరించే కథ... అందులో అబ్బురపరిచే ఫాంటసీ అంశాలు, భక్తి కోణం, థ్రిల్లింగ్‌గా సాగే కథనం... ఇలాంటి మేళవింపుతో కూడిన మిస్టిక్ థ్రిల్లర్ సినిమాలు ఈ మధ్య ప్రేక్షకుల మనసుల్ని గెలుస్తున్నాయి. 'విరూపాక్ష' మొదలుకొని పలువురు కథానాయకులు ఈ తరహా కథలతో విజయాల్ని సొంతం చేసుకున్నారు. కల్యాణ్‌రామ్ కొత్త సినిమా కూడా మిస్టిక్ థ్రిల్లర్ కథతోనే రూపొందనున్నట్టు తెలుస్తోంది. కల్యాణ్‌రామ్ తదుపరి సినిమా ప్రముఖ రచయిత శ్రీకాంత్ విస్సా దర్శకత్వంలో రూపొందనుంది. ఇప్పటికే కథా చర్చలు పూర్తయ్యాయి. ప్రస్తుతం పూర్వ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. త్వరలోనే ఈ సినిమాని పట్టాలెక్కించేందుకు రంగం సిద్ధమవుతోంది. రచయితగా మంచి పేరున్న శ్రీకాంత్ విస్సా దర్శకుడిగా పరిచయం అవుతున్న చిత్రమిదే. ఆయన విభిన్నమైన మిస్టిక్ థ్రిల్లర్ కథతో, భారీస్థాయి సినిమాని రూపొందించనున్నట్టు తెలుస్తోంది. విజువల్‌గా ప్రత్యేకమైన అనుభూతిని పంచే సినిమాల్ని ఇష్టపడుతున్న ప్రేక్షకుడి అభిరుచుల్ని దృష్టిలో ఉంచుకునే శ్రీకాంత్ విస్సా ఈ చిత్రాన్ని రూపొందించనున్నారు.



# రెండు విధాలుగానూ అవమానాలే!



హిందీ భాషపై మంచి పట్టు ఉన్నప్పటికీ బాలీవుడ్‌లో తన సినీ ప్రయాణం అనుకున్నంత సులభంగా సాగలేదంటోంది హీరోయిన్ రెజీనా. దక్షిణాదికి చెందిన ఈ తార తెలుగు సినిమాలతోపాటు పలు హిందీ, తమిళ చిత్రాలతోనూ ప్రేక్షకులను అలరిస్తోంది. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రెజీనా హిందీ చిత్రసీమలోని కెరీర్ గురించి పలు విశేషాలను పంచుకుంది. "నేను దక్షిణ భారత నటిని. అయినప్పటికీ హిందీ చాలా బాగా మాట్లాడేదాన్ని. బాలీవుడ్ కెరీర్ ప్రారంభంలో నాకు కొన్ని సవాళ్లు ఎదురయ్యాయి. చాలామంది నన్ను మాటలతోనే కాదు.. చేతలతోనూ అవమానించిన సందర్భాలున్నాయి. అప్పుడు హిందీ భాషపై నాకున్న పట్టు నన్ను ప్రత్యేకంగా నిలబెట్టింది. కానీ, అలాంటి పరిస్థితుల్లో సినిమాలను ఎంచుకోవడం చాలా కష్టంగా ఉండేది. తక్కువ ప్రాధాన్యత ఉండే పాత్రలు వచ్చేవి. వాటిని చేయడం సులభమే. కానీ, నేను మెయిన్ స్ట్రీమ్ కమర్షియల్ చిత్రాలను చేయాలనుకోవడం లేదు. అందుకని వైవిధ్యంగా ఉండే పాత్రలనే ఎంచుకునేదాన్ని. బాలీవుడ్‌లో అప్పుడు నాకు ఎదురైన పరిస్థితులే ఎప్పటికీ అలానే ఉంటాయని నేను చెప్పను. ఎందుకంటే ఇప్పుడు చాలామంది భాషలతో సంబంధం లేకుండా అన్ని చిత్రపరిశ్రమలలోనూ నటిస్తున్నారు"అని చెప్పుకొచ్చింది. రెజీనా తదుపరి.. అగ్ర కథానాయిక నయనతార నటిస్తున్న 'మూకుతి అమ్మన్ 2' సినిమాలో కనిపించనుంది.



# ఎవరూ ఊహించని పాత్రలో రష్మిక.. వైరలవుతోన్న న్యూస్!

వరుస విజయాలతో అలరిస్తున్నారు నటి రష్మిక. ఎలాంటి పాత్రలోనైనా ఒదిగిపోతూ మల్టీటాలెంటెడ్ అని నిరూపించుకుంటున్నారు. ఇప్పుడు ఆమె తర్వాత ప్రాజెక్ట్‌కు సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. బాలీవుడ్ ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రం 'కాక్‌టెయిల్ 2' షాహిద్ కపూర్ ప్రధాన పాత్రలో రానున్న ఈ సినిమాలో కృతి సనన్, రష్మిక కీలక పాత్రల్లో నటిస్తున్నారు. వీరి పాత్రల గురించి బాలీవుడ్ మీడియాలో వచ్చిన వార్త అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఈ చిత్రంలో కృతి రష్మిక స్వలింగ ప్రేమికులుగా కనిపించనున్నట్లు టాక్ వినిపిస్తోంది. ట్రయాంగిల్ లవ్‌స్టోరీగా ఈ చిత్రం రానున్నట్లు ప్రచారం జరుగుతోంది. దీనిపై అధికారిక సమాచారం రాకపోయినప్పటికీ వీరి పాత్రల గురించి ప్రచారం మాత్రం జోరుగా సాగుతోంది.

హోమీ అదజానియా దర్శకత్వంలో 'కాక్‌టెయిల్ 2' రానుంది. జనవరి 31న ఈ సినిమా షూటింగ్ పూర్తయినట్లు టీమ్ తెలిపింది. ఇది ఎంతో ప్రత్యేకంగా నిలవనుందని ఆ సందర్భంగా దర్శకుడు వెల్లడించారు. త్వరలోనే దీని విడుదల తేదీని ప్రకటిస్తామని తెలిపారు. షాహిద్ ఇందులో ఇప్పటివరకూ చూడని పాత్రలో కనిపించనున్నట్లు చెప్పారు. 2012లో దీపికా పదుకొణె, డయానా, సైఫ్ అలీఖాన్‌లు నటించిన 'కాక్‌టెయిల్' చిత్రానికి సీక్వెల్‌గా 'కాక్‌టెయిల్ 2' రానుంది.



printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com